

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 268 • పేజీలు : 12 • గురువారం 20 జూన్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- ఇంద్రకీలాద్రి పండితుల వేదాశీర్వచనం
- ఉదయం10 గంటల 47 నిమిషాలకు బాధ్యతలు స్వీకరణ
- గ్రామీణ సమస్యలపై తక్షణ చర్యలు
- అధికారులకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సిఎం
- మూడు నెలల తరవాత మళ్లీ సమీక్షిస్తానని వెల్లడి
- సమర్థులైన అధికారుల కోసం డిప్యూటీ సిఎం ఆరా
- కృష్ణతేజను ఓఎస్డీగా తీసుకుంటారని సమాచారం
- ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి కృషి చేస్తా..
- మూడు నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశాలు
- డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్‌కు అభినందనలు వెల్లువ



# డిప్యూటీ సిఎంగా పవన్ బాధ్యతలు

**పంచాయతీ భవనాల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రిగా తొలి సంతకం**



**అమరావతి,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఏపీ డిప్యూటీ సీఎంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉదయం 10 గంటల 47 నిమిషాలకు బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల తర్వాత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పవన్ కు ఇంద్రకీలాద్రి దేవస్థాన వేదపండితుల ఆశీర్వచనాలు అందించారు. బాధ్యతలు స్వీకరించగానే పలు ఫైళ్లపైన పవన్ సంతకాలు చేశారు. పవన్ కల్యాణ్‌కు మిగతా 7లో

# నలందా కొత్త క్యాంపస్ ప్రారంభం..



- ఇది వారసత్వం, సంస్కృతికి చిహ్నం
- క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

**పట్నా,జూన్ 19 :** నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర మిగతా 7లో

## ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

- జిఎడికి శ్రీలక్ష్మీరజత్ భార్గవ, ప్రవీణ్ ప్రకాశ్‌ల అటాచ్
- సీఆర్‌డీఏ కమిషనర్‌గా కాటమనేని భాస్కర్ నియామకం

7లో






# నేడు అమరావతికి చంద్రబాబు

- అమరావతికి మళ్లీ పునరుజ్జీవం
- రెండో పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో పర్యటించనున్న చంద్రబాబు
- రాజధాని ప్రాంతంలో పర్యటించి..నిర్మాణాల స్థితిగతులను పరిశీలించే అవకాశం
- తదుపరి కార్యాచరణపై ప్రకటన

**అమరావతి, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఐదేళ్ల పాటు పడావుపడిన అమరావతికి మళ్లీ పునర్వైభవం రానుంది. అమరావతికి అద్భుతమైన రాజధాని సిద్ధం మిగతా 7లో

## కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,జూన్ 19 :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్టు జులై 3 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణంలో అరెస్టయిన కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయనను కోర్టు ముందు హాజరు పరిచారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేసినట్లుగా మిగతా 7లో

## 21న తెలంగాణ కేబినేట్ భేటీ




- రుణమాఫీ తదితర అంశాలపై చర్చ

**హైదరాబాద్,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో రుణమాఫీ చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా కార్యచరణ వేగవంతం చేసింది. ఓవైపు నిధుల సమీకరణ చేస్తూనే... మరోవైపు అర్హులను తేల్చే పనిలో పడింది. ఇప్పటికే దీనిపై అధికారులు ఓ కార్యచరణ సిద్ధం చేశారని తెలుస్తోంది. వీటిపై నిర్ణయం తీసుకునేందుకు మిగతా 7లో

## ఢిల్లీలో ఎండలు భగభగలు

- ఢిల్లీ,నోయిడాలో 15 మంది మృత్యువాత



**న్యూఢిల్లీ, జూన్ 19 :** దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు దారెత్తిస్తున్నాయి. సూర్యుడు భగభగ మండిపోతున్నాడు. అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ప్రజలు అల్లడిపోతున్నారు.ఓవైపు భానుడి ప్రతాపం.. మరోవైపు నీటి సంక్షోభం ఢిల్లీ ప్రజలను పీడిస్తున్నాయి.ఎండ వేడిమి, వడగాలుల ధాటికి జనం పిట్టల్లా రాలుతున్నారు. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో గడచిన మిగతా 7లో

# 24న ఎపి కేబినేట్ భేటీ

- పలు అంశాలపై చర్చించే అవకాశం
- 21న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం
- కొత్త ప్రభుత్వ కొలువుదీరిన తర్వాత తొలి కేబినెట్
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం భేటీ




**అమరావతి,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఏపీలో కొత్త ప్రభుత్వ కొలువుదీరిన తర్వాత తొలి కేబినెట్ భేటీకిముహూర్తం ఖరారైంది. ఈ నెల 24న సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఈ మేరకు మిగతా 7లో

## లోక్‌సభ స్పీకర్ ఎవరు..?



- లోక్‌సభ స్పీకర్ పదవిపై తేల్చని బిజెపి
- అంతర్గతంగా పార్టీలో మంత్రుల చర్చ
- డిప్యూటీ కోసం పట్టుబడుతున్న ఇండియా కూటమి

7లో



# సమాజానికి వ్యవసాయం అవసరం..

- ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం వేడుకలు
- స్నాతకోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**బాపట్ల, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56 వ వార్షిక స్నాతకోత్సవం బుధవారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆవరణలోని, డాక్టర్ బి. వి. నాథ్ ఆడిటో రియంలో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ విశ్వవిద్యాలయ మిగతా 7లో

## రేషన్ సరుకుల్లో నాణ్యతా లోపం

- తూకంలో తగ్గిన పరిమాణం
- ప్రజలకు ఇలాంటి ఆహార పదార్థాలు పంపిణీ చేస్తారా..
- మండిపడ్డ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** రేషన్ సరకుల్లో నాణ్యతా లోపం, పరిమాణం తగ్గిన ప్యాకింగ్‌లపై పౌరసరఫరాల మిగతా 7లో

## అవకతవకలపై విచారణ..

- గృహ నిర్మాణంలో పేదవారికి అన్యాయం
- ప్రభుత్వ నిధులతో ఒక్క ఇల్లు కూడా కట్టలేదు..
- మంత్రి కొలుసు పార్థ సారథి




**అమరావతి,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వం గృహ నిర్మాణంలో పేదవారికి అన్యాయం చేసిందని మంత్రి కొలుసు పార్థ సారథి విమర్శించారు. హౌసింగ్ మిగతా 7లో

# మీ సమస్యలు అన్నీ పరిష్కరిస్తాం..





- "ప్రజాదర్బార్"కు బారులు తీరుతున్న ప్రజలు..!
- ప్రత్యేక యంత్రాంగంతో సమస్యల పరిష్కారానికి లోకేష్ కృషి
- ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్దఎత్తున ప్రజలు..
- స్టాఫ్ నర్సులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీఎన్ఎస్ కమిటీ విజ్ఞప్తి

**అమరావతి,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** వైసీపీ పాలనలో అన్ని విధాల నష్టపోయ సమస్యల సుడి గుండంలో చిక్కుకున్న ప్రజలు యువనేత లోకేష్ ప్రారంభించిన "ప్రజాదర్బార్"కు జనం పోటెత్తుతున్నారు. ఉండవల్లి నివాసంలో మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మిగతా 12లో

## వెలుగులోకి వైసిపి అవినీతి?



- ప్రభుత్వ సొమ్ముతో వైకాపా నిర్వాకం
- వైకాపా కోసం పనిచేసిన వారికి లక్షల్లో జీతాలు
- ఒక్కొక్కటిగా బయటపడుతున్న వైకాపా అవినీతి
- ఆర్జీజీ విభాగాల్లో పెద్దఎత్తున నియామకాలు
- సొమ్ము దోచిపెట్టేందుకు జగన్ సర్కారు ఏకంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు



# గంజాయి, డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం

- అమ్మాయిలపై అఘాయిత్యాలను సహించేది లేదు..
- మహిళా పోలీస్ స్టేషన్లుగా ఇక దిశ పోలీస్ స్టేషన్లు
- బాధ్యతలు స్వీకరించిన హోంమంత్రి వంగలపూడి అనిత
- పుష్పగుచ్చాలు అందించి అభినందించిన డిజిపి తదితరులు

**అమరావతి, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం పై ఉక్కుపాదం మోపుతాం అని రాష్ట్ర హోమ్ ,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి వినియోగంపై, అమ్మాయిలపై జరిగే మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు


# ఎమర్జెన్సీ రోజులు

సుమారు 50ఏళ్ళ క్రితం 25వ తేదీ, జూన్ 1975 నాడు,అర్ధరాత్రి 11.45 నిముషాలకు ఎమర్జెన్సీ విధించారు. 1977 మార్చి 21 వ తేదీ వరకూ 21నెలల పాటు సాగింది. ఈ కాలాన్ని భారతదేశ ప్రజాస్వామ్య పాలనలో చీకటిరోజులుగా అభివర్ణిస్తారు. చరిత్రలో పీడకలగా భావిస్తారు.ఈ ఎమర్జెన్సీకి నాయకురాలు ఇందిరాగాంధీ.అప్పటి ప్రెసిడెంట్ అఫ్ ఇండియా ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ అధికారికంగా ఈ ఎమర్జెన్సీని విధించారు.నేటికాలంలోనూ తరచుగా వినిపించే మాట ఇది.అధికారంలో ఉన్నవారిని ఉద్దేశిస్తూ,మీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందంటూ... నేటి ప్రతిపక్షాలు చేసే వ్యాఖ్యలకు మూల క్షేత్రం అప్పటి ఎమర్జెన్సీ. ప్రతిపక్షంలో ఏ పార్టీ ఉన్నా, అధికారంలో ఏ పార్టీ ఉన్నా, ప్రభుత్వాలు మారుతూ ఉన్నా, ఈ మాట మాత్రం అందరూ వాడుతూ ఉంటారు. అదే ఎమర్జెన్సీ.అప్పుడు ఇందిరాగాంధీ చట్టబద్ధంగా ఈ చర్య చేపట్టింది.మన దేశాన్ని పాలించిన ఏకైక మహిళా ప్రధాని ఆమె. జవహర్ నెహ్రూ వారసత్వపు పునాదులపై లేచిన పెద్ద కెరటం. ఐరన్ లేడీగా,దుర్గగా అభివర్ణించబడిన ఇందిరాగాంధీ నాటి పరిస్థితుల్లో ఎమర్జెన్సీ విధించాల్సి వచ్చింది.విధి ఆడిన నాటకం అది.చివర్లో ఆత్మసమీక్ష చేసుకొని,21నెలల తర్వాత ఎమర్జెన్సీని ఎత్తివేసింది. 1966 నుంచి 1977 వరకూ అప్రతిహతంగా మూడుసార్లు ప్రధానమంత్రి పీఠం అధిరోహించింది.అంతకు ముందు జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో తండ్రి జవహర్ లాల్, తాత మోతీలాల్ జైలు పాలైనప్పుడు ఒంటరిజీవితం గడిపిన సందర్భాలూ ఉన్నాయి. ఆనాటి సంఘటనలలో నుంచి తన వ్యక్తిత్వాన్ని మలుచుకుంటూ వచ్చింది.ఎదిరించి పోరాడే లక్షణం, దేశభక్తి రెండూ బలంగా పెంచుకుంది.తర్వాత రాజకీయ జీవితంలోకి ప్రవేశించింది. విజయాలకు విలాసంగా , ఎదురులేని శక్తిగా అవతరించింది. తనని ఎదిరించే వారెవ్వరూ ఉండకూడని భావించేది. వరుస విజయాలు, తిరుగులేని ప్రజాభిమానం తనని శక్తిస్వరూపంగా మలిచాయి. ఈ క్రమంలో ప్రజారంజకమైన పాలన అందిస్తున్నప్పటికీ, ఏకస్వామ్య పోకడల వల్ల, వ్యతిరేకత తెచ్చిపెట్టుకుంది.బ్యాంకుల జాతీయకరణ,రాజభరణాల రద్దు,, గరీబీ హటావో ( పేదరిక నిర్మూలన), లౌకికత్వ నినాదం మొదలైనవి దేశానికి అధిపతిగానే కాకుండా, కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని నేతగా నిలబెట్టాయి. ఎవరైనా అణిగిమణిగే ఉండాల్సిన పరిస్థితులు వచ్చాయి. వీటన్నింటి ప్రభావంతో అంతర్గతంగా ఇటు సొంత పార్టీలోనూ,అటు ప్రతిపక్షాల్లోనూ తీవ్రమైన వ్యతిరేకత మూటకట్టుకుంది.ఆమె కుమారుడు సంజయ్ గాంధీ ముందుండి నడిపిన మాస్ స్టెరిలైజేషన్ (సామూహిక గర్భ నివారణ) కార్యక్రమం మొదలైన ఇతర దురాగతాలు తీవ్రవ్యతిరేక వాతావరణాన్ని సృష్టించాయి. సంజయ్ గాంధీ రాజ్యాంగేతర శక్తిగా అవతారమెత్తాడు.వీటిని నివారించని,నివారించలేని ఆమె పుత్రవాత్సల్యం (తల్లిప్రేమ) కొంపముంచింది.దీనికితోడు మేరునగధీరులైన అగ్రనేతలందరూ ఏకమై వైరిపక్షం సృష్టించారు. ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా దేశమంతా అల్లర్లు,అలజడులు, ఆందోళనలు చుట్టుముట్టాయి.గుజరాత్ లో 1973-74 మధ్య జరిగిన నవ నిర్మాణ్ ఉద్యమం చాలా ప్రసిద్ధమైంది.1971 లో ఇందిరాగాంధీ చేతిలో ఓడిపోయిన రాజ్ నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిందని, ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుందని కేసు ఫైల్ చేశాడు. 1975 జూన్ 12 వ తేదీన అలహాబాద్ హైకోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదంటూ,ఆరేళ్ళపాటు ఎన్నికల్లో పాల్గొడానికి అవకాశం లేదని సంచలనమైన తీర్పు ఇచ్చింది.హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టుకు వెళ్ళింది. అప్పటి జస్టిస్ కృష్ణ అయ్యర్ కూడా హైకోర్టు తీర్పును సమర్ధించారు. కానీ,ప్రధానిగా కొనసాగడానికి అనుమతి ఇచ్చారు.ప్రతిపక్ష నాయకులు,వైరి పక్షీయులు ఇందిరాగాంధీని ఎలాగైనా కట్టడి చెయ్యాలని,అధికార యంత్రాంగాన్ని ఆమెకు అవిధేయులుగా చెయ్యాలనే కుట్రపన్నుతున్నట్లుగా సమాచారం అందింది.వీటన్నిటిని పసిగట్టిన ఇందిరాగాంధీ పరిస్థితులు చేజారిపోకుండా చూడాలని,దీనికున్న ఏకైక మార్గం చట్టబద్ధంగా ఎమర్జెన్సీ విధించడమేననే నిర్ణయానికి వచ్చింది.ఆ విధంగా ఎమర్జెన్సీ ఆరంభమైంది.ఆమెకు శత్రువుల నుంచి మృత్యుభయం, అభద్రతాభావం కూడా ఉండేదని కొందరు అంటారు.ఇటువంటి పరిస్థితుల మధ్య తనను కాపాడుకోడానికి,దేశంలో శాంతి స్థాపించడానికి ఇందిరాగాంధీ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లుగా భావించాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 ఈమెకు సహకరించింది. ప్రతిపక్షనేతలు ఎందరో జైలుపాలయ్యారు.కొందరు గృహనిర్బంధమయ్యారు. విదేశీ జర్నలిస్టులను దేశం వదిలిపెట్టి వెళ్ళమని ఆదేశాలిచ్చారు.పౌరహక్కులన్నీ రద్దు చేశారు.జర్నలిస్టులు కూడా జైలుపాలయ్యారు.వారిలో కులదీప్ నయ్యర్ వంటి ప్రముఖులెందరో ఉన్నారు.వార్తాపత్రికలను కూడా కట్టడి చేశారు.అప్పటి సమాచార శాఖామంత్రి శుక్లా ఈ వ్యవహారాలన్నీ పర్యవేక్షించేవారు.ఏ పత్రికైనా తప్పకుండా తమ వార్తలు, కథనాలను చూపించి,ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన తర్వాతే ప్రచురించాలి.రామ్ నాధ్ గోయంకా యాజమాన్యంలో నడచిన ఇండియన్ ఎక్స్ ప్రెస్ గ్రూప్ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసింది.అప్పటి ప్రముఖపత్రికల్లో వీరిదే ప్రముఖ పాత్ర. సంపాదకీయాల్లో,ఇన్వెస్టిగేటివ్ కథనాల్లో తమ వాణిని బలంగా వినిపించింది.అరుణ్ సౌరీ జర్నలిస్ట్ గా,ఈ సందర్భంలో కీలక భూమిక పోషించారు.ఈ పోరాటం ఫలితంగానే అరుణ్ సౌరీకి పాత్రికేయ ప్రపంచంలో సంచలన జర్నలిస్ట్ గా పెద్ద పేరు వచ్చింది.సమాజంలో అసాంఘిక శక్తులు, అరాచకవాదులు,ప్రభుత్వ,సంఘ వ్యతిరేకవాదులు, అశాంతిదూతలు అని ఎవర్ని భావిస్తే, వారందరినీ జైళ్లల్లో పెట్టారు. జయప్రకాష్ నారాయణ్,చరణ్ సింగ్,మొరార్జీదేశాయ్,బహుగుణ, జార్జిఫెర్నాండేజ్,రాజ్ నారాయణ్, మధు దండావతే, వాజ్ పెయి, అద్వానీ,నిజలింగప్ప, ఆచార్య కృపలానీ ఇలా బడా బడా నాయకులందరూ ఈ ఎమర్జెన్సీ సమయంలో విధించిన కఠిన చర్యలకు గురైనవారే.ఒక్కమాటలో చెప్పాలంటే వారలొక్కవైపు - నేనొక్కవైపు...అన్నట్లుగా ఇందిరాగాంధీ ఏకవ్యక్తి సైన్యంగా ఎమర్జెన్సీని నడిపించింది.ప్రతిపక్షాలు,పత్రికలు, హక్కుల ఉద్యమకారుల నోళ్లు నొక్కేసిన రోజులవి.ఎమర్జెన్సీ ప్రభావం వల్ల,అనంతర కాలంలో భారతదేశంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి.ముఖ్యంగా మీడియా పెరిగింది.ప్రజలలో ప్రజాస్వామ్యం విలువ మరింత తెలియవచ్చింది.బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత, మన పాలనలో అనుభవించిన స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు,భావ ప్రకటనా స్వేచ్ఛ మొదలైనవాటికి ఈ ఎమర్జెన్సీ ఒక్కసారిగా ఎవ్వరూ ఊహించని ఒక ఝలక్ ఇచ్చింది. దీనితో,ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత, ప్రజాస్వామ్యంలో ఉండే స్వేచ్ఛా స్వాతంత్ర్యాల అనుభవసారం మరింత అర్ధమయ్యింది.ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎమర్జెన్సీ వంటి చర్యలు గొడ్డలి పెట్టువంటివి. మొత్తంగా,ఈ ఎమర్జెన్సీని రాజకీయ రణక్షేత్రంగా అభివర్ణించాలి. పాలకులు ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే,తప్పనిసరిగా ప్రజావ్యతిరేకతను మూటకట్టుకోవలసిందే. మూల్యం చెల్లించాల్సిందే.అంతటి అజేయ,అమేయ శక్తిస్వరూపమైన ఇందిరాగాంధీ కూడా 1977ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది.అధికారం కోల్పోయింది.ఎమర్జెన్సీ విధించినందుకు,ఏకస్వామ్యంగా వ్యవహరించినందుకు ప్రజాక్షేత్రంలో శిక్ష అనుభవించింది. ఇందిరాగాంధీ ఎదుర్కొన్న చేదు అనుభవాలు పాలకులందరికీ పాఠాలు, గుణపాఠాలే అవుతాయి.

# శారీరక మానసిక ఆరోగ్యానికి దివ్య ఔషధం యోగ

యోగ శరీరం మనసు ఆత్మను ఏకీకృతం చేస్తుంది.యోగ సాధన మనసును శరీరాన్ని మనిషికి కలిగే ఆలోచనల మధ్య సమతుల్యతను పెంపొందిస్తుంది.యోగ మనసుకు దేహానికి మనిషికి ప్రకృతికి నడుమ వారధి నిర్మిస్తుంది .మనిషి తనను తాను తెలుసు కోవడమే యోగ ఉద్దేశం. పతంజలి మహర్షి ప్రతిపాదించిన స్వామి వివేకానంద ప్రబోధించిన యోగాను వర్తమానంలో విశ్వానికి పునః ప్రధానం చేసింది మాత్రం భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. యోగాను ప్రపంచ దేశాలు ఆమోదించాయి.నేడు180 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరపడం భారత్ కు గర్వకారణం.సరిగ్గా పదేళ్ల క్రితం తొలిసారిగా ప్రధానమంత్రి పదవి భాధ్యతలు చేపట్టిన తర్వాత ఐక్యరాజ్య సమితి వేదికగా సెప్టెంబర్ 27' 2014 న అంతర్జాతీయ యోగా దినోత్సవం వానికి పిలుపునిచ్చారు. అదే ఏడాది డిసెంబర్ 11న ఐ'రా'స 193 సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ప్రపంచ మానవాళి పరిపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసం ఉపయోగపడు తుందని తీర్మానించడం విశేషం.ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే దివ్య ఔషధం యోగ“హైటెక్ యుగంలో “ఉరుకుల పరుగుల జీవితంలో నిరంతరం కాలంతో పోటీ పడుతున్న మానవుని జీవితంలో శరీరం మనసు తీవ్ర ఒత్తిడికి గురౌతుంది . ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే దివ్యౌషధం యోగ . యోగబి ప్రపంచ దేశాలు యోగాను ప్రపంచ దేశాలకు భారతదేశం పరిచయం చేసింది .క్రీస్తు పూర్వం పతంజలి మహర్షి యోగ ను అభివృద్ధి చేసి ప్రపంచానికి అందించాడు. భారతదేశం నుంచి ఉద్భవించిన జైన' బౌద్ధ 'హిందూ మతంలో యోగాకు ఒక ప్రత్యేక స్థానం కల్పించారు.20వ శతాబ్దం అనంతరం ఆరోగ్య పరిరక్షణలో యోగ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.యోగ అభ్యసించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈవిషయంలో ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటి. మనిషి శారీరక 'మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగ ఎంతగానో దోహదపడుతుంది. యోగాతో శ్రద్ధ 'నిరాడంబరత ' క్రమశిక్షణ పట్టుదల లాంటి సద్గుణాలు అలవడతాయి.నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు యోగాను పాటిస్తున్నాయి. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానికి ఉంది కావున భారతదేశం ప్రపంచానికి గురువుగా గుర్తింపు పొందడం గమనార్హం. యోగ మన ప్రాచీన సంస్కృతి వారసత్వం భారతీయ సనాతన సంస్కృతిలో మానవ జీవన ప్రస్థానంలో “సాధన అనేది “నావ” అయితే దానికి “చుక్కాని “యోగ “అని యోగ మూర్తులు' యోగ పండితులుఅభివర్ణించారు.యోగ సకారాత్మక జీవన విధానం యోగం అంటే ఇంద్రియాలను వశపరుచుకొని చిత్తాన్ని ఈశ్వరునిలో లయం చేయడమేని .నిరాశ నిస్పృహలు పెకిలించి సకారాత్మక జీవన పంథాను చూపుతుందని యోగాచార్యులు చెబుతారు. ప్రఖ్యాతిగాంచిన ఆరు ఆస్తిక దర్శనాలలో యోగ దర్శనం ఒకటి. దాని సూత్రకారుడు మహర్షి పతంజలి. హిరణ్య గర్భుడు 'యజ్ఞవల్ల్యుడు వంటి ఎందరో యోగా శాస్త్ర ప్రవర్తకులు ప్రవచించిన అంశాలను క్రమ పద్ధతిలో సూత్రబద్ధం చేయటం వలన దీనికి “పతంజలి యోగ దర్శనం” అనే పేరు వచ్చింది. యమ 'నియమాలను యోగకు పునాదిగా చెప్పారు. మహర్షి పతంజలి. అవి మనిషి నడవడి ప్రవర్తన గురించి చెబుతాయంటాడు. వీటితో జీవనశైలి మార్చుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే ప్రత్యాహారం అంటే “బహిర” 'అంతరంగాలు ఏకం చేసే వారధిగా ఆయన అభివర్ణించారు.యోగ అన్న పదం సంస్కృతంలోని “ యుజ “ అనే పదము నుండి పుట్టింది . “యుజ” అనగా దేనినైనా ఏకం చేయగలమని అర్థం ఆసనం అంటే భంగిమ. ఈరెంటిని యోగాసనాలు అంటారు. మనసు శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మిక తాదాత్మ్యం అందించేది.శరీరం మనసు ఆత్మలో లయం చేయడం' మరియు జ్ఞానోదయమైన అవగాహన సాధించడం. యోగ చరిత్ర ఋగ్వేదంలో యోగ మొదటి సారి ప్రస్తావనకు వచ్చింది.

**యోగరకాలు**

1'కర్మ యోగ '(నిస్వార్థ సేవ)
2'భక్తియోగ( భక్తి)
3'రాజయోగం(ధ్యానం)
4'జ్ఞాన యోగం(బుద్ధి)

యోగ వేదకాలం నుండే యోగ వుందని పురాణాలు చెబుతున్నాయి. పురాణాల ప్రకారం యోగ అతి పురాతన విద్య' బౌద్ధం' సిక్కు మతాలలో యోగ సాధన ఉంది.టిబెట్ ప్రాంతం బౌద్ధం యోగతో కేంద్రీకృతమై ఉంది. జైనుల సన్యాశ్రమ శిక్షణలో యోగ ప్రధాన భూమిక పోషించినట్లు తెలుస్తుంది. సింధు నాగరికత కుద్యాలను బట్టి నాటి సమాజంలో యోగా ఒక భాగం తెలుస్తుంది. బౌద్ధ సాంప్రదాయ క పాఠశాలలో 4వ ' 5వ 'శతాబ్దాల్లో యోగాచారతత్వం బోధించారని చరిత్ర ద్వారా తెలుస్తుంది. యోగ బిసాంస్కృతిక సంపద యోగకు 2000యేళ్ల చరిత్ర వుంది. మన దేశ సాంస్కృతిక ప్రాచీన వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది.కాని ఆనాటి రోజుల్లో యోగ కొన్నివర్గాలకే పరిమితమైంది .ఋషులు ఆశ్రమాలలో వున్న శిష్యులకు మాత్రమే యోగ అభ్యసన' అధ్యయన ప్రక్రియను



పరిమితం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బియోగకు పెద్దపీట నరేంద్రమోడి గారు భారత ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగాకు పెద్దపీట వేశారు.ప్రపంచ మానవాళి “అనారోగ్యం నుండి ఆరోగ్యం వైపు వెళ్లేందుకు యోగాయే ఉత్తమ మార్గమని” పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు 2014 సెప్టెంబర్ 27 న ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో యోగ ప్రాధాన్యం గురించి ప్రసంగించి ప్రపంచ దేశాలను యోగ ప్రాధాన్యతను గుర్తించే విధంగా చేసిన ప్రతిపాదనను డిసెంబర్ 11 2014 న ఐక్య రాజ్యసమితి ఆమోదించింది.ప్రధాన మంత్రి చొరవతో ప్రతి యేటా జూన్21నఅంతర్జాతీయ యోగదినోత్సవం నిర్వహించాలని యు'ఎన్ 'ఓనిర్ణయించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవ తీర్మానాన్ని 193 దేశాలు సమర్థించాయి .నాటి నుండి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయయోగాదినోత్సవం జరుపుకుంటారు. వసుదైక కుటుంభం కోసం యోగ అనే ఇతివృత్తంతో “ ఇది ఒకే భూమి ఒకే కుటుంభం మరియు ఒక భవిష్యత్తు కోసం యోగానికి మానవత్వాన్ని జోడించి యోగను మరింత మందికి చేరువ చేయాలన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష అభినందనీయం. యోగ తత్వం 'మానవత్వం అనే సద్భావన ప్రతి ఒక్కరిలో కలుగ చేయడం. ప్రపంచ శాంతి 'ఆధ్యాత్మిక శ్రేయస్సు బియోగ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈవేడుక దేశాల మధ్య ఐక్యత 'సామరస్యాన్ని పెంపొందిస్తుంది. సరిహద్దులను సంస్కృతులను అధిగమించి ప్రపంచ శాంతి' ఆధ్యాత్మిక శేయస్సుతో కూడిన ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుంది. .యోగ బిప్రపంచ వ్యాప్త గుర్తింపు ఈరోజు జరిగే వేడుకల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా యోగ ప్రాచుర్యం పెరుగుతోంది. చాలా దేశాల్లో యోగ అభ్యసించే వారి సంఖ్య క్రమ క్రమంగా పెరగడం గమనార్హం. వివిధ వ్యాయామాల ద్వారా శారీరకమానసిక 'ఆరోగ్యంపొందవచ్చు .యోగలో ఒక భాగమైన “హఠయోగ” నేర్చుకుంటే వందల యేళ్లు బతుకవచ్చును అని వైద్య 'ఆరోగ్య అధ్యయనాలు తెలుపుతున్నాయి. పహారిబాబా నుండి స్వామి వివేకానంద వరకు హఠయోగ నేర్చుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు. మానవ దేహానికి పంచభూతాల మధ్య అవినాభావ సంబంధం ఉంది మనిషి ప్రకృతికి దూరమైనప్పుడు శరీరం ఇబ్బందులు పాలవుతుందని యోగా గుర్తుచేస్తుంది. ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తం చేస్తుంది. పంచభూతాలను దూరంగా జరిగిన ప్రకృతి విధ్వంసానికి పాల్పడిన భారీ మూల్యం చెల్లించక తప్పదని యోగా హెచ్చరిస్తుంది. నాలుగేళ్ల కింద ప్రపంచాన్ని వణికించిన కంటికి కనిపించని వైరస్ ఎదురుకొని భారతీయులు నిలబడ గలిగారు . వ్యాధితో పోరాడటం కంటే దానిని దరిచేరకుండా మనకు రోగ నిరోధక శక్తిని శరీరానికి అందించడమే యోగ లక్షణం. శారీరక మానసిక ఆరోగ్యానికి కీలకమైన జీవనశైలిని పాటించని తరుణంలో “ప్రాణాయామం పెద్ద భరోసా” అని యోగ విద్య రుజువు చేసింది .విశ్వమంతా యోగ ప్రాముఖ్యతను గుర్తిస్తుంది . యోగా ప్రక్రియను భారతీయులు మాత్రం జీవితంలో భాగం చేసుకోలేక పోతున్నారని శ్రీ' శ్రీ జగద్గురు శంకరాచార్యులు అనేక మంది స్వామీజీలు తదితర మహనీయులు అనేక సందర్భాల్లో ప్రస్తావించడం గమనార్హం. 2024 సంవత్సరం అంతర్జాతీయ యోగ దినోత్సవం అధికారిక థీమ్ “మహిళా సాధికారత కోసం యోగ” థీమ్ తో ఈసారి దేశంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత కోసం యోగా “యోగాను మహిళా సాధికారత కోసం ఒక సంభావ్య సాధనంగా” ఉపయోగించు కోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నారు. మహిళా శ్రేయస్సు యోగ సాధన ద్వారా మహిళల మానసిక 'భావోద్వేగ సామాజిక' ఆధ్యాత్మిక శ్రేయస్సును ప్రోత్సాహించఢంబి మహిళల ఆరోగ్యాన్ని పెంపొందించడంద్వారా సమాజ మార్పులో నాయకులుగా విద్యావేత్తలుగా న్యాయ వాదులుగా ఎదిగి సుస్థిరసమాజాభివృధిలో మహిళలు క్రియాశీల పాత్ర పోషించే వాతావరణం సృష్టించడం. మహిళల ఆరోగ్య నిర్వహణ మహిళలు రుతుక్రమం' పునరుత్పత్తిలో వారు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడం. మహిళా ఆరోగ్య పరిస్థితులపై పరిశోధన చేసే కార్యాచరణ ప్రణాళికలను అమలు చేసి మహిళా ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేయడం. ఆత్మవిశ్వాసం పెంచడం మహిళల్లో యోగ సాధన ద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంచి భయం 'ఆందోళన తొలగించి వారిలో 'ఆత్మగౌరవాన్ని పెంచడం. జాతీయ నాయకత్వ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళా శక్తిని దేశ ప్రగతికి సాధనంగా ఉపయోగించు కోవడం. కరోనా నియంత్రణ యోగ కరోనా కాలంలో యోగ సాధన అవసరం ప్రాధాన్యత పెరిగింది . శ్వాస' కోశ ఇబ్బందులను అధిగమించడానికి యోగ ఉత్తమ సాధనం. కరోనా వైరస్ బారిన పడిన వారిలో తలెత్తే ప్రధాన అనారోగ్య సమస్య శ్వాస కోశ ఇబ్బందులు యోగ ద్వారా అధిగమించవచ్చును.ఊపిరి తీసుకోవడంలో తలెత్తే ఇబ్బందులను యోగా చిట్కాలద్వారా అధిగమించ వచ్చు. ఒత్తిడి తగ్గి మెరుగైన నిద్ర యోగ శరీరానికి మనసుకు విశ్రాంతిని ఇస్తుంది. ఫలితంగా ఒత్తిడి తగ్గి నిద్రను మెరుగు పరుస్తుంది. శక్తి పెరిగి బరువు తగ్గుతుంది. యోగ సాధన ద్వారా మనిషి శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. రక్త ప్రసరణ మెరుగు పడుతుంది .యోగ చేయడం ద్వారా కేలరీలు బర్న్ అయి జీవక్రియమెరుగుపడుతుంది.బరువు తగ్గుతుంది. ప్రాణాయామం మానసిక దృఢత్వం ప్రాణాయామం ద్వారా మానసిక దృఢత్వాన్ని సాధించ వచ్చును.భారతీయ మూలాల్లో “ప్రాణాయామ” వ్యవస్థ వుంది. దశాబ్దాల కిందటే “ప్రాణాయామాన్ని” ఆచరించిన చారిత్రిక ఆధారాలు ఉన్నాయి మనో బలానికి యోగ సుఖ జీవనానికి ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ భయం 'ఆత్రుత ఆందోళనలను' దూరం చేసుకుని ధైర్యం పెంచుకునేందుకు సరళమైన సాధనం యోగ. యోగ ఖర్చు లేనిది. ఇతరులకు ఇబ్బంది కలిగించనిది. అందరు సాధన చేయడానికి వీలుగా ఉంటుంది. అన్ని వయసుల వారు చేయడానికి వీలుగా ఉంటుంది. యోగ ఆరోగ్య సాధనమని సర్వజన ఆమోదం పొందింది. ఆసనాలు యోగ సాధనలో ఆసనాలు ఒక భాగమని కొన్ని నెలల పాటు చేసిన వ్యాయామం ద్వారా పొందిన ప్రయోజనాలను యోగాసనాల ద్వారా అతి తక్కువ సమయంలో పొందవచ్చునని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి. యోగ గురుముఖంగా అభ్యసించవలసి ఉంటుంది. యోగాభ్యాసం చేయడానికి అనువైన ప్రదేశం 'అనువైన పద్ధతులు నేర్చుకుని వాటిని జీవితంలో భాగం చేసుకోవాలి. భయంకరమైన అనారోగ్య సమస్యల నుంచి బయటపడేసే మార్గం యోగ. యోగ సాధన మానవునికి అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సడలని మానసిక దృఢత్వాన్ని అందిస్తుంది .స్వామి వివేకానంద సైతం ఈవిషయాన్ని వెల్లడించారు. కరోనా వైరస్ వల్ల ఏర్పడిన సంక్షోభ సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్ ధైర్యంగ నిలబడటం గమనార్హం. యోగ ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్యా విధానంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల' కళాశాల' స్థాయిలో “యోగ ప్రాణాయామం” పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి . అవార్డులు ఇవ్వాలి యోగ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు రివార్డులు ఇచ్చి సత్కరించాలి. ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి యోగ సాధన లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర' ' జాతీయ స్థాయి అవార్డులు పొందిన యువతకు కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టాలి. యోగ బిఆత్మ విశ్వాసం యోగ సాధనలో యువత సంపూర్ణ భాగస్వాములైతె ఆత్మహత్యలు 'డ్రగ్స్ 'మాదక ద్రవ్యాల బారిన పడకుండా మనోనిబ్బర వైఖరి పెరుగుతుంది.యోగలో ప్రజలు భాగస్వాములు అవుతే రాజ్యాంగంలో పేర్కొన్న “ అందరికీ ఆరోగ్యం” అన్న లక్ష్యం నెరవేరుతుంది. కార్పొరేట్ వైద్య దోపిడి అడ్డుకోవచ్చు వైద్య' ఆరోగ్య రంగంలో రాజ్యమేలుతున్న కార్పోరేట్ వైద్య' ఆరోగ్య 'ఆర్థిక దోపిడీని అడ్డుకోవచ్చు. పిల్లలు 'పెద్దలు 'యువకులుస మహిళలు అన్ని వయసుల వారు యోగాసనాలు నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలి.పౌర సమాజం యోగ వల్ల కలిగే మానసిక ఆరోగ్య ప్రయోజనాల పట్ల విస్తృత స్థాయిలో అవగాహన చైతన్య సదస్సులు' యోగ నిపుణుల ద్వారా చర్చలు ' సమావేశాలు నిర్వహించాలి . రోగరహిత సమాజ స్థాపనలోయోగ క్రియాశీల పాత్ర పోషించాలి . యోగ ప్రతి వ్యక్తి జీవన శైలి కావాలి. “యోగ చేయాలి రోగాలను తరుమాలి” అనే దృఢ సంకల్పంతో యువత యోగ సాధనలో తరించాలి. యోగను విశ్వవ్యాప్తం చేయడం ద్వారా భారతదేశం మరోసారి తన జగద్గురు స్థానాన్ని నిరూపించుకుంది. ప్రధాని నరేంద్రమోడి పిలుపుతో “యోగ విశ్వానికి శ్వాస”అయింది .అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆరోగ్యం మీద కొత్త దృష్టికి నాంది పలికింది. ఇస్లాం' 'క్రైస్తవ' దేశాల్లో సైతం భారతీయ యోగా ఖ్యాతి పొందింది. కమ్యూనిస్టులు సైతం ఆచరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ యోగాకు పట్టం కట్టింది .స్వామి వివేకానంద గురించి సందేశాన్ని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వాన్ని అనుసరించి ప్రపంచ యోగా దినోత్సవం జూన్21 సందర్భంగా ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛంధ సంస్థలు' యూజన సంఘాలు మహిళా సంఘాలు ' ధార్మిక సంస్థలు పునరంకితం కావాలి .యోగ మనసు శరీరం మరియు ఆత్మను ఏకీకృతం చేస్తుందనే సందేశాన్ని స్వీకరిద్దాం. “యోగ చేద్దాం ఆరోగ్య భారత్ నిర్మాణానికి పాటుపడుదాం” అని ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ చేయ్యాలి.

**నేదునూరి కనకయ్య**

# పదహారణాల తెలుగు రచయిత, దర్శకుడు జంధ్యాల!

చలన చిత్ర రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న రచయిత, దర్శకుడు, నటుడు జంధ్యాల గారు.అత్యద్భుత చిత్రాలకు కథ, సంభాషణలు రాసిన దిగ్గజం. వారికి వర్ధంతి సందర్భంగా నివాళులు“మాటలు రాయడమంటే మాటలు కాదు” అని నమ్మి, హాస్యానికీ... అపహాస్యానికి మధ్య ఉన్న సున్నితమైన రేఖను గమనించి సంభాషణాశ్రయ హాస్యాన్ని సృష్టించడంలో పేరుపొందిన పదహారణాల తెలుగు రచయిత, దర్శకుడు జంధ్యాల! ఇంటిపేరుతో ప్రసిద్ధుడైన జంధ్యాలను మీ అసలుపేరేమిటి... అని ఎవరైనా అడిగితే ఆయన చెప్పే సమాధానం ఆయనలోని సహజాతమైన హాస్యదృక్పధానికి నిదర్శనం. “నేను రామానాయుడి సినిమాకు పనిచేసేటప్పుడు నా పేరు జంధ్యాల రామానాయుడు, విశ్వనాథ్ సినిమాకు పనిచేసేటప్పుడు నా పేరు జంధ్యాల విశ్వనాథ్...” అని చెప్పే జంధ్యాల పూర్తి పేరు జంధ్యాల వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి. సిరిసిరిమువ్వ సినిమాతో మాటల రచయితగా సినీ రంగ ప్రవేశం చేసిన జంధ్యాల, 1983లో 12 నెలల వ్యవధిలో 80 సినిమాలకు మాటలు రాసి ఒక సరికొత్త చరిత్ర సృష్టించారు. అతి తక్కువ సమయంలో, ఒక సినిమాకు సంపూర్ణంగా సంభాషణలు సమకూర్చగలిగిన మాటకారి జంధ్యాల. తెలుగు సాహిత్యం మీదా, వాడుక భాషమీదా ఉన్న విశేషమైన పట్టుతో 'సిరిసిరిమువ్వ', 'సీతామాలక్ష్మి', 'శుభోదయం', 'శ్రీవారికి ప్రేమలేఖ', 'శంకరాభరణం', 'సప్తపది', 'అడవిరాముడు', 'వేటగాడు', 'సీతాకోకచిలుక', 'శుభలేఖ', 'సాగరసంగమం', 'ఆనందభైరవి', 'పడమటి సంధ్యారాగం', 'ఆపద్బాంధవుడు', 'రెండు రెళ్ళు ఆరు', 'వివాహభోజనంబు', 'ముద్దమందారం' చిత్రాలకు జంధ్యాల రాసిన సందర్భోచితమైన సంభాషణలు విశేషమైన ప్రేక్షకాదరణ పొందాయి.ఆయన కలం హాస్యరసాన్ని ఎంత బాగా పండించగలదో, లోతైన భావాలతో కూడిన, కరుణ రసాత్మక సంభాషణల్నీ అంత హృద్యంగానూ సమ కూర్చగలదు. సంభాషణా రచయితగా దాదాపు 350 చిత్రాలకు రాసిన సంభాషణలు, అద్భుత కథా కథనాలతో తీర్చిదిద్దిన 39 చిత్రాలు జంధ్యాల సృజనాత్మకతకు శాశ్వత చిరునామాలు. సినిమా చూసొచ్చి “శ్రీ లలితా శివ జ్యోతి పిక్చర్స్ వారి లవకుశ, తారాగణం ఎన్టీ రామారావు, అంజలీదేవి... సౌండ్ రికార్డింగ్ వెస్ట్రేక్స్ ఆడియో...దుస్తులు పీతాంబరం...ఔట్ డోర్ యూనిట్ ఆనంద్ సినీ సర్వీసెస్... పోరాటాలు జూడో రత్నం...” అంటూ వర్ణించే స్త్రీ పాత్ర, చిన్నతనంలోనే తప్పిపోయిన తన కొడుకు జ్ఞాపకాలను ఎవరైనా గుర్తు చేస్తే 'బాబూ చిట్టీ' అంటూ తన్మయత్వంతో రెచ్చిపోయే తల్లిపాత్ర,“నేను కవయిత్రిని కాదన్నవాడ్ని కత్తితో పొడుస్తా, నేను రచయిత్రిని కాదన్నవాడ్ని రాయితో కొడతా”...అంటూ నినదించే కవయిత్రి,పీనాసితనానికి పరాకష్టగా చెప్పుకోదగిన సీతాపతి వంటి వైవిధ్యమైన పాత్రల్ని సృష్టించి 'హాస్యబ్రహ్మ' బిరుదాన్నిహో సార్ధకం చేసుకున్నారు జంధ్యాల. రచయితగా, దర్శకుడిగా, గాత్రదాతగా, నటుడిగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో అభిమానాన్ని సంపాదించుకుని, 'నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వకపోవడం ఒక రోగం' అని నమ్మడమే కాకుండా ఆచరించి, తన పద చమత్కారంతో, మనందరి మనసుల్లోనూ చిరంజీవిగా మిగిలారు హాస్యరసజ్ఞ చక్రవర్తి జంధ్యాల!మెచ్చుతునకలు.కృష్ణ గోదావరుల్లో ప్రవహించేది నీరు కాదు..కన్నీరు..కట్నం ఇచ్చుకోలేని కన్నెపిల్లల కన్నీరు”! - రెండు జళ్ళ సీత “ఈ సుత్తి అనే పదం కలియుగంలోది కాదమ్మా... త్రేతాయుగంలోనిది. వనవాసానికి వెళ్లిన శ్రీరామచంద్రుణ్ణి వెతుక్కుంటూ భరతుడు కూడా అడవికి వెళ్లాడు. అక్కడ రాములవారిని కలిసి “అయ్యా నువ్వు వెనక్కు తిరిగొచ్చేసి...రాజ్యమేలుకో తండ్రీ” అనడిగాడు. దానికి శ్రీరామచంద్రుడు “తమ్ముడూ భరతా! పితృ వాక్య పరిపాలనదక్షుడైన ఓ పుత్రిడిగా... సత్యశీలత కలిగిన ఓ వ్యక్తిగా... ఆడిన మాట తప్పని ఓ మనిషిగా... జాతికి నీతి నేర్పగల ఓ పుణ్యపురుషుడిగా... ప్రజల శ్రేయస్సు కాంక్షించే ఓ రాజకుమారుడిగా... నాన్నగారి మాట నేను జవదాటలేను. తమ్ముడూ! నేను రాజ్యానికి రాను... రాజ్యానికి రాలేను” అని చెప్పాడు. ఆ వాగ్ప్రవాహానికి శోష వచ్చి పడిపోయిన భరతుడు కాసేపటికి తేరుకుని “అన్నయ్యా! నేను రాను అని ఒక్క మాట చెబితే చాలదా... ఇంత సుత్తి ఎందుకూ?” అన్నాడు. ఇలా ఆ భరతుడి నోట్లోంచి రాలిన 'సుత్తి' భారతదేశంలో వాడుకలోకొచ్చిందన్న మాట.అమ్మా... ఈ సుత్తుల్లో చాలా రకాలున్నాయి. ఒక్కోడు ఠంగు ఠంగుమని గడియారం గంటకొట్టినట్టు సుత్తేస్తాడు..మీ నాన్నగారిలా..దాన్ని ఇనుప సుత్తి అంటారు. అంటే ఐరన్ హేమరింగ్ అన్నమాట. ఇంకోడు సుత్తేసినట్టు తెలీయకుండా మెత్తగా వేస్తాడు, రబ్బరు సుత్తి. అంటే...రబ్బర్ హేమరింగ్ అన్నమాట. ఇంకోడు అందరికీ కలిపి సామూహికంగా సుత్తేస్తాడు, సామూహిక సుత్తి. మాస్ హేమరింగ్ అన్నమాట. అంటే... రాజకీయనాయకుల మీటింగులు ఈ టైప్ అన్నమాట. పోతే... ఇంకో టైప్ ఉంది. మీ నాన్నగారు సుత్తేద్దామని వచ్చారనుకో! నేనే ఎదురు తిరిగి సుత్తేశాననుకో! ఉత్తినే అనుకుందాం. ఇది జరిగేపని కాదనుకో. దీన్ని ఎదురు సుత్తి అంటారు. రివర్స్ సుత్తి అంటారు. రివర్స్ హేమరింగ్ అన్నమాట. ఇలా చెప్పుకుంటూ పోతే నాది సుదీర్ఘ సుత్తి అవుతుందమ్మా. అంటే...ప్రొలాంగ్డ్ హేమరింగ్ అన్నమాట!- నాలుగు స్తంభాలాట “ఆకలేసిన బాబు 'అమ్మా' అని ఒకలా అంటాడు... ఎదురు దెబ్బ తగిలిన బిడ్డ 'అమ్మా' అని మరొకలా అంటాడు, నిద్రలో ఉలిక్కిపడి లేచిన పాపడు 'అమ్మా' అని మరొక విధంగా అంటాడు. ఒక్కొక్క అనుభూతికి ఒక్కో నిర్దిష్టమైన నాదం ఉంది.. శ్రుతి వుంది.. స్వరం వుంది. ఆ కీర్తనలోని ప్రతి అక్షరం వెనుక ఆర్ద్రత నిండి వుంది దాసూ.. తాదాత్మ్యం చెందిన ఒక మహా మనిషి గుండె లోతుల్లోంచి గంగా జలంలా పెల్లుబికిన గీతమది, రాగమది. మిడిమిడి జ్ఞానంతో, ప్రయోగం పేరిట అమృతతుల్యమైన సంగీతాన్ని అపవిత్రం చెయ్యకయ్యా! మన జాతి గర్వించదగ్గ ఉత్తమోత్తమమైన సంగీతాన్ని అపభ్రంశం చెయ్యకు!”- శంకరాభరణం“పంచేంద్రియాలనే కాదు ప్రపంచాన్ని రాయిలా నిలిపేవాడు రుషి, రాయిలా పడి ఉన్న ప్రపంచాన్ని అహల్యలా మలిచేవాడు మనిషి”- సాగరసంగమం“పురోహితుడికి నత్తి, మన (వేశ్య)కి భక్తీ ఉండకూడదు!”- శంకరాభరణంఆయన గురించతెలియని ఒక రెండు విషయాలు పెళ్ళైన చాలా ఏళ్ళ దాకా సంతాన లేమికి విచారించే మన జంధ్యాలని ఆ దేవదేవుడు చాలా కాలానికి ఒకేసారి బంపరాఫర్ లా కవల పిల్లలని కటాక్షించాడు. తన ఇద్దరు తనయలకి ముద్దుగా ' సాహితీ ', ' సంపద ' అని నామకరణం చేసిన మన జంధ్యాల వాళ్ల మొదటి పుట్టినరోజుని ఓ స్టార్ హోటల్లో పెళ్ళి కన్నా ఘనంగా జరిపాడు. దానికి విస్తుపోయిన ఓ పాత్రికేయ మిత్రుడు ““మరైతే రేపు వీళ్ళ పెళ్ళిళ్ళు ఇంకెంత గ్రాండ్ గా చెయ్యబోతున్నారో ! “ అని చమత్కరించబోతే, జంధ్యాల స్పందిస్తూ “ వీళ్ళ పెళ్ళిళ్ళ దాకా నేనుంటానన్న నమ్మకం నాకు లేకనే ఇలా...! “ అన్నాడు భావ గర్భితంగా. ఎల్లవేళలా అందర్నీ నవ్వించాలని చూసిన ఆయన గుండెల్లో ఎంత లోతై న బాధను దాచుకున్నాడో ఇంత కాలం... అనిపించి ఒక్కసారి గుండె కలుక్కు మంది.



కాళిదాస కలారాధనా సమితి కావలి రాష్ట్రస్థాయి నాటక పోటీలు జరుగుతున్నాయి బహుశా 67 లో అనుకుంటాను. జంధ్యాల గారు తాను వ్రాసిన “సంధ్యారాగంలో శంఖారావం “ నాటికకు తానే దర్శకుడూ,నటుడూ కూడా. వారి హాస్య నటనకు ప్రేక్షకులు కేరింతలు. చెలిగిపోతున్నారు వారువారి నాటిక తరువాత మా నాటిక “సమాప్తి “ ప్రదర్శించాలి.అందులో నా పాత్ర ఒక క్రిస్టియన్ పాస్టర్.అప్పటికే నేను ఆ నాటికను పలు చోట్ల ప్రదరించి ఉత్తమ హాస్యనటునిగా బహుమతులు పొంది వున్నాను.నేను జంధ్యాల నటన చూసి ఏమి అవుతాననో మా దర్శకులు ఎల్వీ కృష్ణారెడ్డి నన్ను ఆసాంతం చూడనివ్వలేదు.ఫలితాలు ప్రకటించారు.వారు ఉత్తమ హాస్యనటునిగా బహుమతి అందుకుంటే,నేను కన్సోలేషన్ ప్రయిజ్ తో సరిపెట్టుకున్నాను చాలా మందికి ఆయన సినీ దర్శకుడుగానే తెలుసు కానీ, రంగస్థల నటుడిగా తెలియక పోవచ్చు .. వారికి నా నివాళి సేకరణ

**సేనాధిపత్యం రమేష్**

## ప్రతి ఇంటికి సురక్షిత

# తాగునీరు అందించాలి

### రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన సాకారం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు సూచించారు. మంత్రి బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గ పరిధిలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న పనులు వాటి పురోగతిని సమీక్షించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి జిల్లాలో సాగునీటి కాలువలు డ్రైన్లలో తూడు తొలగింపు పూడిక తీత పనులు, షట్టర్ మరమ్మత్తులు వంటి సాగునీటి నిర్వహణ పనులు చేపట్టుటకు రు. 55 కోట్లతో 245 పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపినట్లు, వీటిల్లో మచిలీపట్నం నియోజకవర్గంలో రు.17 కోట్లతో 63 పనులు ప్రతిపాదించినట్లు అధికారులు తెలుపగా, వర్షాకాలం వచ్చినా ఇంతవరకు సాగునీటి కాలువల నిర్వహణ పనులు చేపట్టకపోవడం పట్ల మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వివిధ సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖకు సంబంధించి జిల్లాలో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి అందించాలని లక్ష్యంతో బందరు నియోజకవర్గంలో రూ. 225 కోట్లతో 212 పనులు చేపట్టినట్లు అధికారులు తెలుపగా, గ్రామాల్లో తాగునీటి వనరుల కల్పనకు తాగునీటి చెరువుల ఏర్పాటుకు డి పి ఆర్ తయారీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి కులాయి అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అన్నారు.వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేకుండా సరఫరా చేయాలని, అందుకోసం ముందుగానే అవసరమైన ఇండెంట్ పెట్టాలన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందించిన పెట్టుబడి సాయం గురించి మంత్రి ఆరా తీశారు. బందర్ పోర్టు అభివృద్ధి పనులు పురోగతి గురించి మంత్రి ఆరా తీశారు. రు.5156 కోట్లతో నాలుగు బెర్త్ లతో 13 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో సామర్థ్యంతో, 2025 అక్టోబర్ నాటికి మొదటి దశ పూర్తి చేసే లక్ష్యంతో బందర్ పోర్టు అభివృద్ధి పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 709 కోట్లు వ్యయం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించగా, బందరు పోర్టు అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్షిస్తామన్నారు.మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ 2.0 క్రింద రు.57.33 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వీటితో పట్టణంలో తాగునీటి సరఫరా పరిస్థితి మెరుగుపరచడం వంటి పనులు వెంటనే చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ బందరు మండలం పోలాటితిప్ప, కోన ప్రాంతంలో మరియు బుద్ధాల పాలెం ప్రాంతంలో పీ హెచ్ సి లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శారద నగర్, రైలు పేట అర్బన్ హెల్త్ సెంటర్ భవనాలు వెంటనే వినియోగంలోకి తేవాలన్నారు.నగరంలో శానిటేషన్ మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గ్రామాల్లో విద్యుత్ కోతలకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండాల్సిందేనని, ఈ మేరకు ఏం చర్యలు తీసుకోవాలో వెంటనే చేపట్టాలన్నారు. డిఆర్డిఏ ద్వారా జూలై 1వ తేదీన ఇంటింటికి సచివాలయ సిబ్బంది ద్వారా సామాజిక పింఛన్లు పంపిణీ చేపట్టాలన్నారు. చాలాకాలంగా పింఛన్ల మంజూరు పెండింగ్ ఉన్నాయని, వెంటనే క్లియర్ చేయాలి అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి బందర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై నివేదికలు నియోజకవర్గాల వారీగా సిద్ధం చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ వో కె. చంద్రశేఖర రావు, బందర్ ఆర్డీవో ఎం. వాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మల్లవల్లి రైతులపై పెట్టిన

# అక్రమ కేసులను ఎత్తివెయ్యాలి



**నూజివీడు జూన్ 16 (ఆంధ్రపత్రిక) :** మల్లవల్లి రైతులపై లాఠీఛార్జ్ చేసి, అక్రమ ఆత్యాయత్నం కేసు పెట్టిన పోలీసులుపై చర్య తీసుకోనీ, ఆ కేసులు యెత్తి వెయ్యాలని హోమ్ మినిస్టర్ వంగలపూడి. అనితని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు .శివరామకృష్ణ బృందం ఈ క్రమంలో కోరారు. అమరావతి సచివాలయంలో హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితని బుధవారం కలిసి మల్లవల్లి రైతులపై లాఠీచార్జ్ చేసి గాయపరిచి, అక్రమంగా హత్య కేసు నమోదు చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని, ఆ కేసులు యెత్తి వెయ్యాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణజిల్లా అధికార ప్రతినిధి మరీదు. శివరామకృష్ణ, నూజివీడు టౌన్ నాయకులూ సునీల్ కుమార్ కోరారు. రైతులపై అక్రమ హత్య కేసు పెట్టడం వలన 14 రోజులు నూజివీడు సబ్ జైల్లో రిమాండ్ లో ఉన్న విషయాన్ని తెలియజేశారు. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి ఘటనకు బాధ్యులైన సిఐ,ఎస్ఐ పై ,రెవెన్యూ , ఎపిఐఐసి అధికారులు, ఇతర పోలిసు అధికారులు పై చర్య తీసుకోవలని కోరారు. దీనిపై స్పందించిన హోమ్ మినిస్టర్ అనిత గారు విచారణ జరిపి చర్య తీసుకుంటామని , అదరాలతో సహా పూర్తి వివరాలు అందజేయమని కోరారు.

### రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మాత్యులు కొల్లు రవీంద్రను

## మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణా జిల్లా కలెక్టర్.!



**మచిలీపట్నం జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర గనులు భూగర్భ జల వనరుల శాఖ, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్రను బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలోని పరిస్థితులను సమగ్రంగా చర్చించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా పనిచేయాలని ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజాను రంజకంగా పరిపాలించాలని కలెక్టర్ కి సూచించారు.

## ప్రజా సంక్షేమానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది



**నూజివీడు జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** ప్రజా సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంలో కొల్లు రవీంద్ర రాష్ట్ర మంత్రిగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర మంత్రి కొలు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ పేరుతో నాసిరకపు మద్యాన్ని సరఫరా చేసి అనేకమంది ఆడపడుచుల ఉసురు తీసుకుందన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యాన్ని అందించడంతోపాటు నూతన మద్యం పాలసీని ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఆ హామీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు

## పెడన నాలుగవ సచివాలయంలో

## చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఫోటోలు



**పెడన 19 జూన్ (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసరం పెడన పట్టణ బంటుమిల్లిరోడ్డు కాపులవీధి 4వ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ సచివాల యంలో బాధ్యతలు స్వీకరించు సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు ఫోటో మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫోటోలను జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి, స్థానిక కౌన్సిలర్ మట్టా శివ పావని ఆధ్వర్యంలో సచివాలయంలో ఏర్పాటు చేసి స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక జనసైనికులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చక్కగా చదివి

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**నూజివీడు జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకముగా నిర్వహిస్తున్న విద్యారులకు పాఠశాల విద్యాకానుక పంపిణీ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాధికా రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ పల్లగాని వెంకటేశ్వరరావు, గోగినేని మధు, తుమ్మల ఆది, వెలగపూడి సాయి, బోనాల కృష్ణ, నందిగం శ్రీనివాసరరావు, పోనగాని నాగేశ్వరరావు, చెలమలశెట్టి వేణుబాబు, బోనాల అయోధ్య, పల్లగాని ఏడుకొండలు, చల్లా, మహేష్, ఒరుగు రఘు, గోగినేని కుమార్ అప్పారావు, రత్న బాబు పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ,నోట్ పుస్తకాలు అందించడం జరిగినది. అతిథులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని, తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని, చదువు ఉంటేనే సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు బుక్స్ కిట్స్ పంపిణీ




**నూజివీడు జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** రమణక్కపేట హై స్కూల్లో విద్యార్దులకు బుక్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్కూల్ హెడ్ మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ దుర్గ భవాని, జనసేన నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, ,గ్రామ టీడీపీ నాయకులు రంగు బుజ్జి, ,గ్రామ సర్పంచ్ రంగు ధనలక్ష్మి, ,గ్రామ పెద్దలు గోళ్ళ గురునాథం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం పాశం నాగబాబు మాట్లాడుతూ ప్రభుత్వంలో విద్య విధానాన్ని కొత్త మార్పులతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అలానే స్కూల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు

## చిత్రకళా సంసద్‌లో ఆప్కో

# వస్త్ర ఎగ్జిబిషన్ ప్రారంభం

### ఆప్కో వస్త్రాలు అందాన్ని మన్నికను ఇస్తాయి

### మేనేజర్ అప్పారావు



**మచిలీపట్నం జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిత్రకళా సంసద్ లో ఆప్కో వస్త్ర ఎగ్జిబిషన్ బుధవారం ప్రారంభించారు. ఏడి టెక్స్టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో అందమైన ఆప్కో వస్త్ర ప్రపంచాన్ని బందరు నగరంలో ఏర్పాటు చేయడం జరిగింది. వారం రోజులపాటు కొనసాగే ఎగ్జిబిషన్ ఆహుతుల్ని అలరించేలాగా ఏర్పాటు చేశారు. వివిధ రకాల ఆప్కో వస్త్రాలు రిబేటు రేటులో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని వివిధ కోపరేటివ్ సొసైటీల నుండి ఆప్కో తరుపున వస్త్ర సముదాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ విఘ్నేశ్వర వీవర్స్ కోపరేటివ్ సొసైటీ, చల్లపల్లి , పోలవరం, పెడన రాయవరం కప్పలదొడ్డి, తదితర ప్రాంతాల నుండి వస్త్ర సముదాయ దుకాణాలను ఏర్పాటు చేసారు. దుప్పట్లు, చీరలు టవల్స్ తదితర వస్త్ర సముదాయాన్ని అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆప్కో మేనేజర్ అప్పారావు, సిబ్బంది దొండపాటి వేణుగోపాల్, వివి ప్రసాద్, వి సుధాకర్, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును

# పునరుద్ధరణ చేయడం హర్షనీయం

### మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు



**కంకిపాడు, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** గత ప్రభుత్వం విదేశీ విద్య విధానానికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా పేరు మార్చుకున్న సందర్భంలో చాలాసార్లు దళిత సంఘాలన్నీ కలిపి మొరపెట్టుకున్న అంబేద్కర్ పేరును పెట్టడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని, దీనిపై కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును పునరుద్ధరణ చేసి అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధిగా మరల పునరుద్ధరణ చేయుటకు జీవో విడుదల చేయడం పట్ల మాల మహానాడు తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులముడి రాజు అన్నారు.బుధవారనాడు స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన దళితుల సంక్షేమం మరియు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రభుత్వాలు కృషి చేయాలని రాజు అన్నారు. అలాగే గతంలో దళితులకు చెందినటువంటి 27 సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం పునరుద్దించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ ,సబ్ ప్లాన్ నిధులు 100% ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని, బడుగు బలహీన వర్గాల వారి కోసం గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల , వారి అభ్యున్నతి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఏర్పాటు చేసి ఆయా వర్గాల వారికి ఆర్థిక పరిపుష్టి పెంపొందించేలా చంద్రబాబు ప్రభుత్వం మరింత కృషి చేయాలని రాజు కోరారు.

## ప్రభుత్వబడుల్లో నాణ్యమైన విద్యను అందిండమే

# టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

### 12వ డివిజన్లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గం పరిధిలోని 12వ డివిజన్లో సంజయ్ గాంధీ కాలనీలోని దామోదరం సంజీవయ్య నగర పాలక సంస్థ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్యఅతిథిగా హజరై విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకోడానికి పాఠశాలలో అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడానికి చంద్రబాబునాయుడి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని చెప్పారు. విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోగరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బలంగా నమ్మారని, అందువల్లనే చంద్రబాబునాయుడు మొదటి నుంచి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పాఠశాలకు పక్కా భవనాలను సమకూర్చడమే కాకుండా ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్ళి చదువుకోవాలని, పిల్లలను పాఠశాలకు పంపకపోతే నేరంగా పరిగణిస్తామని తల్లిదండ్రులను హెచ్చరించి మరీ పిల్లలు బడిబాట పట్టేలా చంద్రబాబునాయుడు చేశారని చెప్పారు. పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలు కల్పనతో పాటుగా బడికి వచ్చే పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం కూడా అమలు చేశారని చెప్పారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత రాకుండా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్పైనే మొదటి సంతకం చేశారని చెప్పారు. ప్రతి ఏడా ఐదు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే వారికి నాణ్యమైన విద్యను అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. ఏకాంబేశ్వరరావు, కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, శాయన బుజ్జి, జక్కుల సుబ్బారావు, మాదల చిన్నతల్లి, నడకుదిటి సూర్యనారాయణ, మేదరమెట్ల నారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అమేజాన్ ఫ్రెష్ సేవలు విస్తరణ

**పార్వతీపురం జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.




# సరైన అవగాహనతో సికిల్ సెల్ నిర్మూలన



- వ్యాధికి అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు
- జూన్ 19 నుంచి జులై 3 వరకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు
- గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** సరైన అవగాహనతో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చని.. జూన్ 19 నుంచి జులై 3 వరకు గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బుధవారం ప్రపంచ సికిల్ సెల్ దినం సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గిరిజన సంక్షే మం, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా గిరి జన సంక్షేమ అధికారి జె.సునీత, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, వైద్యాధికారులతో కలిసి సికి ల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్-వ్యాధి సమగ్ర సమాచారానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, మ్యాన్యువల్స్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మా ట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై 15 రోజుల పాటు పాఠశాలలతో పాటు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నా రు. 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యా ధి నిర్మూలన మిషన్‌లో భాగంగా వ్యాధికి సం బంధించి వివిధ వర్గాల్లో పెద్ద ఎత్తున అవగా హన కల్పించాల్సిన అవసరముందన్నారు. సాధా రణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుం డ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందని.. ఇది అంటు వ్యాధి కాదని వివరించారు. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారిం చవచ్చన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్న వ్యక్తి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సకాలంలో గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందించడం ద్వారా రోగి జీవన నాణ్యతను పెంచొచ్చని పేర్కొన్నారు. రాబోవు తరాలకు వ్యాధి వ్యాపించకుండా నిరోధించాలం టే సరైన అవగాహన ముఖ్యమని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌లోని ముఖ్యాంశాలు, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా చికిత్స తదితర అంశాలపై డీఎంహెచ్వో డా. ఎం.సు హాసిని వివరించారు.అదే విధంగా గిరిజన ప్రాం తాల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల కార్యాచర ణ ప్రణాళిక, క్షేత్రస్థాయి అధికారుల సమన్వ యం తదితర అంశాలను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత వివరించారు. కార్య క్రమంలో డీసీహెచ్ఎస్ డా. బీసీకే నాయక్, డీఐ వో డా. అమృత, డీఎంవో డా. మోతీబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా. జె.సుమన్, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ అధికారి డాక్టర్ మాధవి, డిప్యూటీ డీఎంహెచ్వో డా. ఇందుమతి, వైద్యాధి కారులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన

**గిరిజన ప్రాంత తెగలపై సికిల్ సెల్ ఎనీమియా ప్రభావం.. గిరిజన జనాభాలో ప్రతి 86 మందిలో ఒకరికి సికిల్ సెల్ ఎనీమియా.. గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు.. ఇప్పటికే మొదటి దశ పరీక్షలు పూర్తి వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు.. ఉచితంగా చికిత్స, మందుల పంపిణీ..**



**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** సికిల్ సెల్ (వ్యాధి) రక్తహీనత (ఎనీమియా)ను 2047 నాటికి నిర్మూలించడమే లక్ష్యంగా 2023లో కేంద్ర ప్రభుత్వం మిషన్‌ను ప్రకటించిందని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ. కాంతిలాల్ దండే అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్‌పై బుధవా రం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన కాంతిలాల్ దండే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశవ్యాప్తంగా సికిల్ సెల్ ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-40 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న 7 కోట్ల మందికి అవగాహన కల్పించడం, నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించడమే సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచ వ్యాప్తంగా జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ అవేర్‌నెస్ డేని పాటిస్తు న్నారని తెలిపారు. ఇందులో భాగంగా గిరిజన తెగలలో సంభవించే సికెల్ సెల్ వ్యాధిని నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న వాళ్లకి ఈ వ్యాధి వస్తుందన్నారు. దీనిని నిరోధించేందుకు గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించామని, ఇప్పటికే మొదటి దశ పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులలో ఎవరైనా ఈ లోపభూ యిష్ట జన్యువును పొందినపుడు సదరు వ్యక్తి వ్యాధి యొక్క వాహకం గా మారవచ్చని వివరించారు. సికిల్ సెల్ ఎనీమియాను సకాలంలో నిర్ధారించడం వల్ల, చికిత్సను వెంటనే ప్రారంభించడానికి సహాయ పడుతుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి తీవ్రంగా మార కుండా నిరోధించడమే ఉత్తమమైన మార్గమని కాంతిలాల్ దండే స్పష్టం చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ. జె. వెంకట మురళీ మాట్లాడుతూ.. సికిల్ సెల్ ఎనీమియా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖల సమన్వ యంతో పలు కార్యకమాలు చేపడుతున్నామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి వ్యాప్తిని పరిశీలించినట్లయితే ప్రతి 86 మంది ట్రైబల్ జనాభాలో ఒకరికి ఈ వ్యాధి వ్యాపిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్ ను చేపట్టిందన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 7 కోట్ల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన, వైద్యం, ఆర్థిక సహాయం చేసి వారందరూ మెరుగైన జీవితాన్ని పొందేలా ప్రణాళిక లు రూపొందిం చడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 0-40 వయస్సుగల గిరిజనులందరికీ అంటే సుమారు 20 లక్షల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగం గా 2023-2024 సం.లో 5,39,443 మందికి అంటే నూటికి నూరుశాతం స్క్రీనింగ్ చేశారన్నారు. ఈ ఏడాది 10,78,126 మందికి స్క్రీనింగ్ టెస్టులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 1,78,000 మందికి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. అలాగే, వచ్చే సంవత్సరం 3,72,00 మందికి స్క్రీనింగ్ నిర్వహించాలని టార్గెట్ గా పెట్టుకున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,667 మందికి వ్యాధి నిర్ధారణ కాగా 18,668 మందిని వాహకాలుగా గుర్తించామ న్నారు. మన రాష్ట్రంలో సికిలె సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ అయినవారికి రూ.10 వేల పెన్షన్ కూడా అందించడం జరుగు తోందన్నారు. ప్రతి ఏటా జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ ఎనీమి యా డేగా పాటిస్తూ ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇప్పటివరకు 600 బస్సులపై ప్రకటనలు, 725 పిల్లర్ బోర్డులు, 1500 చైతన్య రథాలు, 9000 డిజిటల్ బోర్డులు, 20 లక్షల పాంప్లెట్స్, 4 లక్షల పోస్టర్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

అనంతరం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ పై రూపొందించిన పోస్టర్లు, పాంప్లెట్స్ ను గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ. కాంతిలాల్ దండే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, మంగళగిరి ఎయిమ్స్ వైద్యులు, మెడికల్, పారా మెడికల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా
# విజయవాడను అభివృద్ధి చేస్తాం



**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొం దించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. విజయవాడ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని చెప్పారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ జేడీ నగర్లో రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం మరియు ఎలక్ట్రిసిటీ కాలనీ పార్కులో రూ.15 లక్షలతో జిమ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని పూజలు చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గం లోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారిందన్నారు. కొద్ది పాటి వర్షానికే రహదారులపై వర్షం నీరు నిల్వ ఉండేదన్నారు. వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా ఉండేందుకు గత చంద్రబాబునాయుడు ప్రభుత్వం రూ.650 కోట్లతో స్టామ్ వాటర్ నిధులతో నగరం మొత్తం పనులు చేపట్టామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లను బెదిరించడంతో పనులను వదిలేసి వెళ్ళిపోయారని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో ఆ నిధులను తెచ్చి నగరంలోని డ్రైనేజీ, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరుస్తామని చెప్పారు. రహదారులపై నీరు నిల్వ ఉండకుండా చూడటమే కాకుండా భూగ ర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడుతో మాట్లాడి నగరంలోని వరద నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ కూడా ఈ ప్రాంతానికి స్వయంగా పరిశీలిం చారని చెప్పారు. అమరావతి రాజధాని గురించి అంతర్జాతీయ వార్తా ఛానల్స్లో కూడా ప్రత్యేక కథనం ప్రసారం అయ్యిందన్నారు. అత్యంత వేగంగా విజయవాడ నగరం అభివృద్ధి చెందు తుందని అన్నారు. అమరావతి రాజధానిగా ప్రకటించిన తర్వాత మొదటిగా అభివృద్ధి చెందేంది విజయవాడ నగరమేనని అన్నారు. ప్రపంచంలో మొదటి పది నగరాల్లో విజయవాడ నగరం ఒకటిగా చంద్రబాబు నాయుడు నిలబెట్టి చూపిస్తారని చెప్పారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎం మిషన్ల వల్లనే టీడీపీ గెలిపిచందని వైఎస్. జగన్మోహన్రెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 సంవత్సరంలో వైఎస్సార్సీపీ గెలిచినప్పుడు ఈవీఎంల గురించి జగన్మోహన్రెడ్డి ఏం మాట్లాడారో ఒకసారి పరిశీలించాలని అన్నారు. నాలికను మడతేసి మాట్లాడటం జగన్మోహన్రెడ్డికి అలవాటైందన్నారు. జగన్మోహన్రెడ్డికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరచకుండా దుర్వినియోగ పరిచాడని, కడపలో రాజారెడ్డి విధానాలను ఇక్కడ కూడా అమలు చేయడం వల్లనే ఈ విధమైన ఫలితాలు వచ్చాయన్నారు. ఆ విధానాల వల్లనే వైఎస్సార్సీ పీకి ప్రతిపక్ష హెరీదా కూడా దక్కకుండా ప్రజలు చేశారన్నారు.

ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని సమంగా అందచేస్తామని గద్దె రామమోహన్ అన్నారు. కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడు తూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. జేడీనగర్లోని అన్ని రహదారులను పునః నిర్మిస్తామ ని చెప్పారు. గత పాలకులు విజయవాడ నగరాన్ని కుంటు పరిచారని, చెత్త పన్ను వసూలు చేయడంతో పాటుగా ఆస్తి పన్ను పెంచడానికి వైఎస్సార్సీపీ పాలకులు ప్రయత్నించారన్నారు. వైఎస్సా ర్సీపీ పాలకుల విధానాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేసే విధంగా ప్రణాళి కలు రూపొందించు కుని ముందుకు వెళతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, పోతంశెట్టి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీను, శొంఠి నాగేశ్వరావు, సెక్రటరీ సాంబశివరావు, మూల్పూరి బాలకృష్ణ, పెద్ది సుబ్బయ్య, గద్దె తిలక్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ డిఎ కూటమి
# విజయోత్సవానికి బ్రహ్మ యజ్ఞం

**భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ మహాస్వామీజీ వారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఆహ్వానం**



**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** జులై 19 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా రాబోయే 5 సంవత్సరాల కాలం జనరంజక పరిపాలన కొనసాగాలని, ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి సునాయాసంగా లభించాలని, ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక లోటు లేకుండా నిర్విఘ్నంగా చక్కని పరిపాలన అందించాలని, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తికావాలని, అదేవిధంగా మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు త్వరితగతిన అమలు లోకి రావాలని ఆకాంక్షతో రాష్ట్రంలో ఉన్న అన్ని బ్రాహ్మణ సంఘాల సహాయ సహకారాలతో శ్రీ భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ మహాస్వామీజీ వారి ఆశీస్సులతో ది 23-6-24 వ తేదీన ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు గన్నవరం ఎయిర్ పోర్టు ఎదురుగా గల శ్రీ భువనేశ్వరీ పీఠంలో బ్రహ్మయజ్ఞం నిర్వహిస్తున్నామని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సత్యవాడ దుర్గాప్రసాద్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి దంపతీయుక్తంగా పాల్గొని పూర్ణాహుతి నిర్వహించాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని తెలియచేశారు. ముఖ్యమంత్రిని ఆహ్వానించిన వారిలో జనార్దన్, బుచ్చి రాంప్రసాద్, సత్యవాడ దుర్గాప్రసాద్, పొదిల నారాయణ మూర్తి, యామి జాల నరసింహ మూర్తి ఉన్నారు.కావున బ్రాహ్మణులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నిర్వాహకులు తెలియ సత్యవాడ దుర్గాప్రసాద్ (టక్ ప్రసాద్) తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ డే సెలెబ్రేషన్స్ జరిపేలా
# చర్యలు తీసుకోవాలి



**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్. ఢిల్లీ రావును బుధవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్య వర్గం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఓటర్ల జాబితా రూపకల్పన నుండి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన తదితర ప్రక్రియలను అధికారుల సమన్వయంతో ఎటువంటి లోటు పోట్లు లేకుం డా విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20న రెవిన్యూ డే సెలెబ్రేషన్స్ జరిపేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ ఢిల్లీరావు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరపల్లి శ్రీనివాస్, బత్తిన రామకృష్ణతోపాటు, అసోసియేషన్ సభ్యులు, నుదురుమాటి శ్రీనివాస మూర్తి, వి.సాయి మహేష్ బాబు, ఎస్ వి. రవీంద్ర నాథ్, యన్.అనుష్ కుమార్, రాష్ట్ర నాయకులు పి. జాహ్నవి, కలెక్టరేట్ యూనిట్ నాయకులు ఏ. రాజేష్ విజయవాడ డివిజన్ నాయకులు యలమంచిలి రవి పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్రకి శుభాకాంక్షలు తెలిపిన
# శొంఠి శివరామ ప్రసాద్



**విజయవాడ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** కొల్లు రవీంద్రకి పూల బొకేతో అభినందనలు మరియు అడ్వాన్సా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా బీసీ గౌడ్ సాదికార కన్వీనర్ శొంఠి శివరామ ప్రసాద్ ఈ రాష్ట్రంలో బీసీల కోసం ఎంతో శ్రమించారని 2019 నుంచి 2024 వరకు బీసీల కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్య టించి బీసీలను ఉత్తేజపరిచి రాష్ట్ర బీసీ ఫెడరేషన్ చైర్మన్గా ఆ పదవికి వన్నెతెచ్చారని వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలుగా ఆయనపై కుట్రతో ఎన్నో కేసులు పెట్టిన ఎక్కడ వెనక్కి తగ్గకుండా తెలుగు దేశం పార్టీ కోసం ఎంతో శ్రమించారని రాష్ట్రంలో బీసీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి తెలుగు దేశం పార్టీ ఈ రాష్ట్రంలో అఖండ విజయం సాధించడానికి ఏనలేని కృషి చేశారని కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ బీసీ గౌడ సాధికార కన్వీనర్ శొంఠి శివరామ ప్రసాద్ మరియు బీసీ నాయకులు తాడిచెట్టి వీరాస్వామి విరంకి కుటుంబరావు వీరంకి నంది ఆరేపల్లి దాసు తాడిశెట్టి ప్రసాద్ అన్నారు.



అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం వి.సంతపాలెంలో బుధవారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పిన టీడీపీ కె.కోటపాడు గ్రామ అధ్యక్షుడు ఇంజరపు బ్రహ్మాజీ తదితరులు

# పొన్నూరు మున్సిపాలిటీలో సుపరిపాలన అందేనా.....!

## కొత్త నాయకత్వం ముందు పెను సవాళ్లు - మురికివాడల పరిస్థితి మారుతుందా



**పొన్నూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు మున్సిపాలిటీలో గత ఐదు సంవత్సరాల కాలంలో పరిపాలన పూర్తిస్థాయిలో కుంటు బడిందని ప్రజలు చెబుతున్నారు. ఐదేళ్ల పూర్తి కాలంలో వైకాపా ప్రభుత్వం పొన్నూరులో మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడంలో చొరవ చూపడంలో వైఫల్యం చెందిందని బహిరంగ విమర్శలు న్నాయి. చిన్నపాటి కోర్టు కేసు ఉందనే నెపంతో కాలాన్ని వెళ్లదీసిం ది. దీంతో పురపాలన ప్రత్యేక అధికారి పాలనలో కి వెళ్ళింది. అప్పటి నుంచి ముగ్గురు కమీషనర్ లు పొన్నూరు మున్సిపాలిటీ ని పాలిం చడంలో విఫలం చెందారు. ఒకరు అసమర్ధులుగా పేరు పొందితే, మరొకరు దుందుడుకు స్వభావం వలన సిబ్బంది సెలవుపై వెళ్ళారు. తర్వాత వచ్చిన ప్రస్తుత కమీషనర్ నయీం అహ్మద్ వచ్చాక అవినీతి పరాకాష్టకు చేరిందని పుర ప్రజలు పలు ఆరోపణలు చేస్తున్నారు. పైసా లేనిదే పేపర్ కూడా కదలని పరిస్తితి. నూతన భవన నిర్మాణా లు చేయాలంటే అనుమతులు కోసం కప్పం చెల్లించాల్సిందే, పారిశుధ్యం నిర్వహణ గాలికి వదిలేసి..... ట్రాక్టర్ లకు వినియోగించాల్సిన ట్రాక్టర్ లకు వాడే డీజల్ ను పారిశుధ్యం పనులు చేయకుండా చేసి డీజిల్ ను స్వాహా చేసినట్లు సమాచారం. సచివాలయం సిబ్బందిని ఇబ్బందులు పెట్టి వారి వద్ద నుంచి డబ్బు వసూలు చేశారని బహిరంగంగానే సచివాలయం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.

కొత్త ప్రభుత్వం వచ్చాక అనేక సవాళ్లు ముందు ఉన్నాయి. మునిసి పాలిటీ లో పట్టణ ప్రణాళిక విభాగంలో టీపీఎస్ పోస్టు ఖాళీగా ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో నలుగురు ఇంజనీర్లు ఉండగా కేవలం ఇద్దరితో కాలం నెట్టు కొస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలో ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్ల స్థానంలో ఒక్కరే చాలా కాలం నుంచి విధులు నిర్వహిస్తున్నారు. అలాగే గుమాస్తాల సైతం కొరత ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో పొన్నూరు మున్సిపాలిటీలో పరిపాలన గాడిలో తీసుకువస్తారని ప్రజలు ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులు భర్తీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశిస్తున్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 14 మురికివాడలు ఉన్నట్టు అధికారికంగా గణాంకాలు చెబుతున్నాయి. మరి ఆ మురికి వాడల్లో మౌలక సదుపాయాలు మెరుగుపరిచి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే చాలా వార్డుల్లో రోడ్ల పరిస్థితి తీసీక ట్టుగా ఉంది. సైడ్ కాలువల పరిస్థితి సైతం అధ్వానంగా మారింది. వీటిని బాగు చేయాల్సిన అవసరం ఉంది. ఏదేమైనాను ప్రస్తుతం అనేక సవాళ్లు ఉన్నాయి.

# విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు కిట్లు పంపిణీ



**పొన్నూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ చేసిన కూటమి శ్రేణులు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్ట్‌లతో కూడిన కిట్‌లను పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కూటమి శ్రేణులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. విద్య కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎనీమియా వ్యాధి నిర్మూలన కు కృషి చేయాలి




**బాపట్ల జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** ఎనీ మియా వ్యాధి నిర్మూలనకు కృషి చేయా లని బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టరే ట్లోని స్పందన హాలులో జరిగిన ఎనీమి యా నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్, పాంప్లెట్ ఫ్లిప్ బుక్ ఆవిష్కరించారు. సికిల్ సెల్ ఎనీమియా అనేది గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా ఉందన్నారు. వారికి నిర్ధారణ పరీక్షలు చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ వ్యాధి వంశ పారంపర్యముగా తల్లిదండ్రుల నుంచి జన్యు పరంగా పిల్లలకు వస్తుందన్నారు. దీని కొరకు రక్త పరీక్ష చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం వైద్య ఆరోగ్యశాఖ గిరిజన సంక్షేమ శాఖ కలిసి బాపట్ల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎస్. విజయమ్మ , డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫణి దూద్ శెట్టి , బాపట్ల జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. టి. వెంకటేశ్వర్లు ,బాపట్ల జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఎం. సౌజన్య పాల్గొన్నారు.

# శివశక్తి నగర్‌లో వీధి లైట్లు ప్రారంభం



**విజయవాడ పశ్చిమ, జూన్ 19, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శివశక్తి నగర్ లో వీధిలైట్ల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పర్యటన లో భాగంగా తెదేపా నాయకులు బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే ఎమ్మెల్యే సుజనా చౌదరి పర్యటన సందర్భంగా స్థానికులు తమ ఇళ్లకు చేరుకోడానికి చిమ్మ చీకట్లో రాకపోకలు సాగించాల్సి వస్తోందని, సుజనా చౌదరి ముందు తమ ఇబ్బందులు వివరించారు. దానికి స్పందించిన సుజనా చౌదరి, బొమ్మసాని సుబ్బారావు చొరవతో వీధి లైట్లు ఏర్పాటు చేశారు. బుధవారం ఈ వీధి దీపాలు స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారం భించారు. శివశక్తి నగర్ లోని సాయి అమరావతి హైట్స్, అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్ ల అసోసియేషన్ నాయ కులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా త్వరలో సి సి రోడ్లు, కృష్ణా నదీ తాగునీరు కూడా ఏర్పాటు చేయిస్తామని తెదేపా నాయకులు బొమ్మ సాని సుబ్బారావు ఇచ్చిన హామీలు నెరవేరనున్నా యని స్థానికులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సాయి అమరావతి హై ట్స్ అసోసియేషన్ పెద్దలు వాండ్రాసి సూర్య ప్రకాశరావు చేతులు మీదుగా ఈ వీధి దీపాలు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.

మూడు అపార్ట్మెంట్ ల అసోసియేషన్ ప్రతి నిధులు ఉమా శంకర్, కనిశెట్టి మహేష్, తాండ్ర విజయ సారధి, కావూరి లలిత, కంచు శ్రీనివాసరావు, జమ్ము శ్రీనివాస్, ఎమ్ శ్రీనివాసరావు, కె కోటేశ్వరరావు, విశ్రాంత ఏఎస్ ఐ షణ్ముఖ, ఇంజేటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్య పడవద్దు: అంబటి

**పొన్నూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవొద్దని నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ భరోసా ఇచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఏ పార్టీ కార్యకర్త అయినా గెలుపు ఓటములు సహజమన్న విషయాన్ని గ్రహించాలని తెలిపారు. గెలిచిన వారు ప్రత్యర్థులపై దూకుడుగా వెళ్ళటం సరైన పద్ధతి కాదన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు అధైర్యపడవద్దని ఏ చిన్న ఇబ్బంది కలిగిన అందుబాటులోనే ఉంటానని అన్నారు.



# తెలుగు సంస్కృతి ప్రాభవాలను కాపాడుతున్న ఒంటారియో తెలుగు ఫౌండేషన్

## ప్రముఖ చలన చిత్ర నటులు, దర్శకులు తనికెళ్ళ భరణి



**గుంటూరు : జూన్ 19( ఆంధ్రపత్రిక ):** ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి తెలుగు భారతిని అన్నట్లు కెనడా దేశం టొరంటో నగరంలోని ఒంటారియో తెలుగు ఫౌండేషన్ తెలుగు సంస్కృతి ప్రాభవాలను సంగీతం, పద్యం, సాహిత్యం, కార్యక్రమాల ద్వారా కొనసాగించటం ప్రశంసనీయమని ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు దర్శకులు తనికెళ్ళ భరణి పేర్కొన్నారు. ఒంటారియో తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెనడాలోని నగరం గ్రాండ్ సినిమా బాంకెట్ సమావేశ మందిరంలో “సంగీతం- పద్యం- సాహిత్యం” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం లిటిల్ మ్యుసిషన్స్ అకాడమీ చిన్నారులు ఆలపించిన భక్తి పాటలు భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నటుడు భరణి మాట్లాడుతూ కెనడాలోని తెలుగు వారందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉన్నదని శ్రీ సీతారామ సేవా మందిర నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు ఈ సందర్భంగా తనికెళ్ల భరణిని దుశ్శాలువలు పూల దండలు, వెండి కిరీటంతో సత్కరించి “కళా కిరీటి” బిరుదును ప్రధానం చేశారు. భరణి స్వయంగా రచించిన ‘ఆటగదరా శివ’, ‘నాలోన శివుడు కలడు’ వంటి శివ తత్వాలు ఆలపించి ప్రేక్షకులను పరవసులను గావించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్ నీలా, ఇజ్జడ శ్రీని పాల్గొన్నారు.

# ఫుడ్ సైన్స్ కళాశాల ఆచార్యునికి ఉత్తమ అవార్డు




**బాపట్ల జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల డాక్టర్ ఎన్టీయార్ ఆహార సాంకేతిక కళాశాల ఉప ఆచార్యులు డాక్టర్ విమలా బీర ఉత్తమ ఆచార్యులుగా అవార్డు అందుకున్నారు. బుధవారం బాపట్ల ఆచార్య ఎస్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాల 56 వ స్నాతకోత్సవం సందర్భంగా ఈ అవార్డు ను ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ,ఐ సి ఎం అర్ డైరక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విమలా బీర మాట్లాడుతూ నా 10 సంవత్సరాల టీచింగ్ కెరీర్ లో సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ మెరిటోరియస్ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు విమలా బీర ను అభినందించారు.

# ఎంపీపీ కుటుంబాన్ని ఘనంగా సన్మానించిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్



**మైలవరం, జూన్ 19: (ఆంధ్రపత్రిక):** ఈనెల 20, 21 తేదీలలో ఢిల్లీలోని నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేశన్ నందు జరిగే ట్రైనింగ్ నీడ్ అసిస్టెంట్ శిక్షణ తరగతులకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న, దుర్గాప్రసాద్ లను వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఇలాంటి అరుదైన అవకాశం కొంతమందికే దక్కుతుందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కంకణం కట్టుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, అనితరసాధ్యుడు నారా చంద్రబాబు నాయుడు జోత్స్న ను ఎంపిక చేయటం శుభ పరిణామం అన్నారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన మేధావుల సమక్షంలో జరిగే ఈ శిక్షణా కార్యక్రమం రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని అక్కడ జరిగే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని మన రాష్ట్రంలో కూడా ఉపయోగకరంగా ఉండే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీపీ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మైలవరం, జూన్ 19: (ఆంధ్రపత్రిక):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ ఏ.ఐ.సి.సి అధ్యక్షులు రాహుల్ గాంధీ 54వ జన్మదినం సందర్భంగా బుధవారం మైలవరం నియోజకవర్గం, మైలవరం పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ నందు కాగ్రెస్ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం డి.సి.సి ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి చేజిక్కుచుకని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తు ప్రజలపై అనేక భారలను మోపుతుందని ఆరోపించారు. ఇప్పటి వరకు ఒక్క ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేయ్యని బీజేపి ప్రభుత్వం కాంగ్రెస్ హాయాంలో ఏర్పాటైన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను వారికి సంబందించిన వారికి అప్పగించి ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకొని త్వరలోనే రాహుల్ గాంధీ ప్రధాని అవుతానిర ధీమా వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్1 కాంగ్రెస్ అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, డి.సి.సి కార్యదర్శి మసనం సుధాకర్, టౌన్ ప్రెసిడెంట్ అన్నవరపు దుర్గరావు, సీనియర్ నాయకులు బండి చంటి (పొందుగల), అడ్డగిరి ముసలయ్య, ప్రతాప్ రెడ్డి, శీలం వెంకటేశ్వర రెడ్డి, ఆటో యూనియన్ వర్కర్స్ తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఐఎంఏ నాయకుల శుభాకాంక్షలు

## నోట్ పుస్తకాలు అందజేసి అభినందించిన వైద్యులు



**గుడివాడ ,జూన్ 19: (ఆంధ్రపత్రిక):** గుడివాడలో వైద్యరంగ అభివృద్ధికి ప్రైవేటు వైద్యులు తమ వంతు సహకారం అందించాలి. సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పెద్దలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐఎంఈ అధ్యక్షుడు డాక్టర్ పాలడుగు వెంకట్రావు, ఉపాధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్, నాయకులు డాక్టర్ కొనుకొల్లు శ్రీనివాస్, డాక్టర్ ఉండవల్లి సురేష్ కుమార్.... రాముకు నోటు పుస్తకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఐఎంఏ పెద్దలతో ఎమ్మెల్యే రాము కొద్దిసేపు ముచ్చటించారు. గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వైద్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా గుడివాడలో వైద్య రంగా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము ఐఎంఏ నాయ కులకు సూచించారు. అనంతరం ఈనెల 22వ తేదీన ప్రారంభించే ‘సపోర్టింగ్ స్కాలర్స్’ సంస్థ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొ నాల్సిందిగా డాక్టర్ పొట్లూరి వంశీ ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపే 9,10 తరగతులకు చెందిన మొదటి పదిమంది విద్యార్థులకు ‘సపోర్టింగ్ స్కాలర్స్’ సంస్థ ద్వారా స్కాలర్షిప్ లను అందించడమే కాక..... ఉపాధ్యా యులకు ద్రోణాచార్య అవార్డులను కూడా అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తమ సంస్థ ద్వారా కృషి చేస్తామని పొట్లూరు వంశీ ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. మంచి లక్ష్యం తో ఏర్పాటు చేస్తున్న సపోర్టింగ్ స్కాలర్స్ సంస్థ ద్వారా పదిమ ందికి మంచి చేస్తూ.. మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తూ.... సంస్థను ఏర్పాటు చేసిన డాక్టర్ పొట్లూరి వంశీని ఎమ్మెల్యే రాము అభినందించారు.

# రైతులకు సంపూర్ణంగా నీటిని అందించే ఏర్పాటు చేస్తానని వెల్లడిపరిచిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్



**కోడూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక):** అవనిగడ్డ నియోజకవర్గం నెల కొన్న సంక్లిష్ట పరిస్థితిలో రైతులకు ప్రణాళికతో సాగునీరు అంది స్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధ వారం అవనిగడ్డలో బుద్ధప్రసాద్ తన స్వగృహంలో ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ టీ.జె.హెచ్ ప్రసాద్, ఈఈ పీవీఆర్ కృష్ణారావు, ఆర్.సీ డీఈ భానుబాబు, మచిలీపట్నం డీఈఈ మురలీకృష్ణ, డీఈఈ రావెళ్ళ రవి కిరణ్, డ్రైనేజీ శాఖ ఇంచార్జి డీఈఈ వెంకటేశ్వరరావు, జేఈలతో నియోజకవర్గ సాగునీటి వనరుల పరిస్థితి, నిధుల లభ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థలను నిర్లక్ష్యం చేయటంతో పాటు ఎన్నికల ముందు వేసవిలో చేయించాల్సిన పనులకు నిధులు కేటాయించకుండా ఎన్నికల కోడ్ సాకుతో నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితి, ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ అంశంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా ఆలోచిస్తున్నారని తెలిపారు. రెండు మూడు రోజుల్లో జిల్లాలో పరిస్థితి గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. గతంలో 2002లో కొద్దిపాటి సాగునీరు మాత్రమే ఉన్నా అప్పట్లో ఇరిగేషన్, పోలీస్, రెవిన్యూ అధికారులతో కాలువలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రత్యేక గస్తీ ద్వారా రైతులందరికి సాగునీరు అందేలా చేశామన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో.. నిరంతర పర్యవేక్షణతో సాగునీరు అందిస్తామన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రాజెక్టులలో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని అన్నారు. కృష్ణానదిలో ఇంతవరకు నీటి ప్రవాహం ఎక్కడా లేదని అన్నారు. పులిచింతల ప్రాజెక్టులో డెడ్ స్టోరేజి కంటే తక్కువ నీరు 0.4 టిఎంసి ల నీరు మాత్రమే ఉందని, ప్రకాశం బ్యారేజీలో త్రాగునీటి కోసం నిల్వ ఉంచిన 2 టీఎంసీ ల నీరు మాత్రమే ఉందని తెలిపారు. గోదావరి నదిలో నీటిమట్టం పెరిగితే పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టా కు సాగునీరు అందిస్తామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు కూడా ఈ ఏడాది బాగానే ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పినట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

# ఆపదలో ఉండే వారికి అండగా నిలుస్తాం




**బాపట్ల జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** ఆపదలో ఉండే వారికి తమ స్నేహితులమంతా అండగా నిలిచి ధైర్యాన్ని నింపుతామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం కు చెందిన బ్లేస్సి అనే చిన్నారికి వెన్నుముక పక్కకు జరగడంతో వైద్యశాలలో మెరుగైన చికిత్స కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని క్షతగాత్రురాలు కు బుధవారం ఆర్గనైజేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ ద్వారా వివిధ రకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ప్రతి నెల ఇరువురికి సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నేరుగా బాధితులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని వివరించారు. ఈ సహాయం చేసిన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, ట్రెజరర్ సువర్ణరాజు, సభ్యులు కందుల శ్రీకాంత్, సుభాని, చెల్లి అశోక్ కుమార్ ఉన్నారు

# 130కి పైగా ప్రాంతాల్లో అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు

**విశాఖపట్నం,జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్ప త్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. ‘4-స్టెప్ నాణ్యతా తనిఖీ‘ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హెూషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తు న్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు.

భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా జ్యేష్టాభిషేకం ప్రారంభం







**తిరుమల, జూన్ 19 ( ఆంధ్రపత్రిక ):** తిరుమల శ్రీవారి ఆలయంలో జ్యేష్టాభిషేకం బుధవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. జ్యేష్టమాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేట్లుగా ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహిస్తారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనములైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు 1990వ సంవత్సరంలో ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో ఉన్న కల్యాణమండపంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం బుత్వికులు శాంతిహోమం నిర్వహించారు. శతకలశ ప్రతిష్ఠ ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ ఆవాహన, కంకణ ప్రతిష్ఠ అనంతరం స్వామి, అమ్మవార్లకు అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం చేసి కంకణధారణ చేశారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుష సూక్తం, నీలా సూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేపట్టారు.

**వజ్ర కవచంలో స్వామివారు దర్శనం..... :**

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వజ్రకవచాన్ని అలంకరించారు. సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులు వజ్రకవచంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఇదిలా ఉండగా గురువారం ముత్యపుకవచంతో, శుక్రవారం స్వర్ణకవచంతో స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఇఓ జె శ్యామల రావు దంపతులు, ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెన్నా సాంబశివారెడ్డికి సముచిత స్థానం కల్పించాలి



**గుంటూరు, జూన్ 19( ఆంధ్రపత్రిక ):** పార్టీ కోసం సర్వస్వం కోల్పోయిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డికి నూతన ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అక్కల వెంకటరామిరెడ్డి కోరారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా పెదకూరపాడు నియోజక వర్గం పేరు చెప్పగానే వినిపించే నేత వెన్నా సాంబశివారెడ్డి అని మూడు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తూ రెండు పర్యాయములు ఎన్టీఆర్, చంద్రబాబు ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫారం ఇచ్చి పోటీ చేసిన వేన్నా సాంబశివరెడ్డి అతి తక్కువ మెజార్టీతో గెలుపుకు దూరమయ్యారన్నారు. అయినప్పటికీ పార్టీ పై, చంద్రబాబు నాయుడు పై మక్కువతో టిడిపి ని వీడని నేత వెన్నా అన్నారు.టిడిపికి అండగా నిలబడినందుకు నక్సలైట్లు పగబట్టి వెన్నా బంధువులు ఆరుగురుని హతమార్చారన్నారు. బెల్లంకొండ లోని వెన్నా సినిమా హాలును ధ్వంసం చేసి ఆర్థికంగా, మానసికంగా నష్టపరిచినా ధైర్యంగా నిలబడిన నేత అన్నారు. అలాగే రాజకీయ ప్రత్యర్థులు ఒకేరోజు ఇద్దరు అన్న లను హతమార్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా దివంగత సిఎం వైయస్సార్ హయాంలో, వైసీపీ జగన్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినా వెన్నా లొంగలేదన్నారు. అలాంటి నేతకు పార్టీ 2019 ఎలక్షన్ కు రెండు నెలలు ముందుగా గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ గా నియమించడం జరిగింది వెంటనే ఎలక్షన్ కోడ్ రావటంతో ఏ ఉపయోగం లేకుండా పోయిందన్నారు. నిబద్ధతగల వెన్నాకు పార్టీ అండగా నిలబడి మరలా గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ గా కొనసాగించి వెన్న కు పార్టీ అండగా నిలబడాలని కోరారు.సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె మస్తాన్ షరీఫ్,జిల్లా బీసీ నాయకులు కొండయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వర్ల వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు అక్కల సుబ్బారెడ్డి, నెల్లూరి రామారావు, బలరామిరెడ్డి ఎల్ఐసి వలి తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాదం నాణ్యతను మరింత మెరుగుపరచండి

## - టీటీడీ ఇఓ శ్యామలరావు



**తిరుమల, జూన్ 19 ( ఆంధ్రపత్రిక ):** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఇఓ జె శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం కార్యకలాపాలను బుధవారం ఇఓ సమీక్షించారు. టీటీడీలోని ప్రతి విభాగం పని తీరుపై తెలుసుకోవడంలో భాగంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మంలతో కలిసి అన్నప్రసాద విభాగాన్ని సంబంధిత అధికారులతో కలసి ఇఓ సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్(ఎంటీవీఏసీ), విక్యూసీలోని అక్షయ కిచెన్, పీఏసీ 2తో పాటు, ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథి గృహం సహా తిరుమలలో అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలను ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి, తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలని అన్నప్రసాదం, ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కాగా తిరుమల, తిరుపతిలతో కలిపి రోజుకు సగటున తిరుమలలో 1.92 లక్షల మంది అన్నప్రసాదం స్వీకరిస్తుండగా వీరిలో తిరుమలలో దాదాపు 1.75 లక్షలు, తిరుపతిలో 17 వేలు, వారాంతాల్లో తిరుమలలో రమారమి 1.95 లక్షలు, తిరుపతిలో 19 వేలతో కలిపి సుమారు 2.14 లక్షల మందికి అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. కాగా ఒక రోజున అన్నప్రసాదం కోసం అవుతున్న ఖర్చు దాదాపు రూ.38 లక్షలుగా ఉంది. ఈ సందర్భంగా కూరగాయల దాతలు, ఒకరోజు విరాళం పథకం తదితర అంశాలపై కూడా ఈఓ సమీక్షించారు. అనంతరం భక్తులకు అందజేస్తున్న మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే స్థలంలో ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని అధికారులకు ఇఓ సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. తిరుమల, తిరుపతిలలో పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచడం, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా దశాబ్దాల నాటి యంత్రాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా అమలు చేసేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఇఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ రాజేంద్ర, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ జిఎల్ఎన్ శాస్త్రి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ధర్మవరం



**డోన్, జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బుధవారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి లు కలిసి అభినందనలు తెలిపారు. అమరావతిలోని మంగళగిరిలో మంత్రి బీసీ ,ధర్మవరం సుబ్బారెడ్డి కలిసి ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి వినతి పత్రాల ద్వారా వెళ్లినట్లు తెలిసింది.

# కాణిపాకంలో జనసేన నాయకుల పూజలు



**ఐరాల,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** చిత్తూరు జిల్లా ఐరాల మండలం నందున కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారికి జనసేన నాయకులు పూజలు చేశారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టారు అని సందర్భంగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో జనసేన నాయకులు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. రాజ్ కుమార్, మహేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈయనకు అప్పగించిన శాఖల ద్వారా రాష్ట్రానికి మేలు చేకూరుతుందని చెప్పారు .ఇందుకోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం బాధ్యతలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో చైతన్య ,చంద్ర, తేజ, ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి జీవం పోసిన పవన్ కల్యాణ్ సంతకం

**వ్యవస్థలో మార్పు తీసుకురావాలని పవన్ కల్యాణ్ కష్టం ఫలించింది-అధికారంలో పవన్ కల్యాణ్ భాగస్వామ్యం కావాలన్న కోట్లాది అభిమానుల కల నెరవేరింది- తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి సీట్లు పంచుతూ వేడుకలు నిర్వహించిన జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి.**



**గుంటూర్ , జూన్ 19( ఆంధ్రపత్రిక ):** గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్ని కునారిల్లిపోయి ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో చిక్కుకున్న తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రం ఊపిరిపీల్చుకుందని, నీతీ నిజాయితీ నిబద్ధత కలిగిన జనసేనాని ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతల స్వీకరణా సంతకంతో ప్రజాస్వామ్యం మరలా జీవం పోసుకుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం సచివాలయంలో పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఈ రోజు పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గుంటూరు కలక్టరేట్ ఆవరణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డగా తెలుగుతల్లి కన్నబిడ్డగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన పవన్ కల్యాణ్ ని చూసి పులకించని తెలుగువాని హృదయం ఉండదన్నారు. సమాజం గురించి, దేశం గురించి , తెలుగుప్రజల గురించి ప్రతీక్షణం పరితపించే పవన్ కల్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ప్రపంచంలో ఉన్న తెలుగుప్రజలందరికి గర్వకారణమని కొనియాడారు. కులమతప్రాంత విభేదాలతో, అవినీతి, అక్రమాలతో కలుషితమైన నేటి రాజకీయాల్లో పవన్ కల్యాణ్ లాంటి నిజాయితీ పరులు రాష్ట్ర పగ్గాల్లో భాగస్వామ్యం అవ్వటం శుభపరిణామన్నారు. వ్యవస్థలో మార్పు తీసుకురావాలని రెండు దశాబ్దాలుగా పోరాడుతున్న పవన్ కల్యాణ్ శ్రమ ఈ రోజుతో ఫలించిందన్నారు. పవన్ కల్యాణ్ అధికారంలోకి రావాలంటూ కోరుకున్న కోట్లాది హృదయాల ఆశ నెరవేరడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమయం కోసం కొన్ని కోట్ల కళ్ళు ఎదురుచూసాయని, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ సంతకం చేస్తున్న దృశ్యాలను చూసినప్పుడు కళ్ళు చెమర్చని వారు లేరంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అణగారిన వారికి ఆశాజ్యోతిలా పవన్ కల్యాణ్ కనిపిస్తున్నాడంటూ పేర్కొన్నారు. పారదర్శక పాలనకు, జవాబుదారీ పాలనకు పవన్ కల్యాణ్ స్ఫూర్తి దాయకంగా నిలుస్తారన్నారు. పెద్దన్నగా మోదీ, విజనరీ చంద్రబాబు నాయుడు, ప్రజా వారియర్ పవన్ కల్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్య సుపరిపాలనను చూడబోతున్నామని ఆళ్ళ హరి అన్నారు. కూటమి నేతలు సయ్యద్ షర్ఫుద్దీన్, బండారు రవీంద్ర, గద్దం రోశయ్య సయ్యద్ చాంద్, బాలకృష్ణ, యస్ యమ్ సుభాని, నంది సరస్వతి, జూపూడి భవాని, వినయ్, మిద్దె నాగరాజు , రషీద్, చింతకాయల సాయి , కోలా మల్లి, పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి మెరుగయిన విద్యను అందించటమే చంద్రబాబు నాయుడు లక్ష్యం

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు , జూన్ 19( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగయిన విద్యను అందించటమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 35వ డివిజన్ పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్, 44వ డివిజన్ ఓరియంటల్ హై స్కూల్లోని విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఉచితంగా కేటాయించిన స్కూల్ బ్యాగులు,పుస్తకాలు, యూనిఫామ్,షూస్ ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి విచ్చేసి, విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఆకర్షితులు అయి విధముగా విద్యాప్రమాణాలను ఉపాధ్యాయులు పెంచాలని మాధవి కోరారు. ఇప్పుడు చంద్రబాబు చదువుకునే విద్యార్థుల కోసం ఇంటిలో ఎంతమంది ఉంటే అంత మందికి తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ 15000/- ఇవ్వనున్నట్లు త్వరలో దీనిని అమలు చేయబోతున్నామని గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, ఈరంటి వర ప్రసాద్, నారాదాసు ప్రసాద్,జెట్టి బాబు, యర్రాకుల శ్రీను, కన్నసాని బాజీ పాల్గొన్నారు.

# బాపట్ల టి.ఎస్.ఎన్ మార్ట్‌లో కాలం చెందిన తిరుబండారాలు విక్రయం






**బాపట్ల ,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** బాపట్ల పట్టణంలోని టీఎస్ఎన్ మార్టులో కాలం చెందిన తిరుబండారాలు స్వీట్లు విక్రయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. బుధవారం ఒక వినియోగదారుడు సోను పాపిడి ప్యాకెట్ కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి తినబోతుండగా, అది దుర్వాసన వెదజల్లుతూ గట్టిగా ఉండటంతో అనుమానం వచ్చి ఎక్స్పైరీ డేట్ చూశారు. అప్పటికే ఆ సోను పాపిడి కాలం చెల్లినట్లు డేటు నిర్ధారించుకొని సదురు టీఎస్ ఎన్ మార్ట్ యాజమాన్య దృష్టికి తీసుకువెళ్లారు. మేము ఎప్పటికప్పుడు ఎక్స్పైరీ డేట్లు చెక్ చేస్తాము ఇది పొరపాటు జరిగిందని సమాధానం వచ్చినట్లు బాధితుడు తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న బాపట్ల ఫుడ్ సేఫ్టీ అధికారి దేవరాజు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ కాలం చెందిన తిరుబండారాలు విక్రయాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ని ఘనంగా సన్మానించిన జయపురం వాస్తవ్యులు



**కోడూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక):** అవనిగడ్డ నియోజకవర్గంలో జగిన సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన శ్రీ మండలి బుద్ధప్రసాద్ ని జయపురం గ్రామం పంచాయతీ తరుపున రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి పాలడుగు ఆనందరావు, సర్పంచ్ పాలడుగు భార్గవి, ఉప సర్పంచ్ గొరిముచ్చు గంగా ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో జయపురం పంచాయతీవార్డు మెంబర్లు సజ్జా శ్రీ లక్ష్మి,గొర్రెపాటి పార్వతి, గద్దె రమేష్, మద్దాల మాణిక్యాలరావు, యంగ్రపాటి మల్లేశ్వరరావు మరియు మాజీ సర్పంచ్ వేమూరి ప్రభాకర రావు ఇతర గ్రామ ప్రముఖులు కలసి పాల్గొని అభినందనలు తెలియచేయటం జరిగింది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మైలవరం, జూన్ 19: (ఆంధ్రపత్రిక):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండపల్లి కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నరేంద్రమోడీ కీ పోటీగా నిలిచిన నాయకుడు ఎవరైనా వున్నారు అంటే అది రాహుల్ గాంధీ యే అని ప్రజలు గుర్తించారన్నారు. బీజేపీకి 400సీట్లు వస్తాయని మోడీ అసత్య ప్రచారం చేస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ మరియు జాతీయ మీడియాని తన చెప్పు చేతల్లో పెట్టుకొని రాహుల్ ను, కాంగ్రెస్ పార్టీ ని ఇండియా కూటమి పార్టీ అభ్యర్థులను ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా ఎన్డీఏ స్వల్ప మెజారిటీ తో అధికారాన్ని చేజిక్కించుకుందని అన్నారు. అది ఎన్డీఏ గెలుపు కానే కాదని నైతికంగా బీజేపీ కూటమి ఓడిపో యారని రాహుల్ గెలి చారని అన్నారు. ఈ సం కీర్ణ ప్రభుత్వం మున్నాళ్ళ ముచ్చటే అని అన్నారు. రాహుల్ భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్ర తో దేశం లో ఉన్న రాజకీయ క్లిష్ట పరిస్థితులను మరియు ప్రజలు పడుతున్న బాధ లను తెలుసుకుంటూ వేల కి.మీ పైగా పాదయాత్ర మరియు బస్సు యాత్ర చేసిన సంగతి దేశ ప్రజలకు తెలిసినదే అని అన్నారు. రాహుల్ ప్రజల మనిషి అని అన్నారు. బి.జె.పి తన రాజకీయ ప్రయోజనాల కోసం కార్పొరేట్ శక్తులకు మరియు వారి ఆర్థిక మిత్రులకు అండగా ఉంటూ దేశాన్ని దోచుకు తింటున్నారని అన్నారు. ఇక వాళ్ళు పప్పులు ఉడకవని, త్వరలో ప్రతిపక్ష నేతగా వారిని సభలో, బయట అడ్డుకుంటూ ప్రజలకు అండగా ఉంటారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొద్దికాలం వుండే ఈ కేంద్ర ప్రభుత్వం నుండి రాష్టానికి కావలసిన నిధులను మరియు ప్రత్యేకహోదాని త్వరగా సాధించుకొని ఈ రాష్టాన్ని కాపాడాలని బొర్రా కిరణ్ అన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ అవసరం ఈ దేశానికి ఎంతైనా ఉందని ఆయన ప్రధాన మంత్రి ఐతేనె దేశం బాగుపడుద్ది అని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ ల కుటంబం నుంచి వచ్చిన రాహుల్ కు మోడీ, అమిత్ షా ల దొంగ రాజకీయాలు చేయటం తెలియదు, ,చేతకాదని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసు దాసు, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, అక్కల నాగేంద్ర ప్రసాద్, చెరుకు ఆనందరావు, వై. కోటేశ్వరరావు, ఎం. లింగరాజు, గోరె సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం

## -రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి



**గూడూరు,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా , వాహనాలు నడిపిన , ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా నడపడం ప్రజలకు అసౌకర్యం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం గూడూరు రూరల్ పరిధిలోని పంబలేరు బ్రిడ్జి సమీపంలో ఉన్న వైన్ షాప్ పరిసరాలను స్థానికుల సాయంతో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవకతవకలపై విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంపై మంగళవారం సమీక్షించానని , టీడీపీ ప్రభుత్వ హయంలో 2 లక్షలు నుంచి 2.50 వేలు వుంటే వాటిని వైసీపీ ప్రభుత్వం 1.80 వేలకు తగ్గించారని ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్యలో 4.43 లక్షలు ఇళ్లను పూర్తి చేయకుండా ఉంచేశారని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం పూర్తి చేయాల్సిన పెండింగ్ ఇళ్లను తాము పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. లే అవుట్‌లు గత ప్రభుత్వంలో నిర్మాణానికి అనుగుణంగా లేని ప్లేస్‌లో ఇచ్చారని, వెస్ట్ బెంగాల్‌లో 48.5 లక్షల ఇల్లు కట్టారని, నిధులు నిర్దేశిరచిన పనికి కాకుండా వేరే పనులకు వాడారని మంత్రి కొలుసు పార్థ సారథి ఆరోపించారు. ఇక్కడ కేంద్ర నిధులు దుర్వినియోగం అయినట్లు తేలిందన్నారు. లాండ్ తీసుకున్నప్పుడు నిర్మాణాలకు అనువుగా వుందా లేదా అన్నది చూడలేదని, డిపార్టుమెంట్‌లో ఏ అవకతవకలు జరిగినా విచారణ చేయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గతంలో రాష్ట్రంలో హౌసింగ్ జరుగుతున్న తీరుపై కేంద్రం అసహనం వ్యక్తం చేసినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలే దన్నారు. జగనన్న కాలనీ పేరు మార్పుపై చర్చిస్తామని మంత్రి కొలుసు పార్థ సారథి పేర్కొన్నారు.

# వెలుగులోకి వైసిపి అవినీతి?

**అమరావతి,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడు తున్నా యి.రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకున్న తీరు నివ్వెరపరుస్తోంది. వైకాపా కోసం పని చేసిన కొన్ని వేల మందికి ప్రభుత్వం నుంచి లక్షల్లో జీతాలు అందాయి. ప్రభుత్వ పెద్దల సిఫార్సులతో ఈ ప్రగతి, ఆర్టీజీ విభాగాల్లో పెద్దఎత్తున నియామకాలు జరిగాయి. ఏపీ డిజిటల్ కార్పొరేషన్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో వైకాపాకు అనుకూలంగా పని చేసే వ్యక్తులు.. ఉద్యోగులుగా చోటు సంపాదించారు. వీరిలో చాలా మంది అసలు ఆఫీసుకే వెళ్లలేదు. అయినా ఠంచనుగా వైకాపా సర్కారు వీరికి జీతాలు చెల్లించింది. వారంతా వైకాపా సోషల్ మీడియా కోసం పనిచేస్తూ కాలం గడిపారు. కొన్ని చోట్ల అసలు ఉద్యోగులే లేకుండా జీతాలు డ్రా చేసినట్లు తెలుస్తోంది. తప్పుడు రిపోర్టులు, రికార్డులతో కార్పొరేషన్ నుంచి జీతాలు స్వాహా చేసినట్లు సమాచారం. సొమ్ము దోచిపెట్టేందుకు జగన్ సర్కారు ఏకంగా ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం. నాటి అక్రమ నియామకాలు, చెల్లింపుల వివరాలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఎక్కడెక్కడో ఉన్నవారి పేర్ల మీద జీతాలు ఇవ్వడంపై వివరాలను సేకరిస్తోంది. పలు శాఖల్లో పొరుగుసేవల పేరిట జరిగిన అక్రమాలపై నివేదికలు సిద్ధం చేస్తోంది. మొత్తం వ్యవహారంపై లోతుగా దర్యాప్తు నిర్వహిస్తోంది.

# 24న ఎపి కేబినేట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

కేబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21న సాయంత్రం 4 గంటల్లోపు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో సీఎం సంతకాలు చేసిన డీఎస్సీ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు వంటి నిర్ణయాలను ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, నూతన మంత్రులు ఒక్కొక్కరుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. సచివాలయాల్లో తమకు కేటాయించిన బ్లాకుల్లో బాధ్యతలు స్వీకరిస్తున్నారు. బుధవారం డిప్యూటీ సీఎం, మంత్రిగా జనసేనాని పవన్ కల్యాణ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల అనంతరం బాధ్యతలు చేపట్టగా.. వారికి నేతలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అలాగే, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తొలి సంతకం చేశారు. అనంతరం దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అటు, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ నెల 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 21, 22 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి. ఈ క్రమంలో ప్రొటెం స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరిస్తారు. ఈ మేరకు ఆయనకు ఏపీ శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఫోన్ చేసి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాలని కోరారు. ప్రొటెం స్పీకర్‌గా గురువారం ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ నెల 21న ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. కాగా, స్పీకర్ పదవికి టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరు ఖరారైనట్లు సమాచారం.

# లోక్‌సభ స్పీకర్ ఎవరు..?

**న్యూఢిల్లీ,జూన్19 :** లోక్‌సభ స్పీకర్ సీటుపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ సారి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సీట్లు బీజేపీకి సొంతంగా రాకపోవడంతో? లోక్‌సభ అధ్యక్ష పదవిపై రాజకీయం నడుస్తోంది.సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. ఈసారి స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలన్న డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. ఒకవేళ అలా ఇవ్వకుంటే, స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండ్‌ను గట్టిగా వినిపిస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అన్న చర్చ ఊపందుకుంది. ఇక ఈ నేపథ్యంలోనే ఎన్డీయే కూటమి నేతలు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి, ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హ్యాట్రిక్ విజయం సాధించిన నరేంద్ర మోదీ.. మూడోసారి భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు సైతం పూర్తి అయ్యింది. దీంతో ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ పదవిపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

ఆధారాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టుకు తెలిపింది. అరెస్టుకు ముందే ఆధారాలు సేకరించినట్లుగా పేర్కొంది. కేజ్రీవాల్ పీఎంఎల్ఏ కింద దాఖలు చేసిన ఛార్జిషీట్లలో ఆయన పేరు లేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదించారు. సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో సైతం కేజ్రీవాల్‌ను నిందితుడిగా పేర్కొన లేదన్నారు. కేజ్రీవాల్ కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేయవచ్చని మే 10న సుప్రీంకోర్టు ఆదేశాల్లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో కేజ్రీవాల్ అరెస్టు సమయం వెనుక దురుద్దేశం ఉందన్నారు.

# 21న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

21 రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. 21న జరిగే తెలంగాణ మంత్రిమండలి భేటీలో ముఖ్య అంశంగా రుణమాఫీ ఉంటుందని అంటున్నారు. ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఎవరెవరికి రుణమాఫీ చేయాలి, నిధుల సమీకరణకు ఏం చేయాలనే విషయంపై కూలంకుశంగా చర్చించనున్నారు. జులై 17 రుణమాఫీ పక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. జులై నుంచే వ్యవసాయ పనులు ఊపందుకోనున్నాయని అప్పటి నుంచి రుణాలు మాఫీ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారట. జులై మధ్యలో రుణమాఫీ పక్రియను ప్రారంభించి.. ఆగస్టు 15 కల్లా పూర్తి చేయనున్నారు. పీఎం కిసాన్ పథకంలో ఉన్న రూల్స్ ప్రకారమే మొత్తం మూడు విడతల్లో అప్పులు తీర్చేయనున్నారని టాక్. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ప్రజాప్రతినిధులు, ఐటీ కడుతున్న వాళ్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇప్పుడు రుణమాఫీ కూడా వారి వచ్చే ఛాన్స్ లేదంటున్నారు.

# రేషన్ సరుకుల్లో నాణ్యతా లోపం

(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ మండిపడ్డారు. ప్రజలకు ఇలాంటి ఆహార పదార్థాలు పంపిణీ చేస్తారా అంటూ తీవ్రంగా మండిపడ్డారు. గొల్లపూడి మండల్ లెవల్ స్టాక్ పాయింట్‌ను పౌరసరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట గోడౌన్‌లో సరకులు, వాటి రికార్డుల జాబితాలను మంత్రి మనోహర్ పరిశీలించారు. పంచదార, నూనె అరకిలో ప్యాకెట్లను తూకం పెట్టించగా.. ప్రతి ప్యాకెట్‌లో 20నుంచి 50 గ్రాముల వరకు తక్కువగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిలో కంది పప్పు ప్యాకెట్ కూడా 50గ్రాములు తక్కువగా ఉన్నట్లు గుర్తించిన మంత్రి అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు పంపిణీ చేసే సరకుల నాణ్యత లోపంపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తినేం దుకు ఇచ్చే ఆహార పదార్థాలు ఇంత ఘోరంగా ఉన్నాయా అంటూ అధికారులను ప్రశ్నించారు. వీటిని వెనక్కి పంపించకుండా ఎలా పంపిణీ చేస్తున్నారంటూ మంత్రి మనోహర్ మండిపడ్డారు. సరకు మొత్తాన్ని వెంటనే వెనక్కి పంపించాలని ఆదేశించారు. నాణ్యమైన సరకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ప్యాకింగ్ చేసే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు, పిల్లలకు పంపిణీ చేసే వాటిలో కూడా కోత పెట్టడంపై అధికారులను అక్కడే నిలదీశారు. దీనిపై వెంటనే విచారణ చేసి నివేదిక ఇవ్వాలని మంత్రి నాదెండ్ల అధికారులను ఆదేశించారు.

# సమాజానికి వ్యవసాయం అవసరం..

(మొదటిపేజీ తరువాయి)

ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ హిమాన్షు పాఠక్, సెక్రటరీ డీ ఏ అర్ యూ డైరెక్టర్ జనరల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పాల్గొన్నారు. ఉపకులపతి ఆర్. శారద జయలక్ష్మి దేవి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ స్నాతకోత్సవంలో 1576 విద్యార్థులు 1319 అండర్ గ్రాడ్యుయేట్, 193 పోస్ట్ గ్రాడ్యుయేట్, తో సహా 64 పి.హెచ్డి డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. వీరిలో 895 ప్రత్యక్షంగా 681 పరోక్షంగా అందజేశారు. 1964లో విశ్వవిద్యాలయం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు , 35245 అండర్ గ్రాడ్యుయేట్లు 11446 పోస్ట్రాడ్యుయేట్లు (పిహెచ్డితో సహా) మొత్తం 46691 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.అగ్రికల్చరల్ సైన్సెస్లో అత్యుత్తమ పరిశోధనలకు గాను డాక్టర్ ఎం.వి. రెడ్డి జాతీయ అవార్డు2023 మరియు వి. రామచంద్రరావు జాతీయ పురస్కారం-2023 ను శరత్ కుమార్ ప్రధాన్, గౌరవ ఏ డీ జే , ఐ సీ ఏ అర్ న్యూఢిల్లీ వారికి ప్రధానం చేసారు. ఈ రెండు అవార్డులు ఒక్కరే కైవసం చేసుకున్నారు.ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్, ఎస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం నుండి డిగ్రీని సంపాదించడం నిజంగా గొప్ప అనుభూతి అన్నారు. డిగ్రీ సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు, 'అన్నాద్ భవన్తి భూతాని' అంటే 'అన్ని జీవరాశులు ఆహార ధాన్యాలతోనే జీవిస్తాయి' అని వరాహ పురాణంలో కూడా చెప్పబడింది. జనాభాను



పోషించడానికి ఏ సమాజానికైనా వ్యవసాయం అవసరం. "వ్యవసాయం తప్పు దోవ పట్టితే, మిగతా ఏదీ సరిగ్గా జరిగే అవకాశం ఉండదు" అని భారతరత్నుడా.. ఎం.ఎస్. స్వామినాథన్ అన్నారన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి ప్రగతిలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది.భారతదేశం ప్రపంచ వ్యవసాయానికి శక్తి కేంద్రంగా ఉంది. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాలు, పప్పులు సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తిచేస్తుంది. ప్రపంచంలోనే అత్యధిక పశువుసు కలిగి ఉన్న దేశంగా ఇండియా పేరు పొందింది.అలాగే గోధుమలు, బియ్యం పత్తి సాగులో ఎక్కువ విస్తీర్ణం ఉంది. బియ్యం, గోధుమలు, పత్తి, చెరకు, చేపలు, గొర్రెల ఉత్పత్తిలో ఇది రెండవ అతిపెద్దది. మనం జీవిస్తున్న ప్రపంచం మార్పుకు గురవుతోంది. వాతావరణ మార్పు వాతావరణ సరళిని మార్చేస్తోంది, జనాభా పెరుగుదల వనరులపై ఒత్తిడి పెడుతోంది. భౌగోళిక ఉద్రిక్తతలు ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలో పెట్టుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త తరహా వ్యవసాయ నిపుణులు అవసరం . జ్ఞానం, కొత్త ఆలోచనలు వ్యాపారాత్మక భావన కలిగిన వ్యక్తులు. వ్యవసాయ రంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. విభజిత భూముల నిర్వహణ నీటి కొరత. పంటల్లో పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ అవసరం. ఇక్కడ పట్టభద్రులైన గ్రాడ్యుయేట్స్ అందరు కీలక పాత్ర పోషించాలని పిలుపు ఇచ్చారు. ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని రైతు సేవలో 60 సంవత్సరాల విశిష్ట చరిత్ర కలిగి ఉంది. విశ్వవిద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యధిక సంఖ్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్షిప్లను పొందడం వివిధ పరీక్షలో విజయం పై ఎంతో గర్విస్తున్నాము అన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ కు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మొక్క ను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి అధికారులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, పూర్వ ఉపకులపతులు, ఆహ్వానితులు, 2022-23 లో పట్టభద్రులై డిగ్రీ సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లితండ్రులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# నలందా కొత్త క్యాంపస్ ప్రారంభం..

(మొదటిపేజీ తరువాయి)

వి.అర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు. ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాలయానికి అప్పట్లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్‌లను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా ప్రకటించింది.



# నేడు అమరావతికి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం నాడు రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించనున్నారు. తొలి పర్యటనగా నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం.. రెండో పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో పర్యటించ నున్నారు. ఉండవల్లిలో నాటి వైసీపీ ప్రభుత్వం కూల్చిన ప్రజావేదిక నుంచి రాజధాని పర్యటనను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తన రెండో పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో పర్యటించి నిర్మాణాల స్థితిగతులను పరిశీలించనున్నారు. గురువారం తన నివాసం నుండి ఉదయం 11 గంటలకు పర్యటనకు బయలుదేరుతారు. ఉండవల్లిలో నాటి ప్రభుత్వం కూల్చిన ప్రజావేదిక నుంచి సీఎం పర్యటనను ప్రారంభించనున్నారు. అనంతరం ఉద్దండరాయునిపాలెంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శిస్తారు. అక్కడి నుండి సీడ్ యాక్సిస్ రోడ్, ఆలిండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాల ను, ఇతర నిర్మాణాలను పరిశీలించనున్నారు. ఐకానిక్ భవనాల నిర్మాణాల కోసం నాడు పనులు మొదలు పెట్టిన సైట్ లను కూడా సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు. పర్యటన అనంతరం చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడుతారు. ప్రధానంగా 2015 అక్టోబర్ 22న



ఉద్దండరాయుని పాలెంలో రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని సందర్శించనున్నారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో రాజధాని నిర్మాణాలను నిలిపివేసి.. భవనాలను పడావుబెట్టారు. 70, 80 శాతం నిర్మాణం పూర్తిచేసుకున్న భవనాలను సైతం వైసీపీ ప్రభుత్వం వదిలేసింది. గతంలో ప్రతిపక్ష నేతగా రాజధాని పర్యటనకు వెళుతున్న చంద్రబాబును సైతం వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు గురువారం నాడు రాజధాని ప్రాంతంలో పర్యటించి.. నిర్మాణాల స్థితిగతులను పరిశీలించ నున్నారు. అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు.

# డిప్యూటి సిఎంగా పవన్ బాధ్యతలు

(మొదటిపేజీ తరువాయి)

డిప్యూటీ సీఎంతో పాటుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించిన అధికారిక పత్రాలపై ఆయన సంతకం చేశారు. దీంతో డీప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు స్వీకరించినట్టయింది.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ చేరుకున్న ఆయన క్యాంపు కార్యాలయంలోకి ఉప ముఖ్యమంత్రిగా తొలిసారి అడుగు పెట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. పలు శాఖల అధికారులతో పాటు పలువురు మంత్రి, పవన్ సోదరుడు నాగబాబు అభినందనలు తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులు, రోడ్లు నిర్మాణం, మంచినీటి ఎద్దడి నివారణ వంటి అంశాలపై ఐఏఎస్ అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పలు సూచనలు చేశారు.ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మూడు నెలల తర్వాత పనుల పురోగతిపై పునఃసమీక్ష చేస్తానన్నారు. ఈ మూడు నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హితవు పలికారు. డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.



విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారిక పత్రాలపై ఆయన సంతకం చేశారు. ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధుల మంజూరు, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రిగా తొలి సంతకాలు చేశారు. భాధ్యతల స్వీకరణ అనంతరం పవన్ కల్యాణ్ ఆయా శాఖలకు సంబంధించిన పనులను చకచకా ప్రారంభించారు. తన క్యాంపు ఆఫీసులో ఐఏఎస్ అధికారులతో ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పలు కీలక అంశాలపై చర్చించారు.

# గంజాయి, డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం..

(మొదటిపేజీ తరువాయి)

అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని అనిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం అమరావతి రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా వినియోగించడం జరుగుతున్నదని, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు ఒక టాస్కుఫోర్సును కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలు శాంతి భద్రత విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అటువంటి సమస్యలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని, ఆ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తామన్నారు. పోలీస్ శాఖ పరంగా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు, చాలా పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యలు అన్నింటినీ రాబోయే రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. తమ పార్టీ నాయకులు, ప్రతినిధుల కోసం కాకుండా ప్రజల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు ఎటువంటి రాజీ లేకుండా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా విచ్చలవిడిగా విమర్శించేలా, వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా పోస్టులు పెట్టడాన్ని ఏమాత్రము సహించబోమని ఆమె హెచ్చించారు. ఒక సామాన్య మధ్య తంగతి కుటుంబానికి చెందిన తనను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కొణిదల పవన్ కళ్యాణ్ ,కూటమి నాయకులు అందరికీ పాయక రావుపేట నియోజకవర్గం ప్రజలు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురతర భాద్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అమరావతి సచివాలయం రెండో బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లో ఆమెకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాధ్యతలు చేపట్టేందుకు రాష్ట్ర సచివా లయానికి విచ్చేసిన ఆమెకు వేదపండితులు పూర్ణకుంభంతోను, అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. డిజీపి హరీష్ కుమార్ గుప్తా, హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.విజయకుమార్, ఇంటెలిజెన్సు అదనపు డిజీ కుమార విశ్వజిత్, రైల్వేస్ డిజీ త్రిపాఠి ఉజాల, అడిషనల్ డిజీ ఎస్.బాగ్చీ, ఎపిఎస్పీ అదనపు డిజీ అతుల్ సింగ్, డిఐజీ రాహుల్ దేవ్ శర్మ, పోలీస్ పెర్సనల్ ఐజీ పి.వెంకటరామి రెడ్డి, ఎస్.ఇ.బి. ఐజీ రవి ప్రకాష్, ఎస్పీఎఫ్ ఐజీ త్రివిక్రమ్ వర్మ, ఏపీఎస్పీ డిఐజీ రాజకుమారి తదితర పోలీస్ అధికారులతో పాటు పలువురు అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

## హర్యానాలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

**చండీఘడ్,జూన్ 19 :** హర్యానా అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కిరణ్ చౌదరి, ఆమె కుమార్తె శృతి చౌదరి భారతీయ బుధవారం జనతా పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్.,హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ సమక్షంలో వారిద్దరు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

## ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**అమరావతి, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్‌లు బదిలీ అయ్యారు. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌లను జీఏడీకి అటాచ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే పూనం మాలకొండయ్య లాంటి వారిని కూడా జీఏడికి అటాచ్ చేశారు. గత జగన్ ప్రభుత్వంతో అంటకాగిన వారిని పక్కన పెట్టారు. ఈ క్రమంలో జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్ నియమితులయ్యారు. పోలవరం సహా పట్టిసీమ తదితర ప్రాజెక్టులకు ప్రాధాన్యం పెరిగిన క్రమంలో సాయిప్రసాద్‌కు బాధ్యతలు పెరగనున్నాయి. ఆయన సమర్థుడైన అధికారిగా పేరుంది. ఇకపోతే పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా శశిభూషణ్ కుమార్, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ ద్వివేది, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్ సింఘాల్, పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా సిద్ధార్థ్ జైన్ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా సౌరభ్‌గౌర్, నైపుణ్యాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా సౌరభ్‌గౌర్‌కు అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా కోన శశిధర్‌ను నియమిస్తూనే ఐటీ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా కోన శశిధర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉద్యాన, మత్స్యశాఖ సహకార విభాగాల కార్యదర్శిగా బాబు.ఎను నియమించారు. సీఆర్‌డీఏ కమిషనర్‌గా కాటమనేని భాస్కర్‌ను నియమిస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఢిల్లీలో ఎండలు భగభగలు

(మొదటిపేజీ తరువాయి)

72 గంటల్లో వడ దెబ్బతో 15 మంది మృతి చెందారు. ఢిల్లీలో 5, నోయిడాలో 10 మంది మరణించారు. ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా హస్పిటల్‌లో 12 మంది వెంటిలేటర్ సపోర్టతో చికిత్స పొందుతున్నారు. మరో 36 మంది వడదెబ్బతో చికిత్స పొందుతున్నారు.హీట్‌స్ట్రోక్ కేసుల్లో మరణాల రేటు దాదాపు 60-70 శాతం ఎక్కువుగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. రోగులలో చాలా మంది వలస కూలీలే ఉన్నట్లు తెలిపారు. అధికంగా 60 ఏళ్లు పైబడిన వారే ఉన్నట్లు పేర్కొన్నారు. హీట్‌స్ట్రోక్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.కాగా ఢిల్లీ వాసులు దాదాపు నెల రోజులుగా తీవ్ర ఎండ, వేడిగాలులలతో అల్లాడిపోతున్నారు. నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల మార్కును దాటాయి. హీట్?వేవ్స్ కారణంగా నార్త్ ఇండియా ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. వారం రోజులుగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానాతో పాటు పంజాబ్?లో వేడి గాలుల తీవ్రత పెరిగింది. ఉత్తరాఖండ్, బిహార్, జారండ్ లోనూ ఎండలు దంచికొడ్తున్నాయి.దేశ రాజధాని ఢిల్లీలో సగటున 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు వుతున్నట్టు ఐఎండీ అధికారులు తెలిపారు. మరోవైపు ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో రాబోయే 24 గంటలపాటు వేడిగాలులు కొనసాగే అవకాశం ఉందని, ఆ తర్వాత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# పదవీకాలం దిగ్విజయంగా నిర్వహించాలి

**గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపిన ఐక్య కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రావు**



**విజయవాడ ,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** ఇటీవల జరిగిన సాధార ణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున విజ యం సాధించి, ఉప ముఖ్య మంత్రి హోదాలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావ రణ, అటవీ, శాస్త్ర సాంకేతిక మంత్రి గా పదవి బాధ్యతలు స్వీకరించిన జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పదవీ కాలంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త మార్గాన్ని చూపాలని రాష్ట్ర ఐక్య కాపునాడు అధ్యక్షులు బేతు రామ్మోహన్రావు ఆకాంక్షిం చారు. పవన్ కళ్యాణ్ కు గ్రామాల పట్ల ఉన్న ఇష్టాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ శాఖలు కేటాయించడం ముదావాహమన్నారు.

గవర్నర్పేటలోని లోని క్యాంపు కార్యాల యంలో బుధవారం పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ కు లభించిన ఈ గౌరవం రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను, మరెన్నో అవమానాలను జయించి రాజకీయాల్లో నిలిచి గెలిచిన పవన్ కళ్యాణ్ వంటి ధీరోదాత్తుడు నేటి తరం రాజ కీయాల్లో లేదన్నారు. నిస్వార్థంగా రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే సంకల్పమే పవన్ కళ్యాణ్ కు ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. ఇంత గొప్ప గౌరవ స్థానం పొందేందుకు రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గం ఎల్లవేళలా ఆయనకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల తో పాటు కాపు సామాజిక వర్గం కూడా అభివృద్ధి మార్గంలో పయనించేందుకు ఒక సరికొత్త అవకాశాలు ఏర్పడ్డాయన్నారు.

## నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

**హెూం మంత్రి శ్రీమతి అనిత వంగలపూడిని కలసి శుభాకాంక్షలు తెలియజేసిన బొప్పరాజు , ఏపిజేఏసి అమరావతి నాయకులు**





**అమరావతి,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** గురువారం సచివాలయంలో కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హెూంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత ని ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటీ కలసి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారి నాయకత్వంలో ఏర్పాటైన డైనమిక్ క్యాబినెట్లో శ్రీమతి అనిత వంగలపూడి గారికి ఎంతో ప్రధానమైన హెూమ్ శాఖ బాధ్యతలు తీసుకోవడం శ్రీమతి అనిత వంగలపూడి గారి కష్టానికి ఫలితమేనని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగులుగా మా వంతు పాత్ర పోషించి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నూతన ప్రభుత్వానికి తోడ్పాటు, సంపూర్ణ సహకారం అందిస్తామని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోద రరావు, అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి వివి మురళీ కృష్ణ నాయుడు అన్నారు. ఈ శుభాకాంక్షలు తెలియజేసిన కార్యక్రమంలో ఏపి ప్ల్ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాస రావు వారి కార్యవర్గ సభ్యుల, ఏపి హెూం గార్డులు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు వారి కార్యవర్గ సభ్యులు, ఏపిరెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ కె.రమేష్ కుమార్, ఏపిపోలీస్ అధికార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు,ఏపి పంచాయితీరాజ్ ఇంజనీర్సు అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు వి.వి.మురళీకృష్ణ నాయుడు కనపర్తి సంగీతరావు,ఏపి ప్రభుత్వడ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాన శ్రీనివాసరావు,ఏపీ క్లాస్ –IV% ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్. మల్లేశ్వరరావు, ఏపి కాంట్రాక్టు , ఔట్ సోర్సింగు ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కే.సుమన్, ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి, సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అర్లయ్య, తధితరులు కలసి శుభాకాంక్షలు ఏపిజేఏసి అమరావతి మరియు అనుబంద సంఘాల రాష్ట్రకమిటి నాయకులు అందరు కలసి మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా విజయవాడను అభివృద్ధి చేస్తాం

**అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ నగరం**

**13వ డివిజన్లో రోడ్డు, జిమ్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**విజయవాడ ,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** ప్రపంచ స్థాయి నగరాల్లో ఒకటిగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమో హన్ అన్నారు. విజయవాడ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని చెప్పారు.బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ జేడీ నగర్లో రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం మరియు ఎలక్ట్రిసిటీ కాలనీ పార్కులో రూ.15 లక్షలతో జిమ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని పూజలు చేసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారిందన్నారు. కొద్ది పాటి వర్షానికే రహదారులపై వర్షం నీరు నిల్వ ఉండేదన్నారు. వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా ఉండేందుకు గత చంద్రబాబునాయుడు ప్రభుత్వం రూ.650 కోట్లతో స్టామ్ వాటర్ నిధులతో నగరం మొత్తం పనులు చేపట్టామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లను బెదిరించడంతో పనులను వదిలేసి వెళ్ళిపోయారని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో ఆ నిధులను తెచ్చి నగరంలోని డ్రైనేజీ, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరుస్తామని చెప్పారు. రహదారులపై నీరు నిల్వ ఉ ండకుండా చూడటమే కాకుండా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నగరంలోని వరద నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా ఈ ప్రాంతానికి స్వయంగా పరిశీలించారని చెప్పారు. అమరావతి రాజధాని గురించి అంతర్జాతీయ వార్తా ఛానల్స్లో కూడా ప్రత్యేక కథనం ప్రసారం అయ్యిందన్నారు. అత్యంత వేగంగా విజయవాడ నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతి రాజధానిగా ప్రకటించిన తర్వాత మొదటిగా అభివృద్ధి చెందేంది విజయవాడ నగరమేనని అన్నారు. ప్రపంచంలో మొదటి పది నగరాల్లో విజయవాడ నగరం ఒకటిగా చంద్రబాబునాయుడు నిలబెట్టి చూపిస్తారని చెప్పారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎం మిషన్ల వల్లనే టీడీపీ గెలిపిచందని వైఎస్. జగన్మోహన్రెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 సంవత్సరంలో వైఎస్సార్సీపీ గెలిచినప్పుడు ఈవీఎంల గురించి జగన్మోహన్రెడ్డి ఏం మాట్లాడారో ఒకసారి పరిశీలించాలని అన్నారు. నాలికను మడతేసి మాట్లాడటం జగన్మోహన్రెడ్డికి అలవాటైందన్నారు. జగన్మోహన్రెడ్డికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరచకుండా దుర్వినియోగం చేశారని, కడపలో రాజారెడ్డి విధానాలను ఇక్కడ కూడా అమలు చేయడం వల్లనే ఈ విధమైన ఫలితాలు వచ్చాయన్నారు. ఆ విధానాల వల్లనే వైఎస్సార్సీపీకి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా ప్రజలు చేశారన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని సమంగా అందచేస్తామని గద్దె రామమోహన్ అన్నారు.కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లా డుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. జేడీనగర్లోని అన్ని రహదారులను పునః నిర్మిస్తామని చెప్పారు. గత పాలకులు విజయవాడ నగరాన్ని కుంటు పరిచారని, చెత్త పన్ను వసూలు చేయడంతో పాటుగా ఆస్తి పన్ను పెంచడానికి వైఎస్సార్సీపీ పాలకులు ప్రయత్నించారన్నారు. వైఎస్సార్సీపీ పాలకుల విధానాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, పోతంశెట్టి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీను, శొంఠి నాగేశ్వరావు, సెక్రటరీ సాంబశివరావు, మూల్పూరి బాలకృష్ణ, పెద్ది సుబ్బయ్య, గద్దె తిలక్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన పి సాయికిరణ్



**విజయవాడ ,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణకార విశ్వబ్రాహ్మణ సంఘం అధికారి ప్రతినిధి పి సాయికిరణ్ ఈ సందర్భంగా స్వర్ణకారులకి ప్రత్యేక సంక్షేమ బోర్డు దేవస్థానాల్లో మంగళ సూత్రాలు ఆభరణాలు హక్కులు కల్పించే దిశగా బ్యాంకుల్లో అప్రైజర్ పోస్టులు విశ్వబ్రాహ్మణులకు నియామకం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయనకి గుర్తు చేశారు ఈ సందర్భంగా మంత్రిగారు నేనిచ్చిన హామీలను మీరు దృష్టిలో ఉంచుకొని మా ప్రభుత్వం రావటం కోసం మీరు చేసిన కృషి మా దృష్టికి వచ్చిందని కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, వందకి వంద శాతం నేనున్నాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తానన్నారు, మరి కొద్ది రోజుల్లోనే పూర్తి కార్యాచరణతో నెరవేరుస్తానని విశ్వబ్రాహ్మణులకు భరోసా ఇస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారికి మెమొంటో ఇచ్చి సత్కారిస్తూ ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒలింపియాడ్ పరీక్షల్లో ఎస్ఓఎఫ్ జోనల్ ర్యాంక్స్ ..

**-అంతర్జాతీయ ర్యాంకులు సాధించిన గుంటూరు విద్యార్థులు**






**గుంటూరు,జూన్ 19,( ఆంధ్రపత్రిక) :** ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో గుంటూరుకు చెందిన ఇద్దరు విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు. శ్రేయం డే, మూడవ తరగతి విద్యార్థి ఐమీ ఇంటర్నేషనల్ స్కూల్, నేషనల్ సైన్స్ ఒలింపియాడ్లో మొదటి ర్యాంక్ సాధించి, అంతర్జాతీయ బంగారు పతకం, మెరిట్ సర్టిఫికేట్ సంపాదించాడు. భాష్యం లిటిల్ చాంప్స్లోని మూడవ తరగతి విద్యార్థి తేజేష్ కాకర్ల జాతీయ సైన్స్ ఒలింపియాడ్లో రెండవ ర్యాంక్ సాధించి అంతర్జాతీయ రజత పతకం, మెరిట్ సర్టిఫికేట్ పొందాడు.ఈ సంవత్సరం ఎస్ఓఎఫ్ ఒలిం పియాడ్లో గుంటూరు నుండి 17,828 మంది విద్యార్థులతో సహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొ న్నారు. నియో విజన్ స్కూల్, సన్షైన్ హైస్కూల్ సహా గుంటూరుకు చెందిన ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి. సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ 2023-24 విద్యా సంవత్సరానికి విజేతలు, వారి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను సన్మానించడానికి న్యూ ఢిల్లీలో అవార్డుల వేడుకను నిర్వహిం చింది. ఏడు వేర్వేరు ఒలింపియాడ్ పరీక్షలలో పాల్గొన్న గ్రేడ్ 1 నుండి 12 వరకు ప్రపంచవ్యాప్త మొదటి ముగ్గురు ర్యాంక్ హెూల్డర్లతో ఈవెంట్ జరుపుకుంది. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, ప్రముఖ రచయిత స్క్రీన్ రైటర్ చేతన్ భగత్ వంటి విశిష్ట అతిథులు ఈ వేడుకకు హాజరయ్యారు.ఎస్ఓఎఫ్ వ్యవస్థాపక డైరెక్టర్ మహబీర్ సింగ్, మాట్లాడుతూ "ఒలింపియాడ్ పరీక్షలను నిర్వహించి 26 సంవత్సరాలు పూర్తయినట్లు ప్రకటించారు. "2023-24 విద్యా సంవత్సరంలో, 70 దేశాల నుండి 91,000 పాఠశాలలు పాల్గొన్నాయి, లక్షలాది మంది విద్యా ర్థులు పాల్గొన్నారు. 7000 పాఠశాలల నుండి 1,30,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు రాష్ట్ర-స్థాయి ర్యాంక్ల కోసం అవార్డులు అందుకున్నారు. 1,000,000 మంది విద్యార్థులు తమ పాఠశాలల్లో రాణించినందుకు "గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్"తో సత్కరించారు. అదనంగా, 3,500 మంది ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల అకడమిక్ నాలెడ్జ్ని పెంపొందించడంలో వారి అంకితభావానికి గుర్తింపు పొందారన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం



**ఇబ్బందుల్లో స్థానికులు- వ్యాధులకు కేంద్రంగా మారిన మురుగు కాలువలు- మురుగు కాలువలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు- మున్సిపల్ అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే- తిరువూరు నియోజవర్గంలో కనరాని పారిశుద్ధ్యం- ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు రాకతో నవీకరణ, నగరభివృద్ధి దిశగా అడుగులు**

**తిరువూరు జూన్ 19( ఆంధ్రపత్రిక):** తిరువూరు నియోజవర్గంలోని పలు గ్రామాల్లో మురుగు కాల్వలను బుధవారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పరిశీలించారు. అందులో భాగంగా తిరువూరు పట్టణంలోని మధిర రోడ్ లో 15వ వార్డులో కొద్దిపాటి వర్షానికి అనేక వీధుల్లో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు వ్యాపించి అనేక రోగాలు బారిన ప్రజలు పడుతున్నారు. దీనితో ఈ మురుగు కాలువలు వ్యాధులకు కేంద్రంగా మారి ప్రజల ఇబ్బందులు గురవుతున్నారు. పరిసరాలలోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న నివాసాల్లోకి ఈ మురుగు నీరు చేరి నివాసితులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మురుగు కాలువలు ఇలా అస్తవ్యస్తంగా ఉన్న అధికారులు మాత్రం సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కు చెప్పి వాపోయారు.

తక్షణమే మున్సిపల్ అధికారులతో చర్చించి పారిశుద్ధ్య పనులను ప్రారంభించమని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు రాకతో నగరాభివృద్ధి దిశగా అడుగులు పడటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు జూన్ 19( ఆంధ్రపత్రిక):** విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా రాజేష్ అశ్విని దంపతుల కుమారై వేదశ్రీ ఓణీల అలంకరణ వేడుకలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివిఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**గడ్డి కృష్ణారెడ్డి విద్యార్థులకు సూచన**



**ఎ. కొండూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలం పడమర మాధవరం యూపీ స్కూల్ నందు పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పాల్గొని బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

విద్య ద్వారా అన్ని రంగాల్లో రాణించవచ్చని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించి విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమ ంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొకలకుంట్ల రామకృష్ణ , కొకలకుంట్ల చిట్టిబాబు , బి.గోపిరాజు , జగన్ , శ్రీనివాసరావు ప్రధానోపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ని విద్యార్థులకు పాఠ్య పుస్తకములు పంపిణ



**ఆగిరిపల్లి, జూన్19 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం లోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలలో ని విద్యార్థులకు ఈరోజు పాఠ్య పుస్తకములు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా గ్రామ సర్పంచి దొండపాటి అనిత మాట్లాడుతూ గవర్నమెంట్ వారు విద్యార్థులకు అందించే స్కీములను విద్యార్థులు అందరూ సద్వినియోగపరుచుకొవాలని తెలిపారు. సమాచార హక్కుల చట్టం అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు వుంటారని వారు బోధించే సారాంశలములను గ్రహించి ప్రతి ఒక్కరూ తమ చదువుల యందు శ్రద్ధ వహించి తమ జీవితాలలో ఉన్నత స్థానానికి ఎదగాలని మరియు గ్రామానికి రాష్ట్రానికి దేశానికి వన్నె తేవాలని తెలిపారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ అంజి, వైస్ ప్రెసిడెంట్ గురుముచ్చు మరియమ్మ, జనసేన పార్టీ నాయకులు పొన్నూరు రాము, గండికోట శ్రీను మరియు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు జూన్ 19(ఆంధ్రపత్రిక):**విస్సన్నపేటకు చెందిన మేశపాం పణిత అనే ఎమ్మెస్సీ చదువుతున్న విద్యార్థికి విస్సన్నపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం రూ.30,000 ఆర్థికసాయం తిరువూరు నియోజవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందజేశారు. గతంలో కూడా యువత చదువుకుంటేనే ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడొచ్చనే కర్తవ్యంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన దగ్గరకు వచ్చిన నిరుపేద చదువుకుంటున్న పిల్లలందరికీ చదువుకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటర్మీడియట్లో అధిక మార్కుల సాధించిన విద్యార్థులకు ల్యాబ్ ట్యాబులు మరియు పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 10,000 ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ యువతరాన్ని చదువుకొని ఉద్యోగం చేసే విధంగా మేలుకొలుపుతూ వారిలో ధైర్యాన్ని నింపుతూ పార్టీలకు అతీతంగా ఆర్థిక సహాయం చేసి వారికి అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మట్టి త్రవ్వకాలు జరిపితే

# ఉక్కుపాదం మోపుతాం..

- ప్రభుత్వ ఇసుక విధానం అమల్లోకి వచ్చేంత వరకు త్రవ్వకాలు జరపదానికి వీల్లేదు.
- రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హెచ్చరిక

రాజానగరం, సీతానగరం,కోరుకొండ తహసిల్దార్‌లతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష





**రాజమహేంద్రవరం, జూన్ 19 (ఆంధ్రప్రత్రిక):** ప్రభుత్వ విధానా లకు వ్యతిరేకంగా ఎవరైనా ఇసుక త్రవ్వకాలు, రవాణా జరిపితే ఉక్కుపాదం మోపుతాం అని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ హెచ్చరించారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం కీలకమైన ఇసుక విష యంలో ఒక నిర్దిష్టమైన విధానాన్ని ఇంకా ప్రకటించలేదన్నారు.. ఈ ప్రభుత్వ విధానం, అమలులోకి వచ్చేంత వరకు ఏ విధమైన ఇసుక త్రవ్వకాలు, రవాణా జరగకూడదని ఎమ్మెల్యే బత్తుల తహసిల్దా ర్‌లకు, రెవెన్యు ముఖ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రాజానగరంలో ఏ శాసనసభ్యుడు అధికారంలో ఉన్నా.. ఇసుక మకిలీ అంటుకోవడం సర్వసాధారణంగా మారిందన్నారు. ఇసుక, మట్టి త్రవ్వకాలు అడ్డగోలుగా సాగించే వారిపై అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. బుధవారం తన కార్యాలయంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల తహసిల్దార్ లు, రెవెన్యు సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, డి పట్టా భూములు, సీలింగ్ భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో కూడిన నివేదిక అందించాలని సూచించారు. ఇళ్ళ స్థలాలు , ఇళ్ళ పట్టాలు, జగనన్న కాలనీలు, గృహ నిర్మాణాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు అన్యా క్రాంతం కాకుండా పరిరక్షించాలని అన్నారు. సీతానగరం మండలం లో ఇసుక రాంప్ లకు సంబంధించి ఎమ్మెల్యే బత్తుల ఆరా తీసారు. నిలిచిపోయిన సీతానగరం- కొండేపూడి రోడ్డు నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు సంబంధించి సమస్యలను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువ చ్చారు. జగనన్న ఇళ్ళ స్థలాల పథకం పేరుతో గత ప్రభుత్వం హడా విడిగా చేసిన పనులు ప్రజలను ఇబ్బందులపాలు చేసాయన్నారు. రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల పరిధిలో ఇళ్ళ స్థలాల పథకానికి సంబంధించి ఎంత భూమి సేకరించారు, ఎంత మందికి ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు ఇచ్చారు, దరఖాస్తు చేసిన వారు ఎంతమంది, ఎంతమందికి పెండింగ్ లో పెట్టారు తదితర విషయాలను సమీక్షించిన ఎమ్మెల్యే బత్తుల. అర్హులైన వారికి న్యాయం చేయాల్సిన భాధ్యత తనపై ఉందన్నారు. కోరుకొండ మండ లంలో భూ సేకరణకు సంబంధించి కోర్టు కేసులు చాలా ఎక్కువ ఉన్నాయని కోరుకొండ తహసిల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆవ భూముల స్కాంకి సంబం ధించి ఆనాడు అసలు ఎం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేసారు. ఇళ్ళ స్థలాల పేరుతో 586 ఎకరాలు భూ సేకరణ చేస్తే ఎంతమందికి సొమ్ములు మంజూరు చేసారో తెలియజేయాలన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా కొంత మందికి మాత్రమే పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వం మిగిలిన వారికి కనీసం అధికారుల సంత కాలు లేకుండా పట్టాలు పంపిణీ చేసిన విషయాలని ఎమ్మెల్యే బత్తుల ప్రశ్నించారు. వంగలపూడి - ముగ్గళ్ళ - సింగవరం - కాటవరం - ములకల్లంక గ్రామాల్లో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనుల వివరా లను అడిగి తెలుసుకున్నారు. సంతకాలు లేకుండా ఇచ్చిన ఇళ్ళ పట్టాల వివరాలు, లబ్దిదారులకు చేరిన పట్టాలు ఎన్ని, రిజిస్ట్రేషన్ అయినవి ఎన్ని, అవ్వనివి ఎన్ని అనే వివరాలను సమగ్రమైన నివేదిక రూపంలో అందించాలని ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు. రాజానగరం నియోజకవర్గంలో యువతీ యువకు లకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏపి ఐఐసి అధికారులతో సమీక్ష జరిపారు. రాజాన గరం నియోజ కవర్గంలో సుమారు 20.34 కోట్ల రూపాయలతో 104 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో పలు సూచనలు చేసారు.

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తమ ప్రణా ళికలు సిద్ధం చేయాలనీ ఏపిఐఐసి జోనల్ మేనేజర్ రమణారెడ్డిని ఆదేశించారు. తన నియోజకవర్గంలో రాను న్న 5 సంవత్సరాల పాలనలో యువతకు జీతంతో పాటు జీవితాన్ని అందించే బంగారు భవిష్యత్తును అందించడం తన ముందున్న లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో సీతానగరం తహశీ ల్దార్ నెల్సన్ పాల్, కోరుకొండ తహశీల్దార్ రాజ్యలక్ష్మి, రాజానగరం తహశీల్దార్ అబ్దుల్ రెహ్మాన్, డిప్యూటి తహసిల్దార్‌లు నరేష్, జనార్ధన్, జి.రాజశేఖర్, ఇతర రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి

# సప్తమ వార్షికోత్సవం



**అనకాపల్లి, జూన్ 19 (ఆంధ్రప్రత్రిక) :** గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో సప్తమ వార్షి కోత్సవం సందర్భంగా బోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో ఆలయ సప్తమ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం. అంగరంగ వైభవంగా జరిగింది అన్నారు. అమ్మవారికి ప్రము ఖ బిల్డర్ సంఘ సేవకుడు కాంద్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల, మహిళ లు అమ్మవారికి పసుపు కుంకాలు సమ ర్పించారు. దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహానికి మంగళ స్నానాలు చేయించారు. శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణంలో కూర్చున్న దంపతులు భీశెట్టి సంతోష్ కోమలి,, పోలమరశెట్టి వెంకట సూర్య నారాయణ నవ్య దంపతులు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిదిమాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని

# కలిసిన గ్రామ సర్పంచులు



**గోకవరం, జూన్ 19 (ఆంధ్రప్రత్రిక) :** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని గోకవరం మండలానికి చెందిన సర్పంచులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని గాదెలపాలెం గ్రామ సర్పంచ్ కమ్మిల అచ్చిబాబు, అచ్యుతాపురం గ్రామ సర్పంచ్ బత్తుల వెంకటరామకృష్ణ, అదే విధంగా రౌతు జోగేశ్వరరావు, శరకణం మురళి,దాసరి నాగవిష్ణు, దొడ్డి నాగేశ్వరరావు తదితరులు జగ్గంపేటలోని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అందించాలని వారు కోరారు.

## మీ సేవ సర్వీసులను పునరుద్ధరించి ఆదుకోవాలి

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు



**గోకవరం / జగ్గంపేట జూన్ 19 (ఆంధ్రప్రత్రిక) :** జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు జగ్గంపేట నియోజకవర్గం మీసేవ ఆపరేటర్లు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో మీసేవ ఆపరేటర్లుగా పనిచేస్తున్నామని, తామంతా గత 20 సంవత్సరాలుగా మీ సేవా సెంట్రల్ నడుపుకుంటున్నామని గత వైసిపి ప్రభుత్వ పాలల్లో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి, మా మీ సేవ కేంద్రాలకు ఏ విధమైన సర్వీసులు మమ్మల్ని చేయనివ్వకుండా మీసేవ ఆపరేటర్లను రెవెన్యూ వ్యవస్థను చాలా ఇబ్బందులు గురి చేసి ఉన్నారని, మాలో కొంతమంది నిరుపేద కుటుంబాల నుంచి చదువుకుని ఉద్యోగాలు రాక మీసేవ సర్వీసులు చేస్తూ ఉపాధి పొందుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో మాకు కనీస అవసరాలు తీర్చక పోగా, మమ్మల్ని ఇబ్బందులకు గురిచేసి ఉన్నారని తెలి పారు. మాయందు దయవుంచి మీ సేవలోని అన్ని సర్వీసులు పునర్ధరించి ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి వినతిపత్రం అందజేశామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి కే నాగేశ్వరరావు, జగ్గంపేట, గోకవరం, కిర్లంపూడి, గండేపల్లి మండలాల ఇన్చార్జిలు జి, శివన్నారాయణ, పి, వెంకటరత్నం, కే. అజయ్, జి. వీరబాబు అధిక సంఖ్యలో మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే "బండారు"కు పలువురు శుభాకాంక్షలు



**మాడుగుల/కె.కోటపాడు,జూన్19(ఆంధ్రప్రత్రిక):** మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నూతన శాసన సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉదయం నియోజకవర్గం కేంద్రం మాడుగులలో పలువురు టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు శుభాకాంక్షలు చెప్పారు. ఎమ్మెల్యే బండారుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానా యుడు, టీడీపీ మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు, కె.కోటపాడు మండలం సింగందొరపాలేనికి చెందిన టీడీపీ యువ నాయకులు వెలగల జగదీశ్, మండల టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి బండారు దేముడుబాబు, యువ నాయకులు బండారు ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతులను కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



**గోకవరం, జూన్ 19 (ఆంధ్రప్రత్రిక) :** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ని గోకవరం మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శు భాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వరసాల ప్రసాద్, సీనియర్ నాయకులు కర్రి సూరారెడ్డి, బిజ్జి రాజు, గుర్రాల సత్తిబాబు తదితరులు జగ్గంపేటలోని నెహ్రూ క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## భారతదేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ దే..



**అనకాపల్లి, జూన్ 19 (ఆంధ్రప్రత్రిక) :** భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐ.ఆర్. గంగాధర్ అన్నారు. బుధవారం అనకాపల్లిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా జన్మదిన కేకును గంగాధర్ కట్ చేసి సభ్యులకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని గంగాధర్ తన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని తన భుజాలపై వేసుకొని గల్లీ నుండి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించారని గంగా ధరన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర దేశ ప్రజలను, ప్రజాస్వామికవాదులను, హక్కుల సంఘాలను ,దళిత, గిరిజన ,బీసీ, మైనార్టీలకు ఆశా దీపంగా కనిపించిందని గంగాధరన్నారు. కేంద్రంలో మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ఎంత కుటిల ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేకపోయారని గంగాధరన్నారు .మతం పేరుతో రాజకీయాలను శాశ్వతం చేసుకోవాలని బిజెపి కలలు కన్నారని కానీ దేశ ప్రజలు వారు ప్రయత్నాలను తిరస్కరించారని అన్నారు.బిజెపికి దేశ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని గంగాధర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఈ దేశానికి దిశా,నిర్దేశం చేయగలదని గంగాధర్ అన్నారు. దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం రాహుల్ చేస్తున్న పోరాటంలో సైనికులు వలె పని చేస్తామని సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ప్రమాణం చేశారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లా కోటేశ్వరరావు ,అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, దాడి పరమేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొల్లి సత్యారావు, కర్రి దుర్గాప్రసాద్, అల్లుమల్ల భాస్కర్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఇందుర్తి గౌరీ, ఏడువకుల దేవుడమ్మ ,ఎరుకల హక్కుల పోరాట సంఘం కన్వీనర్ పూజారి నర్సయ్య, మొదలవారు పాల్గొన్నారు.

## ఎ.కోడూరులో "నేను బడికి పోతాను" ర్యాలీ



**కె.కోటపాడు,జూన్19(ఆంధ్రప్రత్రిక):** బడి ఈడుగల పిల్లలందరూ బడిలోనే కొనసాగాలని, డ్రాప్ అవుట్స్ ఉంటే వారిని చైతన్య పరచి తిరిగి స్కూల్ లో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ అన్నారు. "నేను బడికి పోతా" కార్యక్ర మంలో భాగంగా మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంఈఓ మాట్లాడుతూ బడి మధ్యలో మానేసిన పిల్లలు ఉంటే గుర్తించి వెంటనే పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రతీ హాబిటేషన్‌లో డ్రాపౌట్స్ ను బడిలో చేర్పించి డ్రాపౌట్స్ రహిత గ్రామంగా ప్రకటించాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 డి.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ బడి ఈడుగల పిల్లలు పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లులు, తండ్రులు, గ్రామ పెద్దలు, సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ ర్యాలీలో హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఎ.ఎన్.ఎం.లు పాల్గొని అందరి పిల్లలు బడికి హాజరు కావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై

# తగు చర్యలు తీసుకోవాలి



**అనకాపల్లి, జూన్ 19 ఆంధ్రప్రత్రిక:** తుమ్మపాల మేజర్ గ్రామపంచాయతీ తుమ్మపాల వీధి వేణుగోపాల స్వామి గుడి దగ్గర నడిపెల్లి వారి దొడ్డి వరకు సిసి రోడ్డు మరియు సిసి డ్రైన్ మరియు మెయిన్ రోడ్డు నుంచి వేణుగోపాలస్వామి గుడి వరకు రోడ్డు మధ్యలో గోతులు ఉండడం వలన ఆ గోతులను కూడా పోల్చడం జరిగింది మొత్తం 11 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమం గ్రామపంచాయతీ నిధుల నుండి రోడ్డు , డ్రైన్ డివైడర్ మధ్యలో రోడ్డు నిర్మాణం నిర్మాణం పనులు చేయడం జరిగింది 22బి 2బి 24వ తేదీన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ఓపెనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు ఓపెనింగ్ కార్యక్రమం చేయడం జరిగింది నిన్న అనగా తేదీ 18బి06బి2024న కొంతమంది దుండగులు శిలా ఫలకాని ధ్వంసం చేయడం జరిగింది వీరిపై తగుసరీలు తీసుకొని వలసిందిగా అధికారులు కోరడమైనది ఎందువలనంటే కూడా కలిసిమెలిసి ఉండా లి అభివృద్ధికి సహకరించాలని చెప్పేసి కోరుచున్నాము ముఖ్యంగా యువత ఎందరి కూడా మంచి భవిష్యత్ ఉంది బాగా చదువుకోవడం ఉద్యోగాలు సంపాదించడం అభివృద్ధి చెందడా నికి అవకాశాలు దయచేసి మీరు కేసుల్లో ఇరుక్కుపోయి మీ భవిష్యత్తులను పాడు చేసుకోకండి ఒక్కసారి భవిష్యత్తు పోతాయి అది తిరిగి రాదు అని తెలియజేయడం జరిగింది.

## ఘనంగా మాడుగుల ఎమ్మెల్యే

# "బండారు" పుట్టినరోజు వేడుకలు





**కె.కోటపాడు,జూన్19(ఆంధ్రప్రత్రిక):** మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పుట్టినరోజు మండ లంలోని వి.సంతపాలెం గ్రామంలో బుధవారం వేడుకగా జరిగింది. టిడిపి మండల అధ్యక్షుడు రొంగలి మహేష్ నిర్వహణలో "బండా రు బర్త్ డే" ఘనంగా జరిగింది. టీడీపీ మాడుగుల ఇన్చార్జి పి.వి.జి. కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మాడుగుల నియోజకవర్గం నేత పైలా ప్రసాదరావు ఎమ్మెల్యే "బండారుకు శు భాకాంక్షలు చెప్పారు. టిడిపి, జనసేన పార్టీ, బిజెపి మండల కమిటీ ల అధ్యక్షులు ఆర్.మహేష్, బాలిబోయిన సంతోష్ యాదవ్, కొట్టాన ఈశ్వరరావు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. వీరి ముగ్గురు ఆధ్వర్యంలో మండలంలో కూటమి శ్రేణులు గ్రామాల వారీగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి శుభాకాం క్షలు తెలిపారు. ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పి న వారిలో నాయకులు సబ్బవరపు రామునాయుడు, కశిరెడ్డి అప్పల నాయుడు, జూరెడ్డి రాము, కన్నూరు సూర్యనారాయణ, దాడి ఎరుకునాయుడు, వి.ఎస్.నాయుడు, బత్తి వెంకటరమణ, చీపురుపల్లి రామారావు, బండారు నరసింహనాయుడు, సింగంపల్లి నారాయణ మూర్తి, బండారు లక్ష్మణరావు, బత్తి శ్రీను, బండారు గంగునాయుడు (దాలివలస), బోజంకి సూర్యనారాయణ, దోకల నరసింహ మూర్తి, ఇంజరపు బ్రహ్మాజీ, బండారు దొరబాబు(అర్లి) తదితరులు ఉన్నారు.

## అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్‌ను

# కలిసిన వేపాడ బీజేపీ నేతలు



**వేపాడ, జూన్19 (ఆంధ్రప్రత్రిక):** విశాఖపట్నంలో నిర్వహించిన బీజేపీ జిల్లా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్‌ను బుదవారం శృంగవరపు కోట నియోజకవర్గ బీజేపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. వేపాడ మండలానికి చెందిన బీజేపీ నాయకు లు,నెహ్రూ యూత్ వెల్ఫేర్ సభ్యులు గోకేడ మహేష్ వేపాడ మండల బీజేపీ అద్యక్షుడు లట్టాల పవన్ కుమార్ శర్మ,మండల ప్రధాన కార్యదర్శి బూసరి శ్రీను, బీజేపీ నాయకులు దాశరథి, రాంబాబు, అప్పారావు తదితరులు ఎంపీ సి.ఎం రమేష్‌ను కలిసి పార్టీ బలోపేతానికి ఊతమిచ్చిన చేసిన కృషి వల్ల ఉత్తరాంధ్ర జిల్లాలలో బీజేపీ బలోపేతం అయిందని అభినందించారు.

# మండలంలో విత్తనాల కొరత లేదు

**వ్యవసాయశాఖ ఏడి మల్లికార్జునరావు**



**కోరుకొండ, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో విత్తనాల కొరత ఏమీ లేదని కోరుకొండ వ్యవసాయ శాఖ డివిజన్ అసిస్టెంట్ బికె మల్లికార్జునరావు తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, కోరుకొండ మండలం లో రైతులు ఎక్కువగా ఎం టి యు-1064, బిపిటి-5204 వరి విత్తనాలను వాడుతారని తెలిపారు. ఎం టీ యు -1064 అన్ని గ్రామాలకు కలిపి 210 క్వింటల్స్ ఇండెంట్ పెట్టటం జరిగిందని వెల్లడించారు. అయితే ఆ వెరైటీ రిలీజ్ అయి 10 %ఎఘుతీం% దాటినందున సబ్సిడీ లేదని ఏపీ సీడ్స్ వారు తెలిపారని వివరించారు. ఏపీ సీడ్స్ వద్ద బి పి టీ -5204 వెరైటీకి ఎక్కువగా ఖేలీలు వస్తున్నందున ఆ విత్తనం ఇండెంట్ పెట్టలేదని, ఈ పరిధిలో ఉన్న సొసైటీస్ లో కేవలం కోరుకొండ సొసైటీకి మాత్రమే విత్తనాల లైసెన్సు ఉందని, వారు కూడా గోడౌన్ సరిగా లేని కారణంగా స్టాక్ పెట్టుకోలేదని తెలియజేశారని వివరించారు. కోరుకొండ మండలంలో 7 గురు డీలర్లు వద్ద అన్ని రకాలవరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అన్ని షాప్స్ లో శాంపిల్స్ తీసి ఇన్స్పెక్షన్ చేస్తున్నామని, ఎవరు ఎక్కువ ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఏ విధమైన విత్తనాల కొరత లేదని అసిస్టెంట్ డైరెక్టర్ మల్లికార్జునరావు వెల్లడించారు.

### అయినవిల్లి శ్రీ సిద్ధి విఘ్నేశ్వరుని దర్శించిన
## జిల్లా పరిషత్ సీఈవో శ్రీరామచంద్రమూర్తి



**అయినవిల్లి,జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజక వర్గం అయినవిల్లి మండలం లో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో జిల్లా పరిషత్ సీఈఓ ఏ శ్రీరామచంద్రమూర్తి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించి, లక్ష్మీ గణపతి హోమం జరిపించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అయినవిల్లి పంచాయతీరాజ్ అధికారు లు ఎంపీడీవో టి .సూర్య నారాయణ, కార్యాలయం నిర్వహణ అధికారి దీక్షితులు శ్రీరామచంద్రమూర్తికి స్వాగతం పలికారు. జడ్పీ సీఈఓ గా తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా కోనసీమ జిల్లాతో పాటు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### 130కి పైగా ప్రాంతాల్లో
## అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు

**బొబ్బిలి,జూన్ 19 (ఆంధ్రపత్రిక):** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది.అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్‌కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తు లపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామ న్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

## ఎమ్మెల్యేకు ఎం.టి.ఎస్.ఉపాధ్యాయుల వినతి



**కె.కోటపాడు,జూన్19(ఆంధ్రపత్రిక):** తమను రెగ్యులరైజ్ చేయాలని 1998-డి.ఎస్.సి.(ఎం.టి.ఎస్.) ఉపాధ్యాయులు పలువురు మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తికి విన్నవించారు. బుధవారం మండలంలోని వి.సంతపాలెంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యేను టీచర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎం.టి.ఎస్. ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు జీవన భృతి కోసం పెన్షన్ సౌకర్యం కల్పించి మా కుటుంబాలలో వెలుగు నింపాలని వినతిపత్రంలో వారు వేడుకున్నారు. సుమారు పాతికేళ్ల తర్వాత గత ఏడాదిలో ఉపాధ్యాయులుగా చేరిన రాష్ట్రంలో అనేక మందిలో పలువురు 11 నెలల జీతంతో పనిచేసి ఉద్యోగ విరమణ చెందారన్నారు. 1998-డి.ఎస్.సి.(ఎం.టి.ఎస్.) ఉపాధ్యాయులు పెనగంటి శ్రీనివాసరావు, వేచలపు ఈశ్వరరావు, కన్నూరు రమణ, కె.రామారావు ఎమ్మెల్యే బండారు కు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

### పాఠ్యపుస్తకాలు చదివి
## మంచి ఫలితాలు సాధించాలి



**మొగల్తూరు, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగపరుచుకుని మంచి ఫలితాలు సాధించాలని మొగల్తూరు జడ్పిటిసి తిరుమని బాబ్జి అన్నారు. బుధవారం మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆయన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేసి అనంతరం ప్రధానోపాధ్యాయులు దాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ పాఠశాలలో చదువుకున్న శ్రీలక్ష్మి నాగశ్రీ అనే విద్యార్థి పదవ తరగతి పరీక్షలలో మొగల్తూరు మండల స్థాయిలో ప్రథమ స్థానం భీమవరం డివిజన్ స్థాయిలో ద్వితీయ స్థానం పొందడం పట్ల ఆనందంగా ఉందని ఆ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామ ఉపసర్పంచ్ సరిపల్లి జ్యోతి ప్రసాదరాజు, జగన్నాధపురం సొసైటీ మాజీ అధ్యక్షులు తోటకూర శివాజీ రాజు, మొగల్తూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేవు రాంబాబు, ముత్యాలపల్లి గ్రామ వైకాపా ఉపాధ్యక్షుడు బొక్క వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### వీరవల్లిపాలెం పిహెచ్‌సిలో
## సికిల్ సెల్ ఎనేమియా వారోత్సవాలు



**అయినవిల్లి, జూన్ 19 ఆంధ్రపత్రిక :** సికిల్ సెల్ ఎనేమియా వారోత్సవాల సందర్బంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవెల్లిపాలెం పి హెచ్ సి నందు గ్రామస్థులకు,బాల, బాలికలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా సౌజన్య మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణపై అవగాహన కల్పించారు అనంతరం అందరికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సలాది బుచ్చిరాజు ఎంపీటీసీ, అడపా వెంకట నాగభూషణం హై స్కూల్ ఉపాధ్యాయులు, హెల్త్ ఫిమేల్ వర్కర్స్, సూపర్వైజర్లు ,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### అందుబాటులోకి వరి విత్తనాలు
## రైతులు సద్వినియోగపరచుకోవాలి



**రావికమతం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం అందించే వరి విత్తనాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలని ఎంపీటీసీ కొప్పాక లక్ష్మి కోరారు. మండలంలో దొండపూడి రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం కూటమి నేతలు ఆధ్వర్యంలో వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఆర్ జి ఎల్ రకం 975రూపాయలు,1024 రకం 925 రూపాయలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు వెదురుపత్తి ఆచారి, గ్రామ పార్టీ అధ్యక్షులు బంటు రాము నాయుడు, టిడిపి యువ నాయకులు పాతాళ చిరంజీవి,వడ్డాది శ్రీను (ఠాగూర్) కొప్పాక నాయుడు కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

### శిలాఫలకాలను ధ్వంసం చేసిన వ్యక్తులను
## వెంటనే అరెస్టు చేయాలి



**నరసాపురం/మొగల్తూరు, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన కొప్పినేని యేసు, ముచ్చర్ల రాంబాబు, కుక్కల రవి, వేగేసిన వెంకటరాజు (చిన్న), దాట్ల లక్ష్మీపతి రాజు, నడింపల్లి శ్యామ్ కుమార్ రాజు, కూనపరాజు సుబ్బరాజు అల్లూరి రవితేజ వర్మ అనే వ్యక్తులు కలసి గ్రామ సచివాలయం మరియు రైతు భరోసా భవనాలకు ఉన్న మాజీ సీఎం జగన్ నవరత్నాలు శిలాఫలకాలను ధ్వంసం చేశారని ఆ గ్రామ ఉపసర్పంచ్ సరిపల్లి జ్యోతి ప్రసాదరాజు సంబంధిత అధికారులకు మొగల్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని మొగల్తూరు జడ్పిటిసి తిరుమనీ బాబ్జి, జగన్నాధపురం సొసైటీ మాజీ అధ్యక్షుడు తోటకూర శివాజీ రాజు, గ్రామ వైకాపా అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, మండల వైకాపా నాయకులు రేవు రాంబాబు, ముత్యాలపల్లి గ్రామ వైకాపా ఉపాధ్యక్షుడు బొక్క వెంకటేశ్వరరావు, దొంగ మురళి తదితరులు సందర్శించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని వారు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భవనాలకు ఉన్న మాజీ సీఎం జగన్ నవరత్నాల శిలాఫలకాలని ధ్వంసం చేసిన నిందితులను ఎంతటి వారైనప్పటికీ పోలీసులు విచారణ నిర్వహించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని వారు కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు గ్రామంలో జరగనివ్వకుండా సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

### నేడు శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ
## భక్తుల హుండీ లెక్కింపు




**నరసాపురం/మొగల్తూరు జూన్ 19 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల హుండీ లెక్కింపు భీమవరం దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వర్ధినిడి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో భక్తుల హుండీ లెక్కింపు గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాణా అధికారి దెందుకూరి రామకృష్ణంరాజు విలేకరులకు బుధవారం తెలిపారు.

## అచ్యుతాపురంలో అన్నీ విద్యుత్ కష్టాలే..

**నిత్యం మరామత్తులే విద్యుత్ సరఫరాకు అంతరాయమే..**



**గోకవరం, జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో విద్యుత్ తరచూ అంతరాయం కావడంతో వినియోగదారులకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. నిత్యం ఏదో మరామత్తులంటూ వినియోగదారులను అష్ట కష్టాల పాలు చేస్తున్నారు. త్రీఫేస్ సప్లై లేకపోవడం వల్ల గ్రామపంచాయతీ ద్వారా అందించే త్రాగు నీటి సరఫరాకు తీవ్ర అసౌకర్యమే. గాలి వెయ్యకపోయినా, వర్షం రాకపోయినా, కారు మేఘాలు కమ్మితే చాలు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీంతో సాధారణ పేద ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఎదురవుతుంది. ధనవంతులకు ఇన్వేటర్లు, ఏసీలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యుత్ పైనే ఆధారపడి జీవిస్తున్న పేద వర్గాలు మాత్రం కష్టాలు ఎదుర్కొంటున్నారు. అసలే ఉష్ణోగ్రతల తీవ్రత, మరోవైపు ఉక్క పోత వెరసి త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం గ్రామీణ ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థాయిలో ఉన్న విద్యుత్ లైన్మెన్ ను ఈవిషయమై వినియోగదారులు ప్రశ్నించినప్పుడు, తాను మూడు గ్రామాలకు లైన్మెన్ అంటూ ఈగ్రామానికి ఇన్చార్జి మాత్రమేనని నేనేమి చేయనని ఎదురు ప్రశ్న వేస్తున్నారు. ఈ గ్రామం రెండు మండలాల మధ్య రెండు విద్యుత్ సబ్స్టేషన్ల మధ్య ఉమ్మడి గొర్రె పుచ్చి చచ్చిందన్న సామెతల విద్యుత్ కష్టాలు దాపురిస్తున్నాయి. కోరుకొండ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని కణుపూరు ఫీడర్ క్రింద అచ్యుతాపురం, గుమ్మళ్ళదొడ్డి, వెదురుపాక, బావాజీపేట గ్రామాలు ఉన్నాయి. అయితే ఈగ్రామాలు గోకవరం మండల విద్యుత్ ఏ ఈ పరిధిలోకి వస్తాయి. ఈ గ్రామాల్లో తరచూ విద్యుత్ అవంతరాలే ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు. గుమ్మళ్ళదొడ్డి - అచ్యుతాపురం గ్రామాల మధ్య మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు హయంలో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి పునాది గోతులు తవ్వినప్పటికీ, అక్కడితోనే అవి నిలిచిపోయాయి. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం జరిగితే ఈప్రాంతా నికి విద్యుత్ సరఫరా అవంతరాలు పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈసమస్యపై జోక్యం చేసుకుని విద్యుత్ అవాంతరాల నుండి వినియోగదారులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

### హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ టెక్నాలజీ
## డిప్లమా కోర్సులో స్పాట్ అడ్మిషన్లు..

**రాజమహేంద్రవరం, జూన్ 19(ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములకు చెందిన అభ్యర్థులకు గాను ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి జిల్లా వెంకటగిరిలో గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజి నందు మూడు సంవత్సరముల మరియు రెండు సంవత్సరముల (లేటరల్ ఎంట్రీ) హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో స్పాట్ అడ్మిషన్లు ఈనెల 20వ తేదీన (20-06-2024) న నిర్వహించబడునని ఎస్ పి కే యం ఐ ఐ హెచ్ టి...ఓఎస్ డి వెంకటగిరి.. తిరుపతి జిల్లా ఎస్.గిరిధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు పొందుట కొరకు వెబ్ సైట్‌ని ఇతర వివరములు కొరకు 9441795408, 9866169908, 9010243054 ఫోన్ నంబర్స్‌ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో తెలిపారు.

## పచ్చిరొట్ట,నవధాన్యాలు సాగుతో వరికి మేలు

**ప్రకృతి వ్యవసాయ ఆర్టిఓ హేమసుందర్**



**వేపాడ,జూన్19(ఆంధ్రపత్రిక):** వరి పంటకు ముందుగా పచ్చిరొట్ట,నవధాన్యాలు సాగువలన వరి పంట బాగా పండి అధిక దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయ ఆర్టీవో హంసుందర్ తెలిపారు.మండలంలోని భర్తవానిపాలెం,రాయుడు పేట, ఆతవ,ఆకుల సీతంపేట,వేపాడ,పెదరాజ కృష్ణాపురం గ్రామాలను బుధవారం ప్రకృతి వ్యవసాయ రీజినల్ అధికారి హేమ సుందర్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు ముందుగా పొలాల్లో పచ్చిరొట్ట,నవధాన్యాలు సాగు చేయడం ఎంతో మేలని ఆయన అన్నారు.ముందుగా భర్తవానీపాలెం గ్రామంలో చిరుధాన్యాల సాగు బ్లాక్ చూడటం జరిగినది.అలాగే రాయుడుపేట గ్రామంలో వరి పంటకి ముందు పచ్చిరొట్ట పెంపొందించుటకు నవధాన్యాలను వేయించడం జరిగినది. అలాగే వేపాడ,ఆతవ,ఆకుల సీతంపేట గ్రామంలో నువ్వుల లో అంతర పంటలు సాగు పద్ధతిని చూడడం జరిగినది. అలాగే పెదకృష్ణరాజపురం గ్రామంలో రైతులకు వరి పంట వేసే ముందు నవధాన్యాల పచ్చిరొట్ట ఎరువును పెంచుటకు విత్తనాలను రైతులకు అందించడం జరిగినది. అలాగే ప్రకృతి వ్యవసాయ భాగంలో పనిచేస్తున్నటువంటి ఫార్మర్ సైంటిస్టులు, మెంటర్స్ యొక్క ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించడం జరిగినది.వివిధ గ్రామాలలో రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిఎస్ఏ కోఆర్డినేటర్ పెద్ద వెంకట్రావు,ఎంటియల్ వసంత,ఎంటియస్ సన్యాసమ్మ, త్రిమూర్తులు, ఈశ్వరరావు, యూనిటీ చార్జెస్ రాము,ఈశ్వరమ్మ, నారాయణమ్మ,రామలక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
## సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన

**పాల్గొన్న మహిళా సంఘ సభ్యులు,ఆశావర్కర్లు, వీఓఏలు.**



**వేపాడ,జూన్19(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ సికిల్ సెల్ వ్యాధిపై బుదవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఆస్పత్రి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో ఆశా కార్యకర్తలు,మహిళా సంఘాల సభ్యులు,వెలుగు సీసీలు,వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఈ అవగాహన సదస్సును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ ల పరిధిలో కూడా మహిళా సంఘాల సభ్యులకు కూడా నిర్వహించారు.సికిల్ సెల్ వ్యాధి పట్ల అందరూ అవగాహన పెంచుకోవడమే కాకుండా వ్యాధి సోకినట్లు అనుమానం కలిగితే వెంటనే ఆస్పత్రికి తరలిరావాలని ఆస్పత్రి సీ.హెచ్.ఓ ఆంజనేయులు కోరారు.ఈ సదస్సులో హెల్త్ సూపర్ వైజర్ రమణ,వెలుగు సీ.సీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అనకాపల్లి జిల్లా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పుట్టినరోజు బుధవారం కె.కోటపాడు మండలం వి.సంతపాలెంలో వేడుకగా జరిగింది.ఈ వేడుకలో దాలివలస గ్రామం టీడీపీ నాయకులు బండారు గంగునాయుడు తదితరులు ఎమ్మెల్యే తనయుడు అప్పలనాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు.

# ప్రజల ఆహ్లాదం కొరకే పార్కుల అభివృద్ధి

## జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** నగర ప్రజల ఆహ్లాదం కొరకు పలు పార్కులను జివిఎంసి అభివృద్ధిపరచి ప్రజలకు అందు బాటులోనికి తీసుకురావడం జరుగుచున్నదని, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ పరిధిలోని ముడసర్లోవ వద్ద చిల్డ్రన్ పార్క్, ఐటీ సెజ్ సమీపంలో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కు, టెన్నిస్ కోర్టు పార్కుల పనులను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముడసర్లోవ పాత నర్సరీ ప్రదేశం లో నిర్మిస్తున్న చిల్డ్రన్ పార్క్ పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారు లకు పలు సూచనలు చేశారు. ముడసర్లోవ చిల్డ్రన్ పార్కులో వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి, వాకింగ్ ట్రాక్ కు అడ్డంగా ఉన్న చెట్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా మరోచోటికి మార్పు చేయాలని, పార్కును పూర్తిగా పిల్లల కొరకు నిర్మించడం జరుగుచున్నదని, పిల్లల ఉల్లాసానికి, ఆనందాలకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యావరణహిత వస్తువులతో పిల్లల ఆటలకు, కార్యకలాపాలకు ఆట పరికరాలను, మరుగుదొడ్లను ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్ది పార్కును అందుబాటులోనికి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజును కమీషనరు ఆదేశించారు. తదుపరి ముడసర్లోవ డంపింగ్ యార్డ్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీ లించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఐటీ సెజ్ సమీపంలో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కును, టెన్నిస్ కోర్టు పార్కులను పరిశీలించి పనులు వేగవంతం చేసి, ప్రజలకు పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, కార్యనిర్వహక ఇంజనీరు శాంతిరాజు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ కిషోర్, ఉపకార్య నిర్వహక ఇంజనీర్ వంశీ, సహాయక ఇంజనీరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా జీవించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు




**విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** రక్తహీనతకు గురి కాకుం డా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అన్నారు. సికిల్ సెల్ ఎనిమియా డే (రక్తహీనత దినం) సందర్భంగా విశాఖపట్నం జిల్లా మారికవలస బాలికల గిరిజన సంక్షేమ వసతి గృహం నందు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ, 2047 నాటికి భారత ప్రభుత్వం సికిల్ సెల్ ఎనిమియా వ్యాది నిర్మూలన మిషన్ ప్రకటించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గిరిజన ప్రాంతాలలో 0-40 సంవత్సర ముల వయస్సు ఉన్న వారందరికి అవగాహన కల్పించడం, సార్వత్రి క నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించాలని బావిస్తుంది. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి అంటే ఈ వ్యాది వారస త్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహం. ఇక్కడ మన రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోపభూ యిష్టంగా ఉంటాయి. రక్తంలోని హిమోగ్లోబిన్ శరీరంలో వివిధ బాగాలకు ఆక్సిజన్ తీసుకు వెళ్తుంది. ఈ లోపభూయిష్ట జన్యువులతో శరీరంలోని హిమోగ్లోబిన్ కొడవలి కణాలు ఆక్సిజన్ తీసుకు వెళ్ళే సామర్ధ్యాన్ని తగ్గిస్తాయి. చాలా సంవత్సరాలుగా తగినంత మొత్తంలో ఆక్సిజన్ లేకపోవడం వలన శరీరంలోని ఏ భాగంలోనైనా కణజాలం, అవయవ నష్టానికి దారితీస్తుంది. సాదారణ రక్త కణాలతో పోలిస్తే సికిల్ సెల్ కొడవలి కణాలు దృడంగా ఉంటాయి. అటువంటి కణాలను బిగుతు ఆకారం, అసాదారణ ఆకారం శరీరంలో చిన్న రక్త నాళాల ద్వారా కదిలే సామర్ధ్యాన్ని తగ్గిస్తాయి. సికిల్ సెల్ ఎనిమియా వ్యాది లక్షణాలు రక్తకణాల సంఖ్య తగ్గడము (రక్తహీనత), కళ్ళు పసుపు రంగులో మారడం, తీవ్రమైన ఒంటి నొప్పులు కీళ్ళనొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట, తరచూ వచ్చే అంటూ వ్యాదులు, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ నష్టం, పెరుగుదల సమస్యలు. పై లక్షణాలు కలిగిన వారు సమీప ఆరోగ్య కేంద్రములో 0-40 సంవత్సరముల లోపు ఉన్న అందరు గిరిజనులు పరీక్షించు కోవాలి. ఈ సికిల్ సెల్ ఎనిమియా ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభు త్వం ఎక్కువగా గిరిజన ప్రాంతంలోను, సంక్షేమ వసతి గృహాల లోను, అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రములలోను పరీక్షలు నిర్వహిం చబడునని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.బి.ఉమావతి, నోడల్ అధికారి, అఖిల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, కె.విశ్వనాద్, హాస్టల్ వార్డెన్ మధురవాడ మెడికల్ అధికారి డా.ప్రశాంతి, మారికవలస మెడికల్ అధికారి డా.చైతన్య, ఆరోగ్య సిబ్బంది నాగభూషణం, పాల్గొన్నారు.

# దోమకాటు పట్ల జాగ్రత్త వహించాలి

## జిల్లాలో 202 డెంగ్యూ కేసులు నమోదు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు




**విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డా. పి.జగదీశ్వరరావు నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, ఈ సీజనల్ వ్యాదులు రానున్న వర్షాకాలంలో రాబోయే అంటువ్యాధులు, ముఖ్యంగా కీటక జనిత (దోమల ద్వారా) సంబవించే మలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, బోదకాలు వ్యాధి వంటివి రాకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**దోమల వ్యాప్తి అరికట్టుటకు తీసుకోవాల్సిన చర్యలు:** జిల్లా మలతియా అధికారి శ్రీమతి తులసి రాజ్ మాట్లాడుతూ, మీ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి దగ్గర లో గల మురికి కాల్వలో చెత్త, చెదారం వేయకుండా, మురుగునీరు ప్రవహించే విదంగా చూడాలి. కుళాయి లీకేజీ అరికట్టాలి, లేనిచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి పెరిగే అవకాసం ఉంది. ఎయిర్ కూలర్ లో నీటిని వారానికి ఒకసారి మార్చవలెను. మురుగు నీరు నిల్వలు వారానికి ఒకసారి కిరోసిన్ లేదా ఆయిల్ చల్లండి. దీనివలన దోమల బెడద ఉండదు. మీ ఇంటి పరిసరాలలో పనికిరాని, పడవేసిన టైర్లు, కొబ్బరిచిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగును. గాంబోజియా అను చిన్న చేపలు దోమలు, కుంటలలోను వదిలినట్లయితే దోమలు పుట్టవు. లార్వాను చేపలు తింటాయి కాబట్టి దోమలు వృద్ధి చెందవు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలి. మరియు భవన నిర్మాణ ప్రదేశాలలో నీరు స్టోర్ చేయడంలో జాగ్రత్త వహించాలి, పూల కుండీలలో, ఇంటి పై కప్పులలో నీరు నిల్వ లేకుండా చూడాలి. సెప్టిక్ ట్యాంక్ గ్యాస్ పైపులు జాలీలు అమర్చండి. జిల్లా మీడియా అధికారి బి.నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఇంటి పరిసర ప్రాంతాలలో పనికిరాని, వాడని వస్తువులు గోడౌన్, స్టోర్ రూములో ఉంచుకోవాలి. దోమలు నిర్మూలించటంలో ప్రజలందరూ అవగాహన ఏర్పర్చుకోవలెను. దోమల బెడద నుండి రక్షణ పొందుటకు దోమతెరలు వాడవలెను. ఇంటి పరిసర ప్రాంతంలో ఫాగింగ్ చేయించుకోవలెను. డా.ఎస్.జీవన రాణి, జిల్లా వ్యాది నిరోధక అధికారి వారు మాట్లాడుతూ దోమల నియంత్రణ మనందరి భాద్యత కనుక పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి మరియు అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ అవగాహన కలిగి ఉండాలని టార్గెట్ గ్రూప్ వారు వేయించుకోవాలని వాక్సినేషన్ గురించి కూడా అవగాహన కలుగచేశారు. తదుపరి డా.సమత, జిల్లా సమన్వయ కర్త మాట్లాడుతూ, ఈ సీజనల్ వ్యాదులు నిర్మూలించటం లో వైద్య ఆరోగ్య సిబ్బందే కాకుండా ఎవరి ఇంట్లో వారు శ్రద్ద వహించి దోమలు పెరగకుండా చూసుకొనవలెను మరియు ఈ అంటువ్యాదులే కాకుండా అంటువ్యాదులు కానీ బి.పి. షుగర్, మరియు కేన్సర్ వ్యాది రాకుండా అవగాహన కలగచేసుకోవాలని తెలియచేసారు. చివరిగా జిల్లా మలేరియా అధికారి శ్రీమతి తులసి రాజ్ మాట్లాడుతూ, మలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, బోదవ్యాది మొదలగు కీటక జనిత వ్యాదులు నియంత్రణ కార్యక్రమం నిమిత్తం రాబోవు వర్షాకాలం కనుక దోమలు వృద్ధి చెందకుండా ముఖ్యంగా హాస్టల్స్ నందు ఇళ్ళ పరిసర ప్రాంతాలలో అర్బన్ మురికి ప్రాంతాలలో ఫాగింగ్ చేయడం జరుగుతుందని, గడిచిన సంవత్సరం కన్నా ప్రస్తుతం ఇప్పటి వరకు డెంగ్యు మరియు మలేరియా కేసులు తక్కువగా ఉన్న జాగ్రత్త వహించాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా నే కాకుండా ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అవగాహన కలిగి ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డా.ఎస్.జీవన రాణి, డెమో బి.నాగేశ్వర రావు , డా.ఎన్.సమత, సమన్వయ కర్త, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, పాల్గొన్నారు.

# 1104 జోన్ వన్ యూనియన్ ప్రెసిడెంట్‌గా పైడిరాజు



**విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 విశాఖపట్నం జోన్ వన్ బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్ పైడిరాజును ఏకగ్రీవ ఎన్నికున్నారు. పైడిరాజు గతంలో పలు యూనియన్లలో మంచి సర్వీసు అందించారు. విశాఖలో జోన్ వన్ బ్రాంచ్ జనరల్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఏకగ్రీవంగా పైడిరాజును ఎన్నుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పల్లాను సత్కరించిన పోతన్ రెడ్డి, వరప్రసాద్



**విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను పలువు రు ఘనంగా సత్కరించారు. గాజువాక ఏరియాలో ఉన్న కుంచుమాంబ అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన తర్వాత అక్కడికి వచ్చిన కార్యకర్తలు అభిమానులు ప్రజలుతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీలీగల్ సెల్ అధికార ప్రతినిధి డి వి ఎస్ కే వరప్రసాద్, పార్లమెంట్ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు నింగిబోతు శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అమ్మవారి ఫోటోని బహుకరించారు.

# చోరీ జరిగిన వారం రోజుల్లో నిందితులు అరెస్ట్



**రావికమతం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** చోరీ జరిగిన వారం రోజులు లోపు నిందితులను అరెస్టు చేయ డంతో పాటు చోరీ సొత్తు కూడా స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బందిని కొత్తకోట సిఐ అప్పలనాయుడు అభినందించారు.బుధవారం రావికమతం పోలీస్స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఈనెల 12 రాత్రి రావికమతం మండలం తట్టబంద పంచాయతీ ఎల్ ఎన్ పురం గ్రామానికి చెందిన బోడీబాల అర్జున్ రావు ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు ట్రంక్ పెట్టే లో ఉన్న పావు తక్కువ మూడు తులాలు బంగారం, 27 తులాల వెండి, 4 మొబైల్ ఫోన్లు, రెండు పవర్ బ్యాంకులు దొంగిలించి పరారయ్యారు.వస్తువులు పోయిన విషయాన్ని గుర్తించిన ఇంటి యజమాని ఈనెల 13న రావికమతం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పాత నేరస్తులపై నిఘా ఉంచిన పోలీస్ సిబ్బందికి స్పష్టమైన సమాచారం మేరకు కొత్తకోట గ్రామానికి చెందిన ఎద్దు రాజు (యేసు), శ్రావణ్ కుమార్, మణికంఠ చోరీ సొత్తును చోడవరంలో అమ్మకానికి తరలిస్తున్నట్టు సమాచారం అందింది. ఈ మేరకు మేడివాడలో మాటువేసి నిందుతులను అదుపులోకి తీసుకొని చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్నా మని తెలిపారు.ఈ చోరీకి సంబంధించి మణికంఠ పరార్ లో ఉన్నారని అతను వద్ద బంగారం బిల్లా, వెండి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ధనుంజయ నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంగా పవన్-జన సైనికుల సంబరాలు



**కొయ్యలగూడెం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన వేళ జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు. రాష్ట్ర డిప్యూటీ సీఎంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో జనసేన పార్టీ శ్రేణులు బుధవారం మండల వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. కొయ్యలగూడెం గణేష్ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు తోట రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి శాలువాలు కప్పి వేడుకలు నిర్వహించారు.రహదారి పై ప్రయాణి కులకు స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల అభిప్రాయం మేరకు ప్రజా పాలన అందించాల్సిందిగా ఈ సందర్భంగా వక్తలు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోడి పిండి సుబ్రహ్మ ణ్యం, గొలిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ వార్షికోత్సవం



**కొయ్యలగూడెం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** పులి వాగు శివాలయంలో కళ్యాణ కార్యక్ర మం నిర్వహిస్తున్న భక్తులు. కొయ్యలగూడెం పులి వాగు వద్ద కొలువైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయ 21వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ప్రధాన అర్చకులు వివిఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమంలో నిర్వహించగా పలువురు భక్త దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వయంభూగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వారి ప్రాసస్యాన్ని భక్తులకు అనుగ్రహా భాషణ చేశారు.అనంతరం మధ్యాహ్నం నుండి భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం సాయంత్రం నుంచి విశేష పూజలు స్వామివారికి ప్రత్యేక సేవలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాల నుంచి వచ్చిన కొత్తూరు గ్రామస్తులు పెద్ద పాల్గొన్నారు.

# వాలంటీర్లపై కవ్వింపు ధోరణి మానుకోవాలి



**కొయ్యలగూడెం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** కొయ్యలగూడెం మండలం అంకాలగూడెంలో మహానేత విగ్రహానికి ఉన్న ముసుగులను తొల గించిన వైఎస్ఆర్సిపి నాయకులు. వాలంటీర్ల విషయంలో కూటమి ప్రభుత్వం కవ్వింపు ధోరణితో ఉందని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ విభాగం నాయకులు ఆరోపించారు. బుధవారం అంకాల గూడెంలో ఎన్నికల కోడ్ వలన అమలు చేసిన మహానేత వైయస్సార్ విగ్రహంపై ఉన్న ముసుగుని తొలగించి జలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లను పోలీసులు కేసులు పెట్టాల్సిందిగా ఉసిగొల్పు తుండడం సిగ్గుమాలిని చర్య అని విమర్శించారు.వాలంటీర్ల వ్యవస్థ పై అది ఆవిర్భవించిన నాటి నుండి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న జనసేన టిడిపి నాయకులు వారి పట్ల ఎప్పుడూ కూడా సానుకూలంగా స్పందించలేదు అన్నారు.ఏదో ఒక విధంగా వాలంటీర్లను తొలగిం చుకుని ఆలోచనతో వారి వ్యవహార శైలి ఉన్నట్లు కనబడుతుందని అన్నారు.వాలంటీర్లకు న్యాయం చేసే విధంగా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి కాంతారావు,ఏలేటి చంద్రం,చిడిపి రవి,సర్పంచ్ కడకట్ల గడ్డియ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పారా అథ్లెటిక్స్ పోటీల

# గోడ పత్రిక ఆవిష్కరణ



**విశాఖపట్నం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** విశాఖపట్నం వేదికగా పోలీస్ బేరక్స్ గ్రౌండ్ లో ఈ నెల 30 తేదీ నుంచి ప్రారంభం కానున్న 5వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను జిల్లా దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి బుధవారం ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారం తో ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ, ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి దివ్యాంగ పారా క్రీడాకారులు పాల్గొని మీ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే పారా దివ్యాంగ క్రీడాకారులు ఈ క్రింద ఇవ్వబడిన 70135 69514, 9390131777 నంబర్లకు సంప్రదించి వెంటనే మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ వై.శ్రీనివాస్ గౌడ్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి రామస్వామి, బి.గణేశ్ ఎమ్ నరసింహ రాజు,హుస్సేన్,ఆవల రమేష్ బాబు, ప్రసాద్ ఆంధ్ర యూనివర్సిటీ టిఎన్టియుసి అడ్వైజర్ మరియు బీసీ లీడర్ బిజెపి యువమోర్చా సభ్యులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల నిండిన పిల్లలను

# అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి

## సూపర్వైజర్ రాజరాజేశ్వరి



**రావికమతం, జూన్ 19 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అంగన్వాడి సిబ్బంది, సూపర్వైజర్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలో దొండపూడి,మత్యవానిపాలెం గ్రామాల్లో అంగన్వాడి సిబ్బంది పిల్లలు గ్రామ పురవీధుల్లో ప్రచారం నిర్వహించారు. మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరంల వరకు అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని, అలాగే ఆరో సంవత్సరం నుంచి పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు.గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాజరాజేశ్వరి,సిబ్బంది దీప, లక్ష్మి, రత్నం, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.





# మీ సమస్యలు అన్నీ పరిష్కరిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించుకునేందుకు వేకువజాము నుంచే ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతున్నారు. లోకేష్ వద్దకు వెళితే తమకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో మంగళగిరి ప్రజలు ఆయనను కలిసి సమస్యలు విన్నవిస్తున్నారు. బుధవారం నాడు నిర్వహించిన ప్రజాదర్బార్ కు నియోజకవర్గం నుంచే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరి సమస్యను ఓపిగ్గా వింటున్న లోకేష్ యంత్రాంగం ద్వారా ఆయాశాఖలకు రిఫర్ చేసి పరిష్కారం చూపుతున్నారు. తన కుమార్తెకు వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన కే.శ్రీలక్ష్మి కోరారు. భర్త చనిపోయిన నలుగురు పిల్లలు ఉన్న తనకు జీవనాధారం కల్పిం చడంతో పాటు ఇంటిని మంజూరు చేయాలని సీతానగరానికి చెందిన కే.కనకదుర్గ లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మాన సిక వికలాంగురాల్కైన తన కుమార్తెకు గత వైసీపీ ప్రభుత్వం ఫించను నిలిపివేసిందని, తిరిగి పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన షేక్ సుల్తాన్ వలి విన్నవించారు. రాజధాని రైతులకు ఇచ్చే పెన్షన్ ను గత



ప్రభుత్వం నిలిపివేసిందని, తిరిగి మంజూరు చేయాలని నవులూరుకు చెందిన రైతు వేమూరి విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన షేక్ రెహ్మాన్ కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు వైద్యసాయం అందిం చాలని దుగ్గిరాలకు చెందిన బి.శాంతరాజు, ఎలాంటి ఆధారం లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన ఎన్.మాధవి వినతిపత్రం అందజేశారు. మహాత్మా జ్యోతిబా పూలే బీసీ డబ్ల్యూఆర్ స్కూల్, కాలేజీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని సిబ్బంది కోరారు. వైసీపీ ప్రభుత్వం తొలగించిన 1800 మంది బీమా మిత్రలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విన్నవించారు. రాష్ట్రంలోని ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి కనీస వేతనం అమలు చేయా లని ఏపీఏసీటీపీఎల్ అసోసియేషన్ ప్రతినిధులు కోరా రు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీఎన్ఎస్ కమిటీ విజ్ఞప్తి చేసింది. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆయా సమస్య లను పరిష్కరిస్తానని యువనేత హామీ ఇచ్చారు.













బుధవారం విజయవాడ, గవర్నర్‌పేట క్యాంపు కార్యాలయంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణ, అటవీ, శాస్త్రసాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం సందర్భంగా ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్..








# ఘనంగాపరిచయవేదిక

ఒంగోలులో ప్రకాశం భవనంలోని స్పందన సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్దుల సంక్షేమ, సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖామాత్యులు, డా. డోలా బాల వీరాంజనేయ స్వామి జిల్లా అధికారులతో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా సుమిత్ సునీల్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ మరియు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు .



## తెప్పపై శ్రీ పద్మావతి

# అమ్మవారి విహారం

**తిరుమల,జూన్ 19 (ఆంధ్రపత్రిక) :** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పో త్సవాల్లో మూడవ రోజైన బుధవారం అమ్మవారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. ఇందు లో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహిం చారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు నీరాడ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటల నుండి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో అమ్మ వారు మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమి చ్చారు. అనంతరం శ్రీపద్మావతి అమ్మవారు ఆల య నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ గోవింద రాజన్ సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్కర్, గణేష్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలోని స్థానిక మంత్రివర్యులు డా. డోల బాల వీరాంజనేయ స్వామి శాసనసభ్యులు - దామచర్ల జనార్దన్, డా.ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి,కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంచార్జిలు డా.గొట్టిపాటి లక్ష్మి మరియు గూడూరి ఎరిక్షన్ బాబు మరియు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, డా.కడియాల లలిత్ సాగర్ వారికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో అల్పాహార విందు ఏర్పాటు చేసారు.



విజయవాడ సమీపంలోని ఉండవల్లిలో బుధవారం పసుపు పంట మార్పిడి కోసం పొలాన్ని దున్నుతున్న రైతు చూడటానికి చూడముచ్చటగా ఉంది ఈ దృశ్యం

ఆంధ్రపత్రిక ఫోటో : సి.హెచ్ విజయ భాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com